**అమరావతి, జూన్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అంటే బిసిలు అని, బిసిలు అంటే టిడిపి అని మరోసారి సిఎం చంద్రబాబునాయుడు రుజువుచేశారని రాష్ట్ర టిడిపి నూతన అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావు అన్నారు. టిడిపికి వెన్నెముకగా ఉండే బిసిలకు పార్టీ పెద్దపీట వేస్తూ, టిడిపి అధ్యక్ష పదవికి తనను ఎంపిక చేశారని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గురువారం సాయంత్రం టిడిపి జాతీయ కార్యాలయంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షునిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. పలువురు పార్టీ నేతలు, అభినాయకులు, కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు ఈసందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు, టిడిపి రాష్ట్ర అధ్యక్షునిగా తనను నియమించినందుకు పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు ధన్యవాదాలు అని తెలిపారు. తనపై నమ్మకంతోఎంతో గురుతర బాధ్యతను అప్పగించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పదవీ బాధ్యతలను నిర్వహిస్తానని తెలిపారు. పవిత్రమైన సంకల్పంతో నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీకి తనను రాష్ట్ర అధ్యక్షునిగా నియమించడం పూర్వ జన్మసుకృతంగా భావిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం అధినేత తనకు దిశానిర్దేశం చేసిన విషయాలను తూచ తప్పకుండా , కార్యకర్తలకు సముచితస్థానం కల్పించేలా, నామినేటెడ్ పదవులతో ప్రభుత్వంలో భాగస్వామ్యం చేసి ముందుకు తీసుకెళ్లటమే తన ప్రధానమైన బాధ్యతగా తెలిపారు. పార్టీని అధికారంలోకి తీసుకురావటానికి ఎటువంటి ఫలితాన్ని ఆశించకుండా, వైకాపా ఎన్నిక ఇబ్బందులు పెట్టినా వాటిని ఓర్చుకుంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీ సిద్ధాంతాలకు కటుట్టబడి అధినాయకుడి ఆదేశాలను ముందుకు తీసుకెళ్తూ కృషి చేసిన కార్యకర్తలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనావ్యవస్థలో నిమగ్నమై నాయకులు, కార్యకర్తలును పట్టించుకోవటం లేదన్న ఆలోచన వారిలో ఉందని, అలాంటి విమర్శకు తావులేకుండా పార్టీని నాయకులను ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ, 2029కి రాష్ట్రంలో ఉన్న ప్రతి టిడిపి కార్యకర్తకు తెలియజేసేది ఒక్కటే అని.. మేం అనుక్షణం మీతోనే ఉంటామని, మీ బాధ్యత మాది అని పల్లా అన్నారు. నేడు ఎంతో మంది కార్యకర్తలు ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఏమీ ఆశించకుండా పార్టీ కోసం వారి సమయాన్ని చంద్రబాబు సిద్ధాంతాలను ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళడానికి కృషిచేశారన్నారు.

## ఎన్నికలలో పనిచేసిన సిబ్బందికి నెల జీతం బోనస్

**విజయవాడ. జూన్28, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించిన అన్ని స్థాయి సిబ్బందికి నెల జీతాన్ని బోనస్‌గా ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ ఆదేశాలను అనుసరించి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వారికి తక్షణం బోనస్ వేతనాన్ని చెల్లించే దిశలో సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఇప్పటికే సీఈవో ఉత్తర్వులను ఉటంకిస్తూ జిల్లా కలెక్టర్లుకు ఆదేశాలు అందినట్లు సమాచారం. ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం అయిన అన్ని స్థాయిల సిబ్బంది, అధికారులకు ప్రభుత్వం ఒక నెల జీతాన్ని వేతనంగా పెంచి ఇస్తోంది.

# తిరుమల సమాచారం

## భక్తులకు నాణ్యత, సరసమైనధరలకు ఆహారపదార్థాలు విక్రయించాలి :టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల, జూన్ 28 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న భక్తులకు ఇక్కడి హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల వ్యాపారులు నాణ్యమైన, సరసమైనధరలకు ఆహార పదార్థాలు అందించేలా చూడాలని టిటిడి ఇఒ జె. శ్యామలరావు అధికారులను ఆదేశించారు. భక్తులకు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమలలో హోటళ్ళు, పాస్ట్‌పుడ్ సెంటర్‌లు, జనతా క్యాంటీన్‌ల నిర్వాహకులు సరసమైన ధరలకు ఆహార పదార్థాలు అందించాలన్నారు. హోటళ్ళు యాజమాన్యం, రెవెన్యూ, విజిలెన్స్ విభాగాలతో శుక్రవారం సాయంత్రం తిరుమలలో ఇఒ శ్యామలరావు సమీక్షించారు. జెఇఒ వీరబ్రహ్మం, ఎస్‌ఎసిఎఒ బాలాజీ, ఎస్టేట్ అధికారి మల్లికార్జున, అన్నదానం డిప్యూటీ ఇఒ రాజేంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీనగర్ వాసులకోసం అటవీప్రాంతంలో ఇనుపకంచె

### - తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుమల, జూన్ 28 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ప్రతిరోజూ వస్తున్న లక్షలాదిమంది భక్తులకు, యాత్రికులకు అవసరమైన సేవలందిస్తూ, తిరుమలలో నివాసముంటున్న బాలాజీ నగర్‌వాసుల సంక్షేమానికి ప్రాధాన్యత ఉంటుందని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేస్తానని, రెండవదిగా బాలాజీనగర్ అటవీ ప్రాంతంలో ఉండటంతో చుట్టూ ఇనుపకంచె ఏర్పాటుచేసేలా అధికారులు ప్రతిపాదనలు సిద్ధంచేయాలని ఆయన ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో చర్చించి తిరుమల వాసులకు అన్ని మంచి జరిగేలా చూస్తానని అన్నారు. ఎన్నికల సమయంలో తనను ఆదరించి గెలిపించిన మీ సమస్యలు పరిష్కరించేందుకు ముందుంటా నన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత తొలిసారిగా శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు బాలాజీనగర్ వాసులతో సమావేశమయ్యారు. చదువుకున్న యువతకు స్థానికంగానే ఉపాధి కల్పించేందుకు టిటిడి అధికారులతో చర్చించి తనవంతు కృషి చేస్తానన్నారు. తిరుమలలో స్థానికులకోసం ఫుడ్‌కోర్టు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం బాలాజీనగర్‌లో ఏర్పాటుచేయిస్తానన్నారు. టిటిడి రెవెన్యూ, ఇంజనీరింగ్, విజిలెన్స్ శాఖల అధికారులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రానికి మంచిరోజులు

### - టిడిపి ఎమ్మెల్యే కళావెంకట్రావు



**తిరుమల, జూన్ 28 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రం మరింత అభివృద్ధిదిశగా అడుగులు వేయనుందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయని ఎమ్మెల్యే కళా వెంకట్రావు అన్నారు. రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుందన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకున్న ఆయన ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజలందరికీ మంచి జరగాలి :సినీనటి హేమ

**తిరుమల, జూన్ 28 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు సినీనటి హేమ తెలిపారు. శుక్రవారం ఉదయం శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమ ర్పించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## విశాఖ శారదాపీఠం మఠంలో అక్రమాలు

### - తిరుమలలో అనధికారిక అంతస్తులు తొలగించాలి
### - రాష్ట్ర సాధుపరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి

**తిరుమల, జూన్ 28 ప్రభాతవార్తప్రతినిధి:** మఠాల పేరుతో తిరుమలలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, అధికార వైసిపితో అంటకాగా నిబంధనలకు విరుద్ధంగా పర్యావరణం దెబ్బ తినేలా శారదాపీఠం నిర్మించిన ఆరు అంతస్థులను తొలగించాలని పలువురు స్వామీ జీలు డిమాండ్ చేశారు. తిరుమల గోగర్భమ్‌డ్యామ్ సమీపంలో విశాఖశారదా పీఠంకు చెందిన మఠం నిర్మాణంలో 4అంతస్థులకు అనుమతి నిస్తే ఆరు అంతస్థులు నిర్మించారని ఏపి సాధుపరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతితెలిపారు. 5 చదరపు గజాలకు అను మతినిస్తే 10వేల గజాల్లో అక్రమ కట్టడాలను నిర్మించారని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డిని అడ్డు గా పెట్టుకుని శారదా పీఠం పీఠాధిపతి ఈ అక్రమ అంత స్థులు నిర్మిం చాడని ఆరోపిం చారు. సాక్షాత్తు ఏడుకొండల వేంకట ేశ్వర స్వా మి కొలువైన తిరు మలలో అక్రమాలకు పాల్పడితే స్వామి చూస్తూ ఊరు కోలేదని విశ్వాసం వ్యక్తం చేశారు. విశాఖ శారదాపీఠం స్వామి వైసిపి స్వామిగా అవతారం ఎత్తి తనపనులు చక్కబెట్టుకున్నా డని, అక్రమ అంస్థులు నిర్మించినా టిటిడి చూస్తూ ఊరుకోవడం వెనుక అప్పటి ఇఒ ధర్మారెడ్డి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఎంతటి త్యాగానికైనా సిద్ధమని ఏపిసాధుపరిషత్ స్వామీజీలు వెల్లడించారు. శుక్రవారం ఉదయం తిరుమలలోని విశాఖ శారదపీఠం అక్రమ అంతస్థుల నిర్మాణాలపై జనసేన నేతలు తిరుపతికి చెందిన జనసేన ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, హరిప్రసాద్, లోకేశ్, జీవన్, సుమన్‌బాబు, కిషోర్, మంజుతో కలసి ఏపిసాధు పరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి ఇతర స్వామీజీలు శారదామఠం అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. వీటిని తొలగించాలని డిమాండ్ చేశారు. మఠం వద్ద ఉద్రిక్తత పరిస్థితులునెలకొంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నెం.01/2024-25/టి2, నిట్ నెం.1 & 2, తేది: 26.06.2024
గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గము పరిధిలోని ఎం.పి.లాడ్స్ నిధుల క్రింద మంజూరైన 2 పనులకు అంచనా విలువ: రూ.23.00 లక్షలకు టెండర్లు తేది: 01.07.2024 నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్ www.apeprocurement.gov.in ద్వారా కోరబడుచున్నవి.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, (పి.ఆర్) పి.ఐ.యు డివిజన్, గుంటూరు
DIPR.No.13617/CL/Advt/1/1/2022-23, తేది: 28.06.2024

సమర్థులైనవారే ఎప్పుడూ నాయకత్వం వహిస్తారు. అందరికీ మార్గదర్శకులు అవుతారు. తక్కిన వారు వారినే అనుసరిస్తూ ఉంటారు.

-రాధాకృష్ణన్

# అప్రమత్తతే అసలైన ఔషధం!

'అప్పిచ్చువాడు, వైద్యుడు ఎప్పుడు ఎడతెగక పారు యేరు...' లాంటి ఊరునే నివాసానికి ఎంపిక చేసుకోవాలని ఏనాడో సుమతీశతకకారుడు చెప్పాడు. వైద్యానికి ఎంత ప్రాముఖ్యత ఉందో ఇంతకుమించిన ఉదాహరణ అక్కర్లేదు. జనారోగ్యమే జాతి మహాభాగ్యమని దేశప్రజలందరిని పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూనే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ రూపకర్తలు కూడా ప్రజారోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. అయినా ఆ కోణంలో ఆశించిన మేరకు అడుగులు పడడం లేదేమోననిపిస్తున్నది. దేశంలో ఇప్పటికీ ప్రజలందరికి సంపూర్ణ ఆరోగ్యం సంగతి దేవుడెరుగు. కనీస ఆరోగ్య వసతులు కల్పించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారు. మొన్నటి కరోనా రక్కసి చేసిన బీభత్సంతో మన వైద్యఆరోగ్యరంగం డొల్లతనం బయటపడింది. ప్రాణవాయువు (ఆక్సిజన్) లేక వేలాది మంది మరణించారంటే ఏమనుకోవాలి. కనీస వసతులు, వనరులు లేక వేలసంఖ్యలోనే మరణాలు సంభవించాయి. ఊహించని విధంగా ఈ రక్కసి విరుచుకుపడడంతో ఈపరిస్థితి దాపురించిందని పాలక పెద్దలు మొదటిసారి కరోనా విజృంభణ ప్రారంభంలో సెలవిచ్చారు. కానీ రెండోసారి కూడా విజృంభించి బీభత్సమే సృష్టించింది. ఆనాడు కరోనా సోకి ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రికి వెళ్లినా వైద్యం అందించలేని స్థితిలో డాక్టర్లు ఉన్నారు. బెడ్లు లేవు. అవసరం మేరకు వెంటిలేటర్లు లేవు. మందులు లేవు. ఒక్కమాటలో చెప్పాలంటే కొవిడ్‌పై యుద్ధానికి అవసరమైన సాధన సంపత్తిని సమకూర్చడంలో యేడాది తర్వాత కూడా పాలక వర్గాలు విఫలమయ్యాయనే చెప్పొచ్చు. దేశ ఆరోగ్యవ్యవస్థలు ఎంతటి బలహీనంగా ఉన్నాయో ఆనాడు అందరికి బహిర్గతమైంది. ఈ కరోనా పోరులో సాక్ష్యాత్తు వేలాది మంది వైద్యసిబ్బందే బలైపోయారు. ఇంతటి భారీ ప్రాణ, ఆస్తి నష్టాలు చోటుచేసుకున్న తర్వాత కూడా గుణపాఠం నేర్చుకోకపోవడం దురదృష్టకరం. పాలకులకు ఎన్నో ప్రాధాన్యతలు ఉండొచ్చు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలకు వెచ్చిస్తున్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్నవారికి చేయూతనిచ్చి వారిని ఆ కూపం నుంచి బయటపడేసేందుకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ అదే సమయంలో ప్రజారోగ్యం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలు, తదితర అంశాల్లో అంతగా ప్రాధాన్యత ఇవ్వకపోవడం దురదృష్టకరం. కేంద్ర, రాష్ట్రాలు వైద్యరంగానికి కేటాయిస్తున్న బడ్జెట్‌ను చూస్తే ఈ విషయం చెప్పకనే చెబుతుంది. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవద్దని చెప్పడం లేదు. కానీ అదే సమయంలో వైద్యరంగాన్ని విస్మరించడం ఎంతటి ప్రమాదానికి దారితీస్తుందో కరోనా కాలంలో బయటపడింది. కళ్లముందు ప్రాణాలు పోతున్నా కనీసం ప్రయత్నం కూడా చేయలేని నిస్సహాయకస్థితిలో ఉన్నారంటే ఏమనుకోవాలి. ఎన్నో విదేశాలతో పోల్చినా భారత్‌లో వైద్యరంగానికి కేటాయిస్తున్న నిధులు అంతంత మాత్రమనే చెప్పొచ్చు. ప్రైవేట్ వైద్యం అందుబాటులో ఉండడంతో కొంతవరకైనా ఖరీదైన వైద్యం లభిస్తున్నది. గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. మౌలిక వసతులు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రామీణ ప్రజల ఆరోగ్యం, అవసరాల కోసం పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రామాణికాలకు ఏమాత్రం పోల్చడానికి వీలులేకుండా ఉన్నాయని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. 2019 లెక్కల ప్రకారం ఒక్క భారత్‌లో దాదాపు ఏడు లక్షలకుపైగా గ్రామాల్లో తొంభై కోట్ల మందికిపైగా ప్రజలు నివసిస్తుంటే ముప్పైవేల ప్రాథమిక కేంద్రాలు సేవలు అందిస్తున్నాయి. అందులో అధిక శాతం ఆరోగ్య కేంద్రాలు ఒకే వైద్యుడికే పరిమితంచేశారు. ఐదు శాతం అసలు వైద్యుడు లేకుండా నడుస్తున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఇక దేశప్రజలు చేస్తున్న ఆరోగ్య వ్యయంతో రోగనిరోధక శక్తి కోసం 9.6శాతం వెచ్చిస్తుండగా, మూడులక్షల అరవైవేల కోట్ల రూపాయలు రోగ చికిత్స కోసం ఖర్చు చేస్తున్నారు. ప్రైవేట్ వైద్యం బీదా బిక్కిలకే కాదు సామాన్యుడికి కూడా అందుబాటులో లేకుండాపోయింది. ఫైవ్‌స్టార్ ఆస్పత్రుల కల్చర్‌లోకి అడుగుపెట్టే పరిస్థితిలో మామూలు ప్రజలు లేరు. ఒకవేళ తప్పని పరిస్థితుల్లో వెళ్లవలసి వస్తే ఆరోగ్యం మెరుగుపడినా ఆర్థికంగా మాత్రం కోలుకోలేకపోతున్నారు. మామూలు జ్వరం వచ్చినా, యూరిన్, బ్లడ్ వంటి చేయగలిగిన పరీక్షలన్నీ రోగి ఆర్థిక పరిస్థితిని బట్టిచేయిస్తున్నారు. అవసరమోలేదో రోగులకు తెలియదు కనుక ప్రశ్నించే అవకాశం లేదు. ఇలా అందరూ చేస్తున్నారని చెప్పలేకపోయినా అధికశాతం ప్రైవేట్ ఆస్పత్రులు ఇదే రకమైన వ్యాపార మార్గంలో పయనిస్తున్నారు. కొన్ని ఆస్పత్రులకు రోగుల అమాయకత్వం కల్పతరువుగా మారుతున్నది. ఇప్పటికైనా వైద్యరంగంపై పాలకులు ప్రత్యేక దృష్టిపెట్టాలి. డాక్టర్లను, సిబ్బందిని అవసరం మేరకు నియమించడమే కాదువారిని అక్కడికి పంపి ప్రజలకు అందు బాటులో ఉంచి సేవలు అందించినప్పుడే ప్రయోజనం ఉంటుంది. ఆరోగ్యం విషయంలో బాధ్యతంతా ప్రభుత్వాలపైనే వేయకుండా ప్రజలు కూడా స్వీయనియంత్రణ పాటించాలి. అన్నింటి కంటే మించినది అప్రమత్తతే అసలైన ఔషధం.



ఏ పని అయినా తరచు చేస్తుంటేనే ఒక అలవాటుగా మారుతుంది. ఆ అలవాటును కొనసాగిస్తే మనసులో పాతుకుపోతుంది.

-ఎడ్మండ్



మీరు సాహసంతో పనిని చేపట్టలేకపోతే, మీరు ఓటమికి గురికానేకారు. కాని మీరు జీవితంలో ఏదీ సాధించలేకపోతారు.

-వినోబా భావే

# ప్రజావాక్కు



### సంప్రదాయాలకు పట్టం కట్టాలి

ప్రజాతీర్పు స్ఫూర్తిని పార్లమెంట్ ప్రతిబింబించాలి. కాపురం చేసేకళ కాళ్ల కడుక్కున్నప్పుడే తెలుస్తుందంటారు. 18వ లోక్‌సభ కొలువుతీరిన వెంటనేఅధికార, ప్రతిపక్షాలు తమతమ రంగులు బయట పెట్టాయి. మాటలు పార్లమెంటు గోడలుదాటినా పనులుపాతవే అని నిరూపించాయి. ప్రోటెంస్పీకరు ఎంపికమొదలుకొని తమమధ్య ముందు ముందు విభేదాలు తప్ప ఏకాభిప్రాయం ఉండబోదని తెలియచెప్పాయి. సభలో అత్యంత సీనియర్‌ని ప్రోటెంస్పీకరుగా ఎంచుకొనిగౌరవిస్తారు. అలాఅయితే విపక్షానికి చెందిన సురేష్‌ని నియమించాలి. కానీ అధికార పక్షం తమ పార్టీకి చెందిన సభ్యుణ్ని నియమించింది. అలా పరిమిత అధికారం, రెండు, మూడు రోజులతాత్కాలిక పదవీ కాలం ఉన్న గౌరవ స్థానం విషయంలోనే అధికార పక్షం సంకుచితంగా ఆలోచించింది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### పరీక్షాపే చర్చకాదు ముఖ్యం

విశ్వవిద్యాలయాలను సందర్శించడం అక్కడ ప్రారంభోత్సవాలను చేయడం విద్యా విషయాల గురించి నాలుగు మాటలు మాట్లాడటంలోనే అంతా అయిపోలేదు. విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించే పరీక్షలను సక్రమంగా నిర్వహించగలిగాలి. పరీక్షలు వివాదాస్పదం కాకుండా చూడాలి. ఇందులో ఏ చిన్న తప్పు జరిగినా విద్యారంగం నిర్వీర్యమవుతుంది. విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారు. చదువు పట్ల వారికి శ్రద్ధ తగ్గిపోతుంది. ఇలాంటివి జరగకుండా ఉండాలంటే విద్యాధికారులు, పాలకులు అప్రమత్తంగా ఉండాలి. పరీక్షాపే చర్చ కార్యక్రమంనిర్వహిస్తున్నవారు ఆపరీక్షలు సక్రమంగా ఎలాంటి అక్రమాలకు, అవకతవకలకు ఆస్కారం లేకుండా జరిగేలా చూడడం చాలా ముఖ్యం.

-మిథునం, హైదరాబాద్

### షార్ట్‌కట్ రూట్లపై దృష్టి సారించాలి

దేశంలో చాలా వరకూ విమానాలు సుదీర్ఘ ప్రయాణాలు చేసి గమ్యస్థానం చేరుతుండడం లైట్‌పెట్రోల్, సమయం వృధా అవుతుంది. భారతావనిలో రోజుకు కొన్ని వందల కొద్ది ఏరోప్లేన్‌లురాకపోకలు సాగిస్తుంటాయి. విదేశీ ప్రయాణాలతోపాటు భారతదేశ ఆకాశమార్గంలో, కొత్త రూ ట్లతో రద్దీనిఅదుపుచేస్తూ, షాట్‌కట్‌పై దృష్టిపెట్టేదిశగా, సంబంధితనిపుణులతో సమావేశమై అడుగుముందుకు వేయాలి.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### గుంతలు లేని రహదారులు

రాష్ట్రంలో వర్షాకాలంలో దెబ్బతిన్న రోడ్లకు చేసే మరమ్మతులు గత యేడాది నుంచి నిలిచిపోయాయి. ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే రోడ్లవిస్తరణ, అవసరమైన ప్రాంతాల్లో ఆర్‌వోబీలు, వంతెనల నిర్మాణాల పనులు మంజూరు చేసి వర్షాలు తగ్గుముఖం పట్టగానే అన్నిరోడ్లకు ప్యాచ్ వర్కులు, బాగా దెబ్బతిన్న రోడ్లకు అయితే బిటిలేయర్‌తో పునర్మించేవి. అయితే గతరెండేళ్ల నుంచి నామమాత్రంగా తప్పితే ఎక్కడా చెప్పుకోదగిన మరమ్మతులు చేయలేదని గతప్రభుత్వం సంక్షేమపథకాలకు మినహా అభివృద్ధి పనులకు బడ్జెట్‌ని విడుదల చేయకపోవడంతో కొత్తరోడ్ల నిర్మాణం మాట అటుంచి ఉన్న రోడ్ల మరమ్మతులకు కూడా నోచుకోవడం లేదని వార్తలు వస్తున్నాయి. అధ్వానపు రోడ్ల కారణంగా నిత్యంవందల సంఖ్యలో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈరోడ్లదెబ్బకు లక్షలు ఖరీదుచేసే వాహనాలతోపాటు అమూల్యమైన ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### శిక్షణ ఇవ్వాలి

మన రాష్ట్రంలో చాలాకాలం నుండి ఆశావాలంటీర్లు ఆరోగ్యశాఖలో పనిచేస్తూ గర్భిణీ స్త్రీలకు ఇవ్వాల్సిన మందులు ఇతర అన్ని కార్యక్రమాలకు సమాచారం, అవసరమైన పనిచేస్తూ ఉపయోగకరంగాఉన్నారు. వీరిసేవలను గ్రామస్తులు వినియోగించుకోవాలి. ఎన్నికల సమయంలో వీరికి ఇవ్వాల్సిన భృతి అందలేదని బాధపడుతున్నారు. నెల వేతనం కూడా కొంత తక్కువ ఇస్తున్నట్లు నిరసన తెలిపారు. జిల్లా అధికారుల సమన్వయంతో చర్చించి వీరికి తగిన న్యాయం చేస్తే ఆరోగ్య సేవలు మరింత వృద్ధి చెందుతాయి. పిహెచ్‌సి స్థాయిలో శిక్షణ కూడా ఇవ్వొచ్చు.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

### ప్రాణాలు కాపాడుకోవాలి

ఎన్నికల్లో పాము కాటుకు గురైతే మొదటి మూడు గంటల్లోనే బాధితులకు సరైన మందువేస్తే ప్రాణాపాయం తప్పుతుంది. మెదడులో రక్తం గడ్డకట్టడం, పక్షవాతం, కంటిచూపు, నాడీ వ్యవస్థ దెబ్బతినడం తదితరాల్ని నివారించగల వీలుంటుంది. కాబట్టి మూఢనమ్మకాలైన నాటు మందుల్ని పాము మంత్రాల్ని నమ్ముకొని ప్రాణాలు పోగొట్టుకోకుండా వెంటనే ఆస్పత్రుల్ని ఆశ్రయించి ప్రాణాలు కాపాడుకోవాలి. నాటు మందులు, గృహ వైద్యం పై నమ్మకం పెట్టుకోకుండా డాక్టర్లను సంప్రదించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# చాపకింద నీరులా 'కిడ్నీ' వ్యాపారం!

**ముఖ్యంగా కిడ్నీ బాధితులు నరకయాతను అనుభవిస్తూ యమలోకానికి పయనం కడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు పడుతున్న వేదన అంతాఇంతా కాదు. తెలంగాణలో గత ప్రభుత్వం ఈ డయాలసిస్ సెంటర్లు పెంచి పేదలకు ఉచితంగా చికిత్స అందించే ఏర్పాటు చేసింది. అది అవసరం మేరకు కిడ్నీ బాధితులందరికీ సరిపడే స్థాయిలో, అందుబాటులో లేవనే చెప్పచ్చు. పాలకులు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని అటు కిడ్నీల వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టించడమే కాక ఇటు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకొని మార్పిడి చికిత్స సామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా చేయాల్సిన అవసరం ఉంది.**

**దామెర్ల సాయిబాబ**

ఆశయం జీవితానికి విలువ నేర్పుతుంది. ఆశ ఆటపట్టిస్తుంది. అదే ఆశ మరో ఆడుగు ముందుకు వేసి అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుంది. కష్టపడకుండా తెల్లవారేసరికి లక్ష్మీపుత్రులు కావాలనే దురాశతోకొందరు చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. ఈ డబ్బు సంపాదనలో మంచి, చెడు ఆలోచించడం లేదు. ఏమి చేసి అయినా డబ్బు సంపాదించాలనే ఆరాటం పెరిగిపోతున్నది. ఇది అది అని కాదు ఎక్కడబడితే అక్కడ డబ్బుసంపాదనే ధ్యేయంగా కొందరు చేయరాని, చేయకూడని పనులు చేయడానికి వెనుకాడడంలేదు. మానవ అవయవాలు, జీవితాలతో వ్యాపారం చేసే దుస్సంప్రదాయానికి తెగపడుతున్నారు. ఈ డబ్బు సంపాదన ఆరాటంలో రకరకాల మార్గాలను అనుసరిస్తున్నారు. ఏకంగా ఇన్సూరెన్స్ చేయించి ఆ తర్వాత సదరు వ్యక్తిని హతమార్చి డబ్బు కాజేసే కార్యక్రమం గూర్చి వింటుంటుంటే ఆవేదన కలుగుతుంది. అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబడుతున్నారు. కేసులు నమోదవుతున్నా ఇవేమీ వాటిని ఆపలేకపోతున్నాయి. మనుషుల ప్రాణాలు అత్యంత పాశవికంగా హత్యచేసి దాన్ని డబ్బుగా మార్చుకోవడంకంటే మరొక కిరాతకం ఉండదేమో. ఇక మానవ అవయవాల వ్యాపారం కూడా తెలంగాణలో అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ చాపకింద నీరులా విస్తరిస్తున్నది. అప్పుడప్పుడు ఈ వ్యవహారం పోలీసుల దృష్టికి వచ్చినా నిర్దిష్టమైన చర్యలు తీసుకొని చరమగీతం పాడలేకపోతున్నారు. గుర్తుతెలియని మృతదేహాల నుండి అవయవాలను సేకరించి అమ్ముకునే ముఠా సంగతి గతంలో పోలీసుల దృష్టికివచ్చింది. కొందరు మెడికల్ కాలేజీల్లో విద్యార్థుల ప్రాక్టికల్స్ కోసం సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ సంగతి అలా ఉంచితే నిరుపేద యువకులను, డబ్బును ఎరగాచూపి మాయమాటలతో నమ్మించి విదేశాలకు తీసుకువెళ్లి కిడ్నీలు అమ్మిస్తున్న ముఠాలు ఇటీవల దేశంలో చాపకిందనీరులా విస్తరిస్తున్నాయి. ఎందరో అమాయకులు ముఖ్యంగా యువకులు బలైపోతున్నారు. తాజాగా వెలుగుచూసిన అంతర్జాతీయ కిడ్నీ రాకెట్ సూత్రధారి హైదరాబాద్‌కు చెందిన ఒక వైద్యుడుగా కేరళ పోలీసులు అనుమానిస్తున్నారు. కొచ్చి విమానాశ్రయంలో ఇటీవల పట్టుబడిన సబిత్ నాసిర్ ఇచ్చిన వాంగ్మూలం మేరకు ఎర్నాకుళం రూరల్ ఎస్‌పి వైభవ్ సక్సెనా ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం ఇటీవల హైదరాబాద్‌కు వచ్చి దర్యాప్తు చేశారు. ఈ కిడ్నీ వ్యాపారంలో ముగ్గురు పాలు పంచుకోగా అందులో హైదరాబాద్‌కు చెందిన ఒక వైద్యుడు ఉన్నట్లు దర్యాప్తులో వెలుగుచూసిందని చెప్తున్నారు. మొత్తం ఈ ముఠా ముప్పై, నలభై మంది యువకులను ఇరాన్ తరలించి కిడ్నీ మార్పిడి చేసినట్లు సమాచారం. అటు కర్ణాటక ఇటు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పేద యువకులను ఇరాన్‌కు తీసుకువెళ్లి అక్కడ వారి కిడ్నీలను అమ్ముతున్నారు. ముఖ్యంగా డబ్బు అవసరం ఉన్న పేద యువకులను గుర్తించి వారికి డబ్బు ఆశచూపి, వారికి కావాల్సిన పాస్‌పోర్టు, వీసాలు దళారులే సమకూర్చి ఇరాన్‌కు తరలిస్తున్నారు. ఎవరి కిడ్నీ ఏగ్రహీతకు సరిపోతుందో మెడికల్‌గా నిర్ధారించుకొన్న తరువాత ఈమార్పిడి కార్యక్రమం చేయిస్తున్నారు. ఆ తరువాత దాతను ఒక ప్రైవేట్ అపార్ట్‌మెంట్లో మూడువారాలు పైగా ఉంచి పూర్తిగా కోలుకొన్న తరువాత స్వస్థలాలకు పంపిస్తున్నారు. ఈ వ్యాపారంలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయి. ఇప్పుడే కాదు గతంలో కూడా ఇలాంటి సంఘటనలు బయటపడ్డాయి. హైదరాబాద్‌కు చెందిన ఒక యువకుడు కొలంబోలో మృతిచెందడంతో ఈవ్యాపారం గూర్చి ఒక్కసారిగా అప్పట్లో గుప్పుమ

### ఒక్క మాట

న్నది. పట్టభద్రుడైన ఆ యువకుడు ఉద్యోగ అన్వేషణలో విశాఖపట్నం వెళ్లుతున్నట్లు కుటుంబసభ్యులతో చెప్పి బయలుదేరి వెళ్లాడు. ఆ మరుసటి రోజే తాను కొలంబోలో ఉన్నట్లు తనతోపాటు మరికొందరు వ్యక్తులు కూడా ఉన్నట్లు సమాచారం అందించాడు. ఉద్యోగం కోసం కొలంబోకు వచ్చినట్లు మరో రెండుమూడు వారాల్లో హైదరాబాద్‌కు వస్తున్నట్లు సమాచారం ఇచ్చాడు. కానీ మరో రెండురోజుల తర్వాత కొలంబోలోని ఒక ఆస్పత్రి నుంచి ఆ యువకుడు మరణించినట్లు ఫోన్ రావడంతో కుటుంబమంతా దిగ్భ్రాంతికిగురైంది. ఏమీ చేయాలో పాలుపోని కుటుంబ సభ్యులు భారత హై కమిషన్‌ను ఆశ్రయించడంతో వారు సానుకూలంగా స్పందించి మృతదేహాన్ని తెప్పించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. అప్పటికే ఆ యువకుడు మరణించి రెండువారాలకు పైగా కావడంతో శవం వచ్చిన రోజే హడావుడిగా అంత్యక్రియలు పూర్తిచేశారు. అంత్యక్రియలు పూర్తయిన తర్వాత కుటుంబ సభ్యులకు అనుమానాలు వచ్చాయి. వైజాగ్ వెళ్లుతున్నట్లు చెప్పికొలంబోకు ఎందుకు వెళ్లినట్లు? ఎలా వెళ్లాడు? ఎవరు తీసుకువెళ్లారు? డబ్బు ఎక్కడిది? తదితర ప్రశ్నలు తలెత్తడంతో ఆ యువకుడికి సంబంధించిన ఈ మెయిల్స్ చెక్ చేయడంతో కిడ్నీలు కొనుగోలు చేసే ఏజెంట్లతో సంప్రదింపులు జరిపినట్లు వారి దృష్టికి వచ్చింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మొత్తం వ్యవహారం బయటకు వచ్చింది. విజయవాడ ప్రాంతంలో కూడా మరొక ముఠాను పోలీసులు పట్టుకున్నారు. రోగికి అవసరమైన కిడ్నీ ఇచ్చే దాతలను రోగికి దగ్గర బంధువులు అంటూ నకిలీ పత్రాలు సృష్టించి సంబంధిత అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి కిడ్నీలు అమ్మే ఇద్దరు వ్యక్తులను గతంలో పోలీసులు పట్టుకున్నారు. ఎందరో యువకులు దళారుల మాయలోపడి డబ్బుల ఆశలో ఈ వలలో చిక్కుకొంటున్నారు. మరొకపక్క కిడ్నీవ్యాధులు ప్రబలిపోతున్నాయి. మారిన ఆహార అలవాట్లతో కిడ్నీ వ్యాధులు తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా బాగా పెరిగిపోయాయి. కొన్ని సందర్భాల్లో కిడ్నీ మార్పిడికి ప్యాకేజీ కింద ముప్పైనుంచి నలభై లక్షలవరకు చెల్లించాల్సి వస్తున్నది. వ్యవసాయరంగంలో పెరుగుతున్న క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువులతోపాటు కల్తీకూడా ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నది. దీనికితోడు వాతావరణ కాలుష్యం, జీవన విధానంలో మార్పులు కారణంగా మూత్రపిండాలు, కాలేయ వ్యాధులు విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోటి మందికిపైగా మూత్రపిండాలకు సంబంధించిన దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో కొట్టుమిట్లాడుతున్నట్లు వైద్యవర్గాల అంచనా. దాదాపు పదిలక్షల వరకు మూత్రపిండాలు మార్పిడి చికిత్స చేయాల్సిన అవసరం ఉందంటున్నారు. అవసరం మేరకు మూత్రపిండాలు ఇచ్చేదాతలు ముందుకు రావడం లేదు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే దాదాపు లక్షన్నర మందికిపైగా మూత్రపిండాలు పనిచేయక డయాల్సిస్‌తో జీవనం సాగిస్తున్నారు. వీరికి మార్పిడి చికిత్స ఒక్కటే పరిష్కారం. నిరుపేదలు అంతటి ఖర్చును పెట్టుకునే పరిస్థితుల్లో లేరు. మరొకపక్క ప్రభుత్వం నుండి ఈ విషయంలో పెద్దగా శ్రద్ధ కన్పించడం లేదు. ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయి కోమాలో ఉన్న వ్యక్తుల నుంచి అవయ వాలు సేకరించి 'జీవన్ ధార్' పథకం కింద ముందుగా నమోదు చేయించుకున్న వారికి సీనియార్టీ బట్టి మార్పిడి చికిత్స చేస్తున్నారు. అయితే దాత నుండి అవయవాలు వేరు చేసిన తర్వాత వీలైనంత త్వరగా రోగికి అమర్చాల్సి ఉంటుంది. హైదరాబాద్ వంటి నగరాల్లో తప్ప మిగిలిన ప్రాంతాల్లో ఈ మార్పిడి చికిత్స సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన డాక్టర్లు కానీ, పరికరాలు, మౌలికవసతులు లేవు. తెలంగాణలో, అటు ఆంధ్రప్రదేశ్‌లో డయాలసిస్ చేయించుకునే ఆర్థిక స్తోమత లేక మంచానికే పరిమితమై రోజురోజుకూ కృంగికృశించి అసువులు బాస్తున్న వేలాది కుటుంబాల వేదన వర్ణనాతీతంగా ఉంది. ముఖ్యంగా కిడ్నీ బాధితులు నరకయాతను అనుభవిస్తూ యమలోకానికి పయనం కడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు పడుతున్న వేదన అంతాఇంతా కాదు. తెలంగాణలో గత ప్రభుత్వం ఈ డయాలసిస్ సెంటర్లు పెంచి పేదలకు ఉచితంగా చికిత్సఅందించే ఏర్పాటు చేసింది. అది అవసరం మేరకు కిడ్నీ బాధితులందరికీ సరిపడే స్థాయిలో ,అందుబాటులో లేవనే చెప్పచ్చు. పాలకులు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని అటు కిడ్నీల వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టించడమే కాక ఇటు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకొని మార్పిడి చికిత్స సామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా చేయాల్సిన అవసరం ఉంది. •

# లౌకికవాద పార్టీలు లౌక్యం ప్రదర్శించాలి

**తిరుమలశెట్టి సాంబశివరావు**

తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో అధికార పక్షమైన బిజెపి మెజార్టీ తగ్గిపోవడానికి కారణం కేంద్ర ప్రభుత్వ విధానాలపై సామాన్య ప్రజానీకంలో పెరిగిపోతున్న అసంతృప్తి, తొలగిపోతున్న భ్రమలు. ఆర్థిక సంస్కరణల పిమ్మట పారిశ్రామిక, ఐటి, ఆటో, రియల్ ఎస్టేట్ వంటి రంగాల అనూహ్య వృద్ధితో దేశం అభివృద్ధి చెందినా, ఆ ఫలాలు సమాజం మొత్తానికి లభించకపోగా కార్పొరేట్ సంస్థలకే మేలు చేస్తుంది. సంస్కరణల మొదట దశలో నష్టమొస్తున్న ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తున్నామని చెప్పినప్రభుత్వాలు, నేడు లాభాలు వస్తున్న సంస్థలను, పరిశ్రమలను, ఉపాధి పేరుతో ప్రకృతి, ప్రజాసంపదలను చౌకగా తమకి నచ్చిన కార్పొరేట్ పెద్దలకు కట్టబెడుతూ ఉన్నాయి. మరోవైపు ద్రవ్యోల్బణం, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుంది. అయినా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ఇండియా కూటమి ఆశించిన స్థాయిలో సీట్లు రాకపోవడానికి కారణం కొంత లౌక్యం లోపించడం. కొన్ని చోట్ల ఆ పార్టీల్లో ఐక్యత లేకపోవడం కూడా. మరోవైపు బిజెపి దేశభక్తి నినాదంతో ఒకే దేశం, ఒకే ప్రజ అంటూఉమ్మడి పౌర చట్టం, త్రిపుల్ తలాక్, విద్యాలయాల్లో ఒకే యూనిఫాం వంటి విషయాల్లో అందరు సమానమే అని లౌక్యంగా ముందుకుపోతుంది. తాజాగా పౌరసత్వ సవరణ చట్టం విషయంలో కూడా పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి పొరుగుదేశాల్లో మత వివక్షతకు, దాడులకు గురి అవుతున్న హిందువుల రక్షణకు చట్టంతెచ్చామని ప్రభుత్వం చెబుతుంటే మతాలకతీతంగా పౌరసత్వం ఇవ్వాలనికాంగ్రెస్, వామ పక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అందరికీ పౌరసత్వం ఇస్తే అక్రమ వలసలు పెరుగుతాయని ప్రభుత్వం వాదిస్తుంది. ఈ క్రమంలో బిజెపి హిందువుల అనుకూలపార్టీగా, ఆ పార్టీలేమో హిందువుల వ్యతిరేక పార్టీలుగా కనిపిస్తూ వెనుకబడిపోతున్నాయి. ప్రజలు మాత్రం ఈ సమస్యలను తమకు సంబంధం లేనివిగా భావిస్తున్నారు. విద్యాపరంగా, ఆర్థికపరంగా అభివృద్ధి చెందే కొద్దీ మూఢనమ్మకాలు, ఛాందస భావాలు కూడా తగ్గిపోతున్నాయి. ఇప్పుడు కొన్ని గల్ఫ్‌దేశాల్లో ఇతర మతస్తులు ప్రార్థనాలయాలు నిర్మించుకునే మతసహనం కూడా వచ్చింది. అయితే నేటి కార్పొరేట్ అనుకూల విధానాలతో అక్రమ కుబేరులు, కుచేలుర సంఖ్య కూడా బాగానే పెరిగిపోతుంది. కనుక ఇప్పుడైనా ఆ పార్టీలు సామాన్య ప్రజలపై పడిన పన్నుల భారం తగ్గించి సామాజిక న్యాయం జరగాలని కోరుకుంటే కొందరు రాజకీయ నాయకులు సూచించినట్లు కొన్ని దేశాల్లో వలె మనదేశంలో కూడా కుబేరులపై వారసత్వ పన్ను, సంపద పన్నుల విధింపు కోసం డిమాండ్‌చేయాలి. పెరుగుతున్న ధరలు, అసంఘటిత రంగంలో ఉన్న నిరుద్యోగులు, రైతులు, గ్రామీణ ఉపాధి పథకాల కూలీల వంటి పేదల సమస్యలపైనా గట్టిగా గళమెత్తాలి. చివరిగా ఓటర్లు రాజకీయ పార్టీల మేనిఫెస్టోలు, వాటిలోని పథకాల వివరాలు చదివి ఓట్లు వేయరని నాయకులు గ్రహించాలి. ఎన్నికల సమయాన అధికారంలో ఉన్న ప్రభుత్వ పని తీరుతెన్నులు చూసి ఓట్లువేస్తారు. ఉదాహరణకు తాజాగా మన పొరుగున ఉన్న కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి జనాకర్షక పథకాలను ప్రవేశపెట్టినా, గత శాసనసభల ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతం కూడా రాకపోగా అధికార పార్టీ బలంతగ్గింది. అంటే అధికశాతం ఓటర్లు ఆ పథకాలను పట్టించుకోలేదు. కనుక రాష్ట్రంలో కూడా అధికార తెలుగుదేశం ప్రభుత్వం ఇప్పుడే అన్ని అంశాలపై హడావుడి నిర్ణయాలు తీసుకో కుండా పరిపాలన గాడిలో పెట్టే ప్రాధాన్యత గల అంశాలపై తక్షణ చర్యలు చేపట్టాలి. •

# కలుషితమవుతున్న మంచి నీటి వనరులు

**మేకిరి దామోదర్**

మొన్నటివరకు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి చేసి ఉడికించిన వేసవి కాలాన్ని తరిమేస్తూ చల్లటి చిరుజల్లులతో పలకరించే వానాకాలం ఉరుములు, మెరుపులతో వస్తుంటే ఎవరికి మాత్రం ఆనందంగా ఉండదు. అయితే మనకే కాదు. ఇది జబ్బులకూ ఆహ్లాదకరమైన కాలమే. కానీ ఈకాలంలో డెంగ్యూ, న్యుమోనియా, మలేరియా, వాంతులు, విరోచనాలు, కామెర్లు వంటి ఎన్నో జబ్బులు విజృంభిస్తుంటాయి. చాలా వరకు ఇవి మామూలుగా తగ్గిపోయే సీజనల్ వ్యాధులే. అయినా కొందరికి ప్రమాదకరంగానూ మారొచ్చు. మధుమేహం, అధిక రక్తపోటు వంటి జబ్బులతో బాధపడేవారికి, వృద్ధులకు, పిల్లలకు, గర్భిణులకు కొన్నిసార్లు ప్రాణాంతకంగా పరిణమించవచ్చు. కాబట్టి వానాకాలంలో దోమల విజృంభణ, బెడద నుంచి బయటపడటానికి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత చాలా అవసరం. కనీస జాగ్రత్తలు తప్పనిసరి అవసరం. వ్యాధుల బారిన పడుతుంటారు జనం. వయసుతో నిమిత్తం లేకుండా పిల్లల దగ్గర నుంచి వృద్ధుల వరకు ఎంతో మంది ఆస్పత్రుల్లో చేరటం చూస్తుంటాం. ఈ కాలంలో వాతావరణం మారటమే కాదు కలుషితమయ్యే నీరు, ముసురుకొచ్చే దోమల దండుతో వచ్చే జబ్బులు చాలాఎక్కువ. అంతేనా అప్పటికే ఉన్నకొన్ని జబ్బులు తీవ్రం కావచ్చు. ఎందుకంటే వర్షాకాలంలో వాతావరణం మారటం శ్వాసకోశ వ్యవస్థ మీద తీవ్ర ప్రభావం చూపుతుంది. శ్వాసమార్గాలు సంకోచించడం వల్ల అలర్జీలు, ఆస్తమా, సైనసైటిస్, సివోపీడీ వంటి సమస్యలు ఉధృతం అవుతాయి. అలాంటి సమస్యలతో బాధపడేవారు ముందే డాక్టర్‌ను సంప్రదించి మందులు మోతాదులను సరిచేసుకోవాలి. ఈ ఇన్ఫెక్షన్లను నిర్లక్ష్యం చేస్తే సరైన చికిత్స తీసుకోకపోతే తీవ్రమయ్యే ప్రమాదం ఉందని గమనించాలి. కాబట్టి ఈ వానాకాలంలో అకాల వర్షాలతో బయటికి వెళ్లి తడిసి రావడం మూలంగా రోజుల తరబడి విరామం లేకుండా వర్షాలు కురుస్తుండడంతో వరద నీటి ద్వారా నీటి వనరులు కలుషితమవుతాయి. డ్రైనేజీ వ్యవస్థ స్తంభించడంతో మురుగు నీటిలో దోమలు పెరుగుతాయి. తాగునీరు కలుషితమవుతుంది. వర్షాకాలం ప్రవేశిస్తున్న తరుణంలో ఇలాంటి పరిణామాలు పరిపాటే. అయినా ప్రభుత్వాలు, స్థానిక, పురపాలక, నగర, నగరపాలక సంస్థలు డ్రైనేజీ వ్యవస్థల్లో పూడికతీతలు లేకుండా చేస్తూ, వర్షపు నీటి వరద సాఫీగా వెళ్లేలా చూడవలసిన అవసరం ఉంది. తాగునీరు కలుషితం కాకుండా చూడవలసిన బాధ్యత ఆయా సంస్థలపై ఉంది. ముఖ్యంగా ప్రభుత్వాలు, వైద్య ఆరోగ్య, పారిశుధ్య శాఖలు దోమల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాల్సి ఉంది. అలాగే మరోవైపు ఏజెన్సీప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖలను అప్రమత్తపర్చాల్సి ఉంది. ఎందుకంటే ఆ కలుషితమైన నీరు తాగడం, దోమల విజృంభించిన వాతావరణ పరిస్థితుల మూలంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఒక్కోసారి గూడాలకు గూడా



లే డెంగ్యూ ఫీవర్, గ్రామాలకు గ్రామాలే వ్యాధులతో మంచం పట్టిన రోజులు చాలాఉన్నాయి. ఇవి జిల్లా కేంద్రాలకు దూరంగా ఉండటంతో నాణ్యమైన వైద్యసేవలు సత్వరమే అందించడం కష్టం. ముందస్తు జాగ్రత్త చర్యలే తక్షణ రక్షణ. గత అనుభవాల దృష్ట్యా చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదని గమనించండి. ప్రపంచవ్యాప్తంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు 85 దేశాలను పీడిస్తూ ఉన్నాయి. యేటా 70కోట్ల మంది వీటి బారినపడుతున్నారు. అందులో 7.25లక్షల మంది చనిపోతున్నారు. భారత దేశంలో దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, జికా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. మనదేశంలో యేటా నాలుగు కోట్ల మంది దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల బారినపడుతున్నారు. రూ.4లక్షల మంది ప్రాణాలు కోల్పోతూ ఉన్నారని అంచనా. ఇది వానాకాలం కావడంతో వర్షాలు మొదలు కాగానే దోమల తాకిడి పెరుగుతుంది. వీటి బెడదను వదలించేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తుంటాయి. ఈ క్రమంలో భారత్‌కు చెందిన ఒక అంకుర సంస్థ వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చింది. నీటిలో దాగున్న దోమల లార్వాలను పసిగట్టేందుకు అధునాతన గూఢచర్య, నిఘా ఉపగ్రహ పరిజ్ఞానాన్ని ఉపయోగించింది. ఈ జీవులకు చౌకలో సమర్థంగా చెక్కుపెట్టడానికి ఇది ఉపయోగపడుతుందని, నిఘా ఉపగ్రహ పరిజ్ఞానంతో దోమలను లార్వా దశలోనే గుర్తించి మట్టుపెట్టడానికి ఇది ఉపయోగపడుతుందని చెపుతున్నారు. ఎక్కడెక్కడ నిలిచి ఉంటే నీటిలో దోమలు గుడ్లు పెట్టి వాటి సంతతని పెంచి మానవుల్లోకి అనేక వ్యాధులను వ్యాప్తిచేస్తాయో, ఆప్రదేశాలను, కాలువలు, చెరువులు, ట్యాంక్‌లు, మురుగునీటి ప్రాంతాలను గుర్తించి కీటక నాశనాలను ప్రయోగిస్తే లార్వా దశలోనే దోమల వ్యాప్తి అరికట్టవచ్చు అంటున్నారు. తద్వారా మలేరియా, డెంగ్యూ మరణాలను తగ్గించుకోవచ్చు. దీనివల్ల బోలెడు ప్రయోజనాలు ఉన్నాయి. మరోవైపు ప్రస్తుతం దోమల నివారణకు మందులను విచక్షణారహితంగా ఎక్కడపడితే అక్కడ పిచికారి చేస్తున్నారు. ఫలితంగా సంబంధిత నీటి వనరులు విషతుల్యమవుతున్నాయి. అందులోని జలచరాలు, పర్యావరణ వ్యవస్థలకు ఈ విధానం హానికరంగా మారింది. ఈ పోకడలకు చెక్ పెట్టడానికి తాజా పరిశోధన తోడ్పడుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ప్రభుత్వాలు ఇలా అధునాతనంగా కనిపెట్టిన అంకుర సంస్థల పరిశోధనా విధానాలను సద్వినియోగపరచుకొని నిఘా ఉపగ్రహ పరిజ్ఞానంతో దోమలను వేటాడుతూ లార్వా దశలోనే మట్టుపెట్టగలిగితే మనం అనేక జబ్బులకు కారణమైన దోమలను నిర్మూలించుకొని సీజనల్ జబ్బులు, తీవ్రమైన జబ్బులకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోగలం. ఇది ఈ రాత్రికి రాత్రే జరిగే పనికాకపోయినప్పటికీ వర్షాకాలం ముంచుకొస్తున్నవేళ తగు జాగ్రత్తలతో అటు వైద్య ఆరోగ్య, పారిశుధ్య శాఖలను ఇటు ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, పట్టణ, నగర మహానగర, పంచాయతీలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి మురుగు నీరు నిల్వలేని, దోమల జాడే లేని సమాజాన్ని ఏర్పరచుటకు చిత్తశుద్ధితో వ్యక్తి కుటుంబం, సమాజం చైతన్యవంతులైన అవగాహనతో వ్యవహరిస్తేనే సీజనల్ వ్యాధులకు దూరం ఉండే అవకాశం మెండుగా ఉంది. ఆ వైపుగా సమాజం, పాలకులు ఉమ్మడిగా ప్రయత్నించాల్సి ఉంది. •

గుంటూరు వార్త

# విధుల నిర్వహణలో అలసత్వం వహించిన
# సిఐ, ఎస్ఐ సస్పెన్షన్

గుంటూరు, జూన్ 28, ప్రభాతవార్త ప్రతినిధి: విధుల నిర్వహణలో అలసత్వం వహించినందుకు గానూ సిఐ, ఎస్ఐపై సస్పెన్షన్ వేటు పడింది. వివరాలిలా ఉన్నాయి. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు పోలీసుస్టేషన్ పరిధిలోని గొట్టిపాడు గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న ఘర్షణలపై ఉన్నతాధికారులకు తెలియజేయకపోవటంతో సిఐ నిస్సార్ బాషా, ఎస్ఐ సోమేశ్వరరావును సస్పెండ్ చేసినట్టు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.



పోలవరం ప్రాజెక్టు పరిస్థితిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

'వార్త' వార్షికోత్సవ శుభాకాంక్షలతో




# పోలవరం విధ్వంసంతో రాష్ట్రానికి జగన్ ద్రోహం

అమరావతి, జూన్ 28, ప్రభాతవార్త ప్రతినిధి: పోలవరం విధ్వంసంతో జగన్ రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని సిఎం చంద్రబాబునాయుడు ధ్వజమెత్తారు. జగన్ మూర్ఖత్వం వల్లే డయాఫ్రం వాల్ దెబ్బతిందని, డయాఫ్రంవాల్ దెబ్బతిన్న విషయం జగన్‌కు కూడా రెండేళ్ల తర్వాత తెలిసిందన్నారు. వైకాపా ప్రభుత్వం నిర్వాకంతోపోలవరం ప్రాజెక్టు భౌగోళిక పరిస్థితులు కూడా పూర్తిగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు దుస్థితిపై సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో శ్వేతపత్రం విడుదల చేశారు. దానిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, సిఎంగా ప్రమాణ స్వీకారం చేశాక పలు నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, వైకాపా అయిదేళ్ల విధ్వంసంతో రాష్ట్రం ఎలా నష్టపోయిందో కూలంకుషంగా ప్రజల్లో చర్చజరగాలన్నారు. వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ప్రజలు గుర్తించారన్నార. ఫోర్త్‌ఎస్టేట్ కూడా గత ప్రభుత్వానికి భయపడిందన్నారు. కోర్టులను కూడా బ్లాక్‌మెయిల్ చేసి జడ్జిలపై



-మూర్ఖపు నిర్ణయాలతో డయాఫ్రం వాల్ దెబ్బతింది
-జగన్ అసమర్థ, అహంకారం, దుస్సాహసంతో ప్రమాదంలో ప్రాజెక్టు మనుగడ
-ఏజెన్సీలను మార్చొద్దని పిపిఏ చేసిన హెచ్చరికలను పెడచెవిన పెట్టారు
-ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం ఇచ్చిన నిధులను సైతం దారిమళ్లింపు
-వాస్తవాలను దాచిపెట్టి పోలవరం పూర్తిచేస్తాం అంటూ తప్పుడు తప్పుడు ప్రకటనలు
-ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకే శ్వేతపత్రం విడుదల
-సిఎం చంద్రబాబునాయుడు

వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి మేమంతా కష్టపడి పని చేస్తామని సిఎం చంద్రబాబు తెలిపారు. ప్రజలు గెలవాలి. రాష్ట్రం నిలవాలి.. అని ఎన్నికల ముందు ప్రచారం చేశామని తెలిపారు. ప్రజలు గెలిచి,, చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని చంద్రబాబు తెలిపారు. పూర్తి వివరాలు ప్రధాన సంచికలో




## సిఎం చంద్రబాబును కలిసిన 'కొమ్మాలపాటి'

నరసరావుపేట, జూన్ 28 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును శుక్రవారం పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లాలోని వివిధ అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గాల వారీగా పార్టీ కార్యక్రమాలతో పాటు జిల్లాలో ప్రజలకు సంబంధించిన విషయాలను సిఎం చంద్రబాబునాయుడుకు



వివరించారు. ఆయా కార్యక్రమాలను ప్రభుత్వపరంగా అమలు చేసేందుకు, సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించారని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ తెలియజేశారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



గుంటూరు విద్య,జూన్ 28,ప్రభాతవార్త : బాపూజీ కమిటీ ఆధ్వ ర్యం లోని విద్యాసం స్థల్లో చదివే విద్యార్థులకు అవసరమైన 2వేల నోటుపుస్తకాలను కర్పూరపు వెంకట నారాయణ పార్వతమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు విద్యార్థులకు పంపిణీచేశారు. బాపూజీ కమిటీ కార్యదర్శి కర్పూరపు రామకృష్ణప్రభు మాట్లాడుతూ విదా ర్థులకు విద్య నభ్యసించడానికి సకల సౌకర్యాలు కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో బాపూజీ కమిటీ ఉపాధ్యక్షులు పచ్చిపులుసు రాఘవరావు, ట్రెజరర్ మాజేటీ ప్రసాద్, కర్పూరపు వరుణ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు, గుంటూరు సత్యనారాయణ, టిడిపి నాయకులు కొనగళ్ళ సత్యం, స్థానిక తెదేపా, బిజేపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లావణ్యకు పిహెచ్‌డి



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్ 28, ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఎకనామిక్స్ విభాగంలో పరిశోధన చేసినందుకు దేవరపల్లి లావణ్యకు పిహెచ్‌డి ప్రధానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి తెలిపారు. దేవరపల్లి లావణ్య ఇంపాక్ట్ ఆఫ్ ఎంజి ఎన్ఆర్ ఈజీ ఏ ఆన్ లివింగ్ స్టాండర్డ్స్ ఆఫ్ రూరల్ పూర్ ఇన్ వెస్ట్ గోదావరి అనే అంశంపై ప్రొఫెసర్ ఎం.కోటేశ్వరరావు పరిశోధన పర్యవేక్షణలో పిహెచ్‌డి పొందారు.

'వార్త' వార్షికోత్సవ శుభాకాంక్షలతో




with Best Compliments on the Occasion of the
28th Anniversary of
VAARTHA
SMALL HYDRO POWER DEVELOPERS ASSOCIATION
Reg.off : 24-40, Gandhipet, Chilakaluripet,
6-3-347/17/5, Dwarakapuri, Panjagutta, Hyderabad-82.










### ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ
## శ్రీ విష్ణుసహస్రనామస్తోత్ర పారాయణం



గుంటూరు కల్చరల్, జూన్ 28, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ వారి కార్యక్రమాల్లో భాగంగా తిరుప్పావై అమృతవర్షిణి డాక్టర్ కోగంటి వేంకట శ్రీరంగనాయకి భాగవత గోష్ఠి బృందంచే శుక్రవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శ్రీ విష్ణుసహస్రనామస్తోత్ర పారాయణ కార్యక్రమం జరిగింది. తొలుత ఆలయ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, బొల్లేపల్లి లలితాంబ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీరంగ నాయకి ప్రవచిస్తూ పాలకులకు ప్రజలు సహకరించాలని, అమ్మవారిని స్తుతించడం ద్వారా భగవాన్ శంకరాచార్యుల వారికి విముక్తి కల్పించినట్లు అమరావతి ఆర్థిక సమస్యల నుండి విముక్తి కొరకు ఈ పారాయణ సంకల్పం పూనుకున్నట్లు తెలిపారు. మనందరం ఒకప్రాణికి మేలు చేస్తే ఆ స్వామి, అమ్మవార్ల కృపకు పాత్రులవుతామన్నారు. భాగవతా గోష్ఠి బృందంచే కనకధార, శ్రీలక్ష్మ్యష్టోత్తర శతనామ స్తోత్ర సహిత శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రము 108సార్లు పారాయణం చేశారు. కార్యక్రమం అనంతరం దేవాలయ పాలకవర్గం స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# మహిళ దారుణ హత్య
### నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

కారంపూడి, జూన్ 28 ప్రభాతవార్త: మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో జరిగింది. గ్రామంలో గండికోట విజయలక్ష్మి (53) మద్యం అమ్మకాలు చేస్తూ ఉంటుంది. బుధవారం రాత్రి



ఒప్పిచర్ల గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, కారంపూడి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కలిసి విజయలక్ష్మి నివాసంలో మద్యం సేవిస్తూ ఉన్నారు. ఒప్పిచర్ల గ్రామానికి చెందిన వ్యక్తులు మద్యం సేవించి వెళ్లగా కారంపూడికి చెందిన వ్యక్తులు మద్యం సేవిస్తూ ఆమె నివాసంలోనే ఉన్నారు. రాత్రంతా మద్యం సేవిస్తూ ఆమె ఉండగా రాత్రి సమయంలో విజయలక్ష్మిని తీవ్రస్థాయిలో గాయపరచి హత్యకు గురి చేశారు. విషయం తెల్లవారిన తర్వాత గ్రామానికి చెందిన వ్యక్తులు వెళ్లి పరిశీలించారు. విషయాన్ని స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయాన్ని కొందరు వ్యక్తులు పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం తెలిపారు. స్పందించిన జిల్లా ఎస్పీ మల్లిక గార్గ్ పూర్తిస్థాయిలో విచారించాలని అధికారులను ఆదేశించారు. ఇన్‌ఛార్జి సీఐ అలహరి శ్రీనివాస్, పిడుగురాళ్ల సీఐ ఆంజనేయులు కేసును విచారించారు. హంతకులు విజయలక్ష్మిని హత్య చేసి ఆమె చెవులకు ఉన్న బంగారం, వేలికి ఉన్న బంగారు ఉంగరాన్ని తీసుకెళ్లి కారంపూడిలోని బంగారపు షాపులో అమ్మకాలు జరిపారు. పిడుగురాళ్ల సీఐ ఆంజనేయులు కారంపూడిలోని నందిని జువెలర్స్ కొల్లా సాంబశివరావును విచారించారు. బంగారం కొనుగోలు చేసిన మాట వాస్తవమేనని బంగారు షాపు వ్యాపారి సాంబశివ అంగీకరించడంతో పోలీసులు పూర్తిస్థాయిలో విచారించారు. దొంగ బంగారం ఎలా కొనుగోలు చేశారంటూ సీఐ ఆంజనేయులు బంగారుషాపు యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులను పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌ఛార్జి సీఐ అలహరి శ్రీనివాస్ తెలిపారు. మృతి చెందిన విజయలక్ష్మి శవ పంచనామా కోసం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

### అసదుద్దీన్ ఒవైసి రాజీనామా కోరడం హాస్యాస్పదం : ఎంఐఎం

నరసరావుపేట టౌన్, జూన్ 28 ప్రభాతవార్త : బిజెపి, ఆర్ఎస్ఎస్ సంస్థలు గత కొద్ది రోజులుగా ఎంఐఎం పార్టీ ఎం.పి. అసదుద్దీన్ ఒవైసి రాజీనామా కోరడం హాస్యాస్పదంగా ఉందని ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్.మౌలాలి అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ ఎంఐఎం అధినేత నివాసంపై దుండగుల దాడిని ఎందుకు ఖండించలేదన్నారు.




SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, డి.నెం.54-20-1బి/3ఎఫ్/యు6, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, గురునానక్ నగర్ రోడ్డు, విజయవాడ-520008. ఎన్.టి.ఆర్.జిల్లా,

సంక్షిప్త డిమాండ్ నోటీసు (స్థిరాస్తుల కొరకు)
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ కురిచేటి మధుసూదన్, తండ్రి : వెంకటేశ్వరరావు, డోర్ నెం.4-20-50/4, సిద్దార్ధ నగర్, 3వ లైన్, పట్టాభిపురం, గుంటూరు - 522006. వేరొక చిరునామా: శ్రీ కె. మధుసూదన్, ఫ్లాట్ నెం.ఎ3-303, ఎ బ్లాక్, ట్రెండ్‌సెట్ వ్యాలీ వ్యూ, ర్యాడిసన్ BLU ప్లాజా హోటల్ దగ్గర, రోడ్ నెం.6, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500034. (ఇప్పటి నుండి ఋణగ్రహీతగా పరిగణించబడును) మీరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పొన్నూరు మెయిన్ బ్రాంచ్, పొన్నూరు, గుంటూరు జిల్లా, వారి వద్ద నుండి ఆస్తుల తనఖా ద్వారా ఋణ సౌకర్యము హోమ్ లోన్ అకౌంట్ నెం.38222777121 ద్వారా రూ.26,00,000/-, హోమ్ లోన్ అకౌంట్ నెం.38222774039 ద్వారా రూ.26,00,000/- ఇంటరేలియా ప్రకారం వడ్డీ చెల్లించు నిబంధనల ప్రకారం ఋణబకాయి పొందినారు. సదరు ఖాతా ప్రకారం ఋణ పరిమితికి చెందిన బకాయిలు ఋణగ్రహీత చెల్లించక విఫలమైనారు. తేది:02-11-2023న సదరు ఖాతా ఆర్.బి.ఐ నిబంధనల ప్రకారం నిరర్థక ఆస్తిగా అయినది. సదరు కారణంగా తేది.12-01-2024 నాటికి హోమ్ లోన్ అకౌంట్ నెం.38222777121 యొక్క బకాయి రూ.35,48,461/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల నలభై ఎనిమిది వేల నాలుగు వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే) మరియు హోమ్ లోన్ అకౌంట్ నెం. 38222774039 యొక్క బకాయి రూ.27,75,775/- (అక్షరాల ఇరవై ఏడు లక్షల డెబ్భై ఐదు వేల ఏడు వందల డెబ్భై ఐదు రూపాయలు మాత్రమే) + తేది: 13-01-2024 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు చెల్లించవలసి యున్నది. సదరు ఋణపరిమితి గురించి ఋణగ్రహీత: శ్రీ కురిచేటి మధుసూదన్ ఆస్తి టైటిల్ డీడ్, తనఖా ఉంచినారు. ఋణగ్రహీతలు/హామీదారులు మరియు పార్ట్‌నర్స్ వివిధ సమయాలలో ఋణము తీసుకొనునట్లు అంగీకరిస్తూ తెలిపి ఉన్నారు. కానీ బకాయి సొమ్ములు చెల్లించలేదు. తేది: 12-01-2024 నాటికి మీకు జారీ చేసిన సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బకాయిలు చెల్లించవలెనని కోరినారు. కాని అది మీకు అందలేదు లేదా అందినట్లు మీరు తెలుపలేదు. మీరు ఇంకా బ్యాంకు వారికి సదరు బకాయిలు చెల్లించలేదు. అందుచే ఈ నోటీసు ద్వారా సెక్షన్ 13(2) ప్రకారం మిమ్మల్ని ఇందుమూలముగా కోరునది ఏమనగా ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా పై బకాయిలు చెల్లించవలెను. విఫలమైనచో బ్యాంకు వారు సదరు యాక్టులో 13(4) ప్రకారం ఏదైనా లేదా అన్ని హక్కులు ఉపయోగించి చర్యలు తీసుకొందురు. మీరు సెక్షన్ 13(13) ప్రకారం కూడా సదరు సెక్యూర్డ్ ఆస్తులను లీజు అమ్మకం లేదా ఇతర విధములుగా బ్యాంకు వారి అనుమతి లేనిదే బదిలీ చేయరాదు.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు/లీగల్ వారసులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

షెడ్యూల్-సి: షెడ్యూల్ ఆస్తుల వివరములు

1. (హోమ్ లోన్ అకౌంట్ నెం.38222777121) ఆస్తి: గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా వద్ద, గుంటూరు గ్రామ డి.నెం.579 లోని ఎ.7.00 సెంట్లు పూర్తి విస్తీర్ణంలో, డి.నెం.578, 568/1, 567-ఎ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ సర్వే ప్రకారం, గుంటూరు డి.నెం.లు 579, 578/1ఎ & 567-ఎలోని 18360 చ॥గ॥లు లేదా 15351.34 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలోని 47.25 చ॥గ॥లు లేదా 39.50 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు ఉమ్మడి వాటాతో గల స్థలం అందు తిరుమల గార్డెన్, "అంజనాద్రి", "బి" బ్లాక్, మూడవ అంతస్తులోని 1117 చ॥అ॥లు ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియాతో సహా), అన్ని ఎమినిటీస్ మరియు కామన్ మరియు ఉమ్మడి హక్కులు, ఈజీమెంట్స్ హక్కులు, సదుపాయాలతో గల నివాస ఫ్లాట్ నెం.408 (సమీప డోర్ నెం.15-15-79) యావత్తు ఆస్తి గుంటూరు వద్ద రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1315/2019, తేది.11.02.2019 ప్రకారం శ్రీ కురిచేటి మధుసూదన్, తండ్రి: వెంకటేశ్వరరావు గారికి చెందినది. స్థలం హద్దులు: తూర్పు: టి. లక్ష్మీ నారాయణ మరియు ఇతరులకు చెందిన ఆస్తి, ఉత్తరం: బి. వెంకట సుబ్బయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి, మరలా తూర్పు : 40' వెడల్పు రోడ్డు మరియు తోట వెంకటేశ్వర్లు గారికి చెందిన ఆస్తి, దక్షిణం: తోట సాంబయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి, మరలా తూర్పు : తోట సాంబయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి, మరలా దక్షిణం : తోట వెంకటేశ్వర్లు మరియు ఇతరులకు చెందిన ఆస్తి, పడమర : తొలుసూరి సదాశివరావు, తలారి రాము గార్లకు చెందిన ఆస్తి మరియు అమ్మకందారులు మంచికలపూడి శ్రీనివాసరావు గారి ఆస్తి నెం.1 మిగిలిన ఆస్తి, మరలా ఉత్తరం : గుడి రామ్ ప్రసాద్ మరియు ఇతరులకు చెందిన ఆస్తి, మరలా పడమర : అత్తోట చలపతిరావు గారికి చెందిన ఆస్తి, మరలా ఉత్తరం: అత్తోట శ్రీదేవి గారికి చెందిన ఆస్తి. మరలా తూర్పు : 40 అ॥ల వెడల్పు రోడ్డు మరియు తోట వెంకటేశ్వర్లు గారికి చెందిన ఆస్తి. ఫ్లాట్ నెం.408 హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్.

2. (హోమ్ లోన్ అకౌంట్ నెం.38222774039) ఆస్తి: గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా వద్ద, గుంటూరు గ్రామ డి.నెం.579 లోని ఎ.7.00 సెంట్లు పూర్తి విస్తీర్ణంలో, డి.నెం.578, 568/1, 567-ఎ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ సర్వే ప్రకారం, గుంటూరు డి.నెం.లు 579, 578/1ఎ & 567-ఎలోని 18360 చ॥గ॥లు లేదా 15351.34 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలోని 50.50 చ॥గ॥లు లేదా 41.21 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు ఉమ్మడి వాటాతో గల స్థలం అందు తిరుమల గార్డెన్, "గరుడాద్రి", "డి" బ్లాక్, నాల్గవ అంతస్తులోని 1190 చ॥అ॥లు ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియాతో సహా), అన్ని ఎమినిటీస్ మరియు కామన్ మరియు ఉమ్మడి హక్కులు, ఈజీమెంట్స్ హక్కులు, సదుపాయాలతో గల నివాస ఫ్లాట్ నెం.507 (సమీప డోర్ నెం.15-15-79) యావత్తు ఆస్తి గుంటూరు వద్ద రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1316/2019, తేది.11.02.2019 ప్రకారం శ్రీ కురిచేటి మధుసూదన్, తండ్రి: వెంకటేశ్వరరావు గారికి చెందినది. స్థలం హద్దులు: తూర్పు: టి. లక్ష్మీ నారాయణ మరియు ఇతరులకు చెందిన ఆస్తి, ఉత్తరం: బి. వెంకట సుబ్బయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి, మరలా తూర్పు : 40' వెడల్పు రోడ్డు మరియు తోట వెంకటేశ్వర్లు గారికి చెందిన ఆస్తి, దక్షిణం: తోట సాంబయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి, మరలా తూర్పు : తోట సాంబయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి, మరలా దక్షిణం : తోట వెంకటేశ్వర్లు మరియు ఇతరులకు చెందిన ఆస్తి, పడమర : తొలుసూరి సదాశివరావు, తలారి రాము గార్లకు చెందిన ఆస్తి మరియు అమ్మకందారులు మంచికలపూడి శ్రీనివాసరావు గారి ఆస్తి నెం.1 మిగిలిన ఆస్తి, మరలా ఉత్తరం : గుడి రామ్ ప్రసాద్ మరియు ఇతరులకు చెందిన ఆస్తి, మరలా పడమర : అత్తోట చలపతిరావు గారికి చెందిన ఆస్తి, మరలా ఉత్తరం : అత్తోట శ్రీదేవి గారికి చెందిన ఆస్తి. మరలా తూర్పు : 40 అ॥ల వెడల్పు రోడ్డు మరియు తోట వెంకటేశ్వర్లు గారికి చెందిన ఆస్తి. ఫ్లాట్ నెం.507 హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్.

తేది : 28-06-2024
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## రైతుల మోటార్లు చోరీ

యడ్లపాడు, జూన్ 28, ప్రభాతవార్త : మండల పరిధిలోని సొలస, చెంఘీస్ఖాన్‌పేట గ్రామాలలోని రైతుల భూముల్లోని మోటార్లు చోరీకి గురైన సంఘటన చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు సొలస ఎంపీటీసీ సభ్యుడు మద్దూరి శ్రీనివాసరెడ్డి అదే గ్రామంలో సాగు చేస్తున్న తన నిమ్మతోటలో మూడు మోటార్లు 5హెచ్‌పీ ఉన్నాయి, అదే గ్రామానికి చెందిన వెంకట్రావు జామతోటలో నీటి వసతికి కోసం ఏర్పాటుచేసిన 5హెచ్‌పీ మోటార్లు చోరీకి గురైనట్లు తెలిపారు. బాధిత రైతులు శుక్రవారం ఉదయం పంటపేలకు రాగా మోటార్లు నీటిపైపులు, విద్యుత్తు తీగలు కనిపించలేదన్నారు.



అదేవిధంగా చెంఘీస్ఖాన్‌పేట పంచాయితీ రక్షిత నీటి పథకం ఓవర్ హెడ్ ట్యాంకుకు నీరు ఎక్కించటానికి రెండు 1.5హెచ్‌పీ మోటార్లు ఏర్పాటుచేయగా శుక్రవారం ఉదయం విధులకు హాజరైన పంచాయితీ సిబ్బంది మోటార్లు, కరెంటు తీగ, పైపులు చోరీ గురైనట్లు గుర్తించటం జరిగిందన్నారు. తస్కరించిన 5హెచ్‌పీ మోటార్ల విలువ 2.80లక్షలు, 1.5 హెచ్‌పీ మోటార్ల విలువ 1.25లక్షలు ఉంటుందని బాధితులు తెలిపారు. వోరిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.

## ఇళ్లకు వెళ్లి పింఛన్ పంపిణీ : ఎంపీడీవో

యడ్లపాడు, జూన్ 28, ప్రభాతవార్త : జూలై ఒకటవ తేదీ నుండి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి 7వేల పింఛన్ పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో వై శ్రీనివాసరావు తెలిపారు. పింఛన్ పంపిణీ కార్యాచరణపై ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం పంచాయితీ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి ప్రతి క్లస్టర్‌కు సచివాలయ సిబ్బందికి పింఛన్ పంపిణీ బాధ్యతలు అప్పగించాలన్నారు.



అదే మధ్యాహ్నంలోగా పింఛన్ల పంపిణీ ముగిసేలా చూడాలన్నారు. ఆరోజు అందుబాటులో లేని లబ్ధిదారులకు మరుసటి రోజు పింఛన్ అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ వరదిని, ఏవో సాయిశ్రీనివాస్ పాల్గొన్నారు.

## వైసిపి నాయకుడు షేక్ అరాఫత్‌కు 'కావటి' పరామర్శ

చిలకలూరిపేట,జూన్28,ప్రభాతవార్త: పట్టణంలోని పురుషోత్తమపట్నానికి చెందిన వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గాలీబ్షా కుమారుడు షేక్ అరాఫత్‌పై టిడిపి వర్గీయుల దాడిచేసిన సంఘటనలో గాయాల్లై చికిత్స పొంది నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.



విషయం తెలుసుకున్న చిలకలూరిపేట వైసిపి అభ్యర్థిగా పోటీచేసిన కావటి మనోహర్ నాయుడు వారి నివాసానికి వచ్చి అరాఫత్‌ను పరామర్శించారు. పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, వైసిపి నాయకులు వేటపాలెం సుభాని, షేక్ అలీమియా, ఆరికె బాజీ పాల్గొన్నారు.

## నేడు నాదెండ్ల మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు

నాదెండ్ల,జూన్28,ప్రభాతవార్త: మండలంలోని గణపవరం సెక్షన్‌లో కొత్త లైన్ మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 8గంటలనుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ శుక్రవారం తెలిపారు. గణపవరంలోని ఎస్‌బివి రోడ్, సాయిబాబా గుడి వీధి, చిలకలూరిపేట డౌనరోడ్, తిరుమల స్పిన్‌మిల్, లక్ష్మీ స్పిన్ ఇండస్ట్రీస్‌తో పాటు సాతులూరు, దొండపాడు, చందవరం, సాతులూరు ఇండస్ట్రీస్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. కావున వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## ఎమ్మెల్యే జీ.వీ ఆదేశాలతో అధికారుల చర్యలు



వినుకొండ,జూన్28,ప్రభాతవార్త: స్థానిక ఆర్టీసి డిపోలో డ్రైనేజీ, మరుగుదొడ్డు, మూత్ర విసర్జన పరిసర ప్రాంతాలు అధ్వానంగా మారి దుర్గంధం వెదజల్లుతూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని గురువారం స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆర్టీసి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకున్నారు. డ్రైనేజీలో పూడికలు తీయించి, మరుగుదొడ్డు, మూత్ర విసర్జన శాలలు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు. ఎమ్మెల్యే జీ.వీ రాకతో ఆర్టీసి డిపోలో పారిశుద్యం మెరుగుపడిందని ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## న్యాయవాది పురేటి శ్రీనివాసరావు సంస్మరణ సభ

వినుకొండ,జూన్28,ప్రభాతవార్త: వినుకొండ న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో పురేటి శ్రీనివాసరావు సంస్మరణ సభ శుక్రవారం జరిగింది. న్యాయవాద సంఘం అధ్యక్షులు కెఎస్‌ఎంవి



నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నల్లమోతు రామ కోటేశ్వరరావు, పి.జె లూకా, ముప్పాళ్ళ జా.నేశ్వరరావు, పి. సైదారావు తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు గౌస్‌మొహిద్దీన్‌ఖాన్, బ్రహ్మం, తెలగంశెట్టి హనుమంతరావు, ఎలర్తి శ్రీనివాసరావు, ముల్లూరి ఎలీషాబాబు, ఎస్.కె సిద్దయ్య, బి. శ్రీనివాసరావు, ఎం. శ్రీనివాసరావు, కె. శ్రీనివాసరావు, రమణరావు, దూళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చైర్‌పర్సన్ ఛాంబర్‌లోకి అనధికారిక వ్యక్తులకు ప్రవేశం లేదు



సత్తెనపల్లి, జూన్ 28 ప్రభాతవార్త : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉన్న చైర్‌పర్సన్ ఛాంబర్‌లోకి అనధికార వ్యక్తులకు ప్రవేశం లేదని మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ అన్నారు. కౌన్సిల్ సమావేశంలో చైర్‌పర్సన్ భర్త చల్లంచర్ల సాంబశివరావు రాలేదన్నారు. అధికారులు, మీడియా మాత్రమే వచ్చారన్నారు. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చేవారు మాత్రమే జక్కడకు వస్తారన్నారు. అనధికార వ్యక్తులు లోపలికి రావడం నిషేధం అన్నారు. అటువంటి వ్యక్తులు ఎవరైనా వచ్చారని తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామన్నారు. శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని కమిషనర్ షమ్మీ తెలియజేశారు.

## బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పి.వి.నరసింహారావు జయంతి



సత్తెనపల్లి, జూన్ 28 ప్రభాతవార్త : బ్రాహ్మణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పి.వి.నరసింహారావు జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, దివ్వెల శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వర్లు, కశ్యం విజయభాస్కరరెడ్డి, పెద్దింటి ఫణిశ్రీ, కె.నాగపార్వతయ్య, ఏ.ఆర్.రాజశేఖర్, కె.మారుతి, మార్కండేశ్వరరావు, రొంపిచర్ల అంజిబాబు పాల్గొన్నారు. పి.వి.నరసింహారావు చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు.

## 19వ వార్డులో విద్యార్థులకు కిట్లు పంపిణీ



సత్తెనపల్లి, జూన్ 28 ప్రభాతవార్త : పట్టణంలోని 19వ వార్డు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, యూనిఫాంను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ అవ్వారు శ్రీనివాసరావు, స్కూల్ కమిటీ ఛైర్మన్ జడ కాలేబు, హెచ్‌ఎం కె.భాగ్యలక్ష్మి, టీచర్ దుర్గాదేవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని వారు ఆకాంక్షించారు.

# పల్నాడు జిల్లా వార్త



## గంటల వ్యవధిలో హత్య కేసును చేధించిన పల్నాడు పోలీస్

నరసరావుపేట, జూన్ 28 ప్రభాతవార్త : గంటల వ్యవధిలో హత్య కేసును పల్నాడు జిల్లా పోలీసులు చేధించినట్లు జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో జరిగిన



విలేకర్ల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను డిఎస్పీ సి.హెచ్.శ్రీనివాసరావు, సి.ఐ. ఎ.శ్రీనివాసరావు, ఎస్.ఐ. కె.అమీర్ తదితరులతో కలిసి ఎస్పీ తెలియజేశారు. 26వ తేదీన కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామానికి చెందిన గండికోట విజయలక్ష్మి (53) అత్యాచారం, హత్యకు గురయ్యారు. దీనిపై మృతురాలి భర్త వీరయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా మృతురాలు గ్రామంలో కుటుంబ కలహాల నేపథ్యంలో ఒంటరిగా నివాసం ఉంటూ బడ్డీ దుకాణాన్ని, బెల్టుషాపును నిర్వహిస్తున్నారు. గ్రామంలో ఉన్న మరో ఇంటిని హంతకులలో ఒకరైన రమావత్ బాబునాయక్ కు అద్దెకు ఇచ్చింది. 26వతేదీన రాత్రి బాబునాయక్‌తో పాటు మరో నిందితుడు బాణావత్ బాలునాయక్ మద్యం కావాలని తర్వాత డబ్బులు ఇస్తామని అడిగారు. అప్పు ఇవ్వకపోవడంతో విజయలక్ష్మిపై దాడి చేసి ఆపై అత్యాచారం, హత్య గావించారు. జరిగిన సంఘటనపై ఎస్పీ మల్లికా గార్గ్‌తో పాటు ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఆదేశాల మేరకు దర్యాప్తు చేసి క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్, సిసి టీవీలు, కాల్ డేటాలతో హంతకుల వివరాలను, హంతకులను గుర్తించారు. ఈ కేసులో పరారీలో ఉన్న బాబునాయక్, బాలునాయక్‌లను శుక్రవారం అరెస్ట్ చేశారు. కేసును వేగంగా చేధించిన పోలీస్ అధికారులను ఎస్పీ మల్లికా గార్గ్ అభినందించారు.

## పల్నాడులో అరాచకపాలనకు అంతం, నేరాలకు శిక్షలు : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, జూన్ 28 ప్రభాతవార్త : రాష్ట్రంతో పాటు పల్నాడు జిల్లాలో అరాచకపాలనకు ప్రజలు ముగింపు పలికారని, అధికారాన్ని అడ్డం పెట్టుకొని చేసిన నేరాలకు శిక్షలు పడుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో



మాట్లాడారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేసిన తప్పులకు జైలుకు వెళ్ళారన్నారు. గత ఐదేళ్ళలో పల్నాడులో బిసి వర్గాలపై ఎన్నో దాడులు చేశారన్నారు. పెదకోటయ్య, జల్లయ్యలు హత్యకు గురయ్యారన్నారు. కొందరు అప్పటి అధికారపార్టీకి భయపడి జిల్లాను వదిలి వెళ్ళారన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఇదే పరిస్థితి ఉందన్నారు. అదే విధంగా ఎమ్మెల్యేలే గంజాయి, డ్రగ్స్, గుట్కాలు వంటి వాటిని ప్రోత్సహించారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు. ప్రజలు భయాందోళనలతోనే జీవించారన్నారు. ఈవిఎంలు పగులకొట్టడం, సి.ఐ.లపై సైతం దాడులు చేయడం వంటివి తీవ్రమైన నేరాలు అన్నారు. తెలుగుదేశంపార్టీ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతగా భావించి పల్నాడు జిల్లా అభివృద్ధికి, ఈ ప్రాంత ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు.

## పి.వి.నరసింహారావుకు ఘన నివాళి



నరసరావుపేట, జూన్ 28 ప్రభాతవార్త : మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు 103వ జయంతిని శుక్రవారం స్థానిక పల్నాడు జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించారు. సంఘం నాయకులు కె.వి.పురుషోత్తమరావు, ముత్తనపల్లి శివకృష్ణప్రసాద్‌లు మాట్లాడారు. పి.వి.నరసింహారావు దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. దేశ ప్రతిష్ఠను ప్రపంచ దేశాలలో ఆయన ఇనుమడింపజేశారని తెలిపారు. అటువంటి మహనీయులు చూపిన బాటలో ముందుకు వెళ్తామన్నారు. నాయకులు విష్ణుబొట్ల మధు, కోట సుబ్రహ్మణ్యం, కోట సాంబశివరావు, బొగ్గరం కుమార్, కె.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. సర్వేపల్లి బ్రాహ్మణ ఉద్యోగ సేవా సంఘం ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు 104వ జయంతిని నిర్వహించారు. వైద్యశాలలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదే విధంగా పి.వి.నరసింహారావుకు ఘనంగా నివాళి తెలిపారు. వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సంఘం నాయకులు బి.సుబ్బారావు, తుర్లపాటి సత్యనారాయణ, డాక్టర్ సింధూజ, పి.రాధాకృష్ణమూర్తి, దుర్గాబాబు, హనుమంతరావు, బి.శ్రీనివాసరావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## 'హామీలకు కట్టుబడి ఉన్న టిడిపి'



నకరికల్లు, జూన్ 28 ప్రభాతవార్త : ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పింఛన్‌దారులకు జూలై 1వతేదీన పింఛన్‌లను పంపిణీ చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నారని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య తెలిపారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఇంటి వద్దనే పింఛన్‌దారులకు పింఛన్ మొత్తాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. 65 లక్షల 18 వేల మందికి పైగా రూ.4399 కోట్లు ఒకే రోజు పంపిణీ చేసేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు పింఛన్ల పంపిణీకి పూర్తి స్థాయిలో ఆదేశాలను అధికారులకు ముఖ్యమంత్రి ఇచ్చారన్నారు.

## పిన్నెల్లి అరెస్ట్ ట్రైలర్ మాత్రమే : కొమ్మాలపాటి శ్రీధర్

పెదకూరపాడు. జూన్ 28 ప్రభాతవార్త : పిన్నెల్లి అరెస్ట్ ట్రైలర్ మాత్రమేనని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో జరిగిన హింసా రాజకీయాలు, అధికార దుర్వినియోగం ఎంతో




ఉన్నాయన్నారు. గత ఐదేళ్ళలో ఎన్నో అరాచకాలు, అక్రమాలు, దాడులు, అమాయకులపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. బాధితులనే నిందితులను చేసి పిన్నెల్లి తప్పుడు కేసులు పెట్టించారన్నారు. ఆ కేసులన్నింటిని తిరగతోడతామన్నారు. నిబంధనలను ఉల్లంఘించి వైకాపాతో అంటకాగిన అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. నేరం చేసినవారు ఎంతటివారైనా చట్టం చేతికి చిక్కుతారని పిన్నెల్లి సోదరుల అరెస్ట్ రుజువు చేసిందన్నారు. తోట చంద్రయ్య, కంచర్ల జల్లయ్య, యల్లయ్యలను వైకాపా నాయకులు హత్య చేశారన్నారు. వారితో పాటు మాచర్ల ప్రస్తుత ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డిపై సైతం ఎన్నోసార్లు దాడులు చేశారని ఈ సందర్భంగా కొమ్మాలపాటి శ్రీధర్ తెలియజేశారు.

## ప్రతి విద్యార్థి క్రమశిక్షణ కలిగి ఉండాలి : ఎమ్మెల్యే ప్రవీణ్

పెదకూరపాడు, జూన్ 28 ప్రభాతవార్త : ప్రతి విద్యార్థి క్రమశిక్షణ కలిగి ఉండాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. శుక్రవారం శ్రీరామకృష్ణ హిందూ ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, కిట్లు పంపిణీ చేశారు. చదువు, క్రమశిక్షణతో విద్యార్థులు ఉన్నత శిఖరానికి



ఎదుగుతారన్నారు. ఆరు నుండి పదవ తరగతి వరకు విద్యార్థుల ఎదుగుదలకు పునాదులు అని తెలిపారు. నాలుగు వేల మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బ్యాగుల కిట్లను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఏకుల ప్రసాదరావు, మల్లాది విష్ణు, జానీ, వసంతరావు, వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## నోట్ పుస్తకాల పంపిణీ

పెదకూరపాడు, జూన్ 28 ప్రభాతవార్త : విద్యార్థులకు నోట్ పుస్తకాలను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాణిమ్మ, ఇన్‌ఛార్జి లైబ్రేరియన్ రాజశేఖర్‌లు పంపిణీ చేశారు. పాఠశాల విద్య విద్యార్థులకు భవిష్యత్తు అని వారు తెలియజేశారు. జనచైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో రామాపురం ఎంపిపి పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది. కారంపూడి భాగ్యలక్ష్మి - రాజశేఖర్‌ల కుమార్తె అలెక్సా గ్రేస్ పుట్టిన రోజు సందర్భంగా చిన్నారులకు పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్‌ఎం




జి.జోష్‌పిన్నమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించిన రాజశేఖర్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శీలంనేని సాంబశివరావు, దాసరి విజయ్ బెన్నిబాబు పాల్గొన్నారు.

## ఇప్పటికైనా చేసిన తప్పులు తెలుసుకుంటే జగన్‌రెడ్డికే మేలు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూన్ 28, ప్రభాత వార్త: మాజీముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తాను చేసిన తప్పులు తెలుసుకుంటే ఇప్పటికైనా అతనికే మేలని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యులుప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చేసిన పాపాలతో వైనాట్ 175 అని విర్రవీగిన పరిస్థితులనుంచి ప్రతిపక్ష హోదాను ఇవ్వమని అడుక్కునే స్థాయికి పడిపోయాన అతనికి ఇంకాకనువిప్పు



కలగకపోవటం ఆశ్చర్యం కలిగిస్తుందని ప్రత్తిపాటి అన్నారు. దేవతల రాజధాని అమరావతిలాగే కలకాలం వర్ధిల్లాలని అదే పేరుతో ప్రారంభించిన అమరావతి నగరాన్ని విధ్వంసం చేయాలన్న దుర్బుద్ధి పుట్టినరోజే జగన్ నేటి దుస్థితికి నాందిపడిందన్నారు. తరువాత మూడు రాజధానుల పేరిట మొదలుపెట్టిన నాటకాలు, ఆడిన అబద్దాలు, చేసిన మోసాలు, ఇప్పటికైనా జగన్ రెడ్డి గుర్తుతెచ్చుకోవాలన్నారు. శుక్రవారం పట్టణంలోని పెదనందిపాడు రోడ్‌లో ఉన్న దాసరికాలనీలో వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి 30వ తిరునాళ్లలో ప్రత్తిపాటి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన దుర్గామల్లేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంలో కూడా ప్రత్తిపాటి పాల్గొన్నారు. ప్రత్తిపాటికి ఆలయ అర్చకులు వేదాశీర్వచనం పలికి తీర్థప్రసాదాలు అందచేశారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ తప్పుచేస్తే దేవుడు చూస్తాడు, శిక్షిస్తాడన్న కనీస పాపాభీతి అనాదిగా సమాజాన్ని ఒక దారిలో నడిపిస్తుందని, దానికి అతీతంగా ప్రవర్తించే జగన్‌లాంటి వాళ్లు ఎప్పటికైనా చేసిన ఘోరాలకు శిక్షలు అనుభవించక తప్పదన్నారు. అధికారం కోల్పోవడం, అందులో మొదటి దశ మాత్రమేనని, జగన్ అనుభవించాల్సిన శిక్షలు, చెల్లించాల్సిన మూల్యాలు ముందు ముందు చాలా ఉన్నాయని ప్రత్తిపాటి వివరించారు.

## డాక్టర్ కొల్లా రామారావుకు ఘననివాళి

చిలకలూరిపేట, జూన్ 28, ప్రభాత వార్త: పట్టణానికి చెందిన సీనియర్ వైద్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు డాక్టర్ కొల్లా రామారావు గురువారం రాత్రి మరణించారు. కాగా శుక్రవారం ఉదయం పట్టణంలోని సిఆర్ కాలనీలో ఉన్న వారి నివాసంలో డాక్టర్ కొల్లా రామారావు భౌతిక కాయాన్ని చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించి పూలమాల వేసి



నివాళులు అర్పించారు. పట్టణానికి చెందిన ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు, స్వచ్ఛంద సేవాసంస్థల ప్రతినిధులు, డాక్టర్ల బృందం, ఆర్యవైశ్య సంఘ నాయకులు, మెడికల్ అసోసియేషన్ నాయకులు పాల్గొని డాక్టర్ రామారావు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## నాగబైరు సుబ్బారావుకు 'ప్రత్తిపాటి' నివాళి

చిలకలూరిపేట,జూన్28,ప్రభాతవార్త: మండలంలోని నాగబైరువారిపాలెం గ్రామంలో ఉన్న ప్రముఖ కాకతీయ కళాపరిషత్ అధ్యక్షులు నాగబైరు సుబ్బారావు ఇటీవల మృతిచెందిన సంగతి విదితమే. కాగా ఆయన పెద్దకర్మను నాగబైరువారిపాలెం గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అదేవిదంగా ధనలక్ష్మీ గ్రూప్ సంస్థల డైరక్టర్ పేర్ని వీరనారాయణ, వివిధ కళాపరిషత్‌ల అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొని సుబ్బారావు చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## డాక్టర్ కొల్లా రామారావుకు పలువురు ఘననివాళి

చిలకలూరిపేట, జూన్ 28, ప్రభాత వార్త: పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ కొల్లా రామారావు గురువారం రాత్రి స్వర్గస్థులైనారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు మర్రిరాజశేఖర్ సిఆర్ కాలనీలో ఉన్న వారి నివాసానికి వెళ్లి డాక్టర్ రామారావు భౌతికకాయాన్ని



సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అదేవిధంగా తూర్పు దళితవాడకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు వి ఆనందరావు శుక్రవారం మరణించారు. వారి నివాసానికి మర్రి రాజశేఖర్ వెళ్లి ఆనందరావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మర్రి రాజశేఖర్‌తో పాటు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, సాతులూరి కోటి, సాతులూరి రాజు, పాటిబండ్ల నాగేశ్వరరావు, హిదయతుల్లా, కొప్పుల రత్నకుమార్, కొమ్మతోటి రాజేష్, ప్రత్తిపాటి విజయ్, ఎన్ శ్రీనివాసరావు, యం భాషా, వెంకయ్య, కళ్యాణ్‌లు పాల్గొని నివాళులు అర్పించారు.

## పసుమర్రు జగనన్న కాలనీ రైతుల వద్ద తీసుకున్న రూ 1.16 కోట్లను వెనక్కుతిరిగి ఇచ్చిన మాజీమంత్రి రజిని

### -ఎమ్మెల్యే ప్రత్తిపాటి, జిల్లా ఎస్పికి ఫిర్యాదు నేపథ్యంలో సమస్య పరిష్కారం

చిలకలూరిపేట,జూన్28,ప్రభాతవార్త: మండలంలోని పసుమర్రు గ్రామంలో జగనన్న కాలనీకోసం భూసేకరణలో బాగంగా రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఇవ్వాలి అంటే ఒకొక్క ఎకరానికి రూ 2.50లక్షలు అప్పుడు మంత్రిగా ఉన్న విడదల రజిని తన అనుచరుల చేత వసూలు చేయించిందని ఆ గ్రామానికి చెందిన రైతులు గడిపూడి దశరధరామయ్య, మున్సిపల్ కౌన్సిలర్ జాలాది సుబ్బారావులు తెలిపారు. గుదేవారిపాలెం సమీపంలో ఉన్న 200 ఎకరాలలో జగనన్న కాలనీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మంత్రి రజిని హయంలో 150 ఎకరాలు భూసేకరణ ఏర్పాటు చేశారు. ఇందులో 32మంది రైతుల నుంచి 50 ఎకరాలు భూసేకరణ చేశారు. అప్పట్లో ఎకరాకు రూ2.50 లక్షల చొప్పున తీసుకొని వారికి ప్రభుత్వం ఇవ్వవలసిన మొత్తాన్ని అందించారు. ఈ మొత్తాలను తన అనుచరులచేత బెదిరించి వసూలు చేశారు. రాష్ట్రంలో ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారటంతో అప్పటి మంత్రి చేసిన దురాగతాలను చిలకలూరిపేట శాసనసభ్యులుగా గెలిచిన ప్రత్తిపాటి పుల్లారావుకు ఆ రైతులు పిర్యాదుచేశారు. కాగా అదే పిర్యాదును జిల్లా ఎస్‌పికి కూడా రైతులతో కలసి దశరధరామయ్య, జాలాది సుబ్బారావులు పిర్యాదు చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీమంత్రి తన అనుచరులచేత రైతుల వద్ద తీసుకున్న 1.16 కోట్ల మొత్తాన్ని రైతులకు తిరిగి ఇచ్చేసింది. తమ డబ్బు తమకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సహకారంతో తిరిగి రావడంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా జాతీయ రహదారినుంచి గొర్రెల మండీమీదుగా పసుమర్రు గ్రామానికి వెళ్లే మార్గంలో వైసిపి ప్రభుత్వ హయంలో రజిని కుటుంబ సభ్యులు రోడ్డుకు అడ్డంగా గోడ కట్టి రాకపోకలు రాకుండా అడ్డుకున్నారు. దీనితో ఐదు సంవత్సరాల కాలంలో ఆ ప్రాంత వాసులు, పసుమర్రు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై ఎన్ని నిరసన కార్యక్రమాలు చేపట్టినా కట్టిన గోడను వారు తొలగించలేదు. కాగా ఇప్పుడు ప్రభుత్వం మారడంతో రోడ్డుకు అడ్డంగా కట్టిన గోడను రజిని కుటుంబ సభ్యులు తొలగించారు. ఆ మార్గానికి కావల్సిన కొంత భూమిని కూడా పసుమర్రు గ్రామ పంచాయితీకి దానంగా ఇస్తున్నట్లు లిఖిత పూర్వకంగా తెలియచేశారు. పసుమర్రు గ్రామ సమస్యలు నూతన కూటమి ప్రభుత్వం రాగానే పరిష్కారం అయినందుకు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ప్రత్తిపాటికి, యంపి లావు శ్రీకృష్ణదేవరాయలకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## సుభాని మేస్త్రిని పరామర్శించిన కాసు వెంకట కృష్ణారెడ్డి

చిలకలూరిపేట,జూన్28,ప్రభాతవార్త: పట్టణ ప్రముఖులు యంబిటి సుభాని మేస్త్రి ఇటీవల తన నివాసంలో జారిపడి ప్రమాదానికి గురిఅయ్యారు. అతను గుంటూరు కనుమూరి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి కాసు వెంకటకృష్ణారెడ్డి, కపిలవాయి ప్రసాద్, షేక్ కరిముల్లా, వంగా రాజారెడ్డి, వెన్నం రవీంద్రరెడ్డి, షేక్ ఫరీద్, నంద్యాల బుల్లెబ్బాయ్ తదితరులు శుక్రవారం గుంటూరు ఆసుపత్రిలో ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు.



## సిఐటియు కార్యాలయంలో జెవివి కరపత్రాల ఆవిష్కరణ

చిలకలూరిపేట,జూన్28,ప్రభాతవార్త: పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో జనవిజ్ఞానవేదిక సభ్యత్వ నమోదు కరపత్రాలను జెవివి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెవివి సీనియర్ నాయకులు ఎవి శివయ్య మాట్లాడుతూ చిలకలూరిపేట డివజన్ పరిధిలో 400మందిని సభ్యులుగా చేర్చుకునేందుకు ప్రణాళిక సిద్దం చేసినట్లు తెలిపారు. జులై 15వతేదీలోగా సభ్యత్వాలు పూర్తిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు డాక్టర్ పివి సుబ్బారావు, చుక్కా విన్సెంట్‌పాల్, పల్నాడుజిల్లా అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు, డివిజన్ నాయకులు ఉన్నవ రాజేష్, కె శ్రీనివాసరెడ్డి, ఆంజనేయరాజు పాల్గొన్నారు.

## 'నీట్' ప్రశ్నాపత్రాల లీకేజ్ అంశంపై ప్రధాని మౌనం వీడాలి'

చిలకలూరిపేట,జూన్28,ప్రభాతవార్త: లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌ను నిర్ణయించే నీట్ ప్రశ్నాపత్రాల లీకేజ్ విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి మౌనం వీడాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యం రాధాకృష్ణ డిమండ్ చేశారు. ఈ ప్రశ్నాపత్రాల లీకేజ్ విషయంలో బిజెపి కీలకమైన నాయకులకు, మంత్రులకు సంబంధం ఉన్నందు వల్లే ప్రధానమంత్రి మౌనం వహిస్తున్నారని విమర్శలు వస్తున్నప్పటికి ఖండించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ఈ విషయంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి పూర్తి భాధ్యత వహించి తన పదవికి రాజీనామ చేయాలని రాధాకృష్ణ డిమాండ్ చేశారు.



june29MN 7 PG - GNT.qxd:june29MN 7 PG - GNT.qxd 01/01/01 8:46 AM Page 1



## అన్న క్యాంటీన్ ప్రారంభం శుభపరిణామం: ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

మాచర్ల, జూన్ 28 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలో అన్న క్యాంటీన్ ప్రారంభం శుభపరిణామమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అన్న క్యాంటీన్ నిర్వహించడానికి కొంత సమయం ఉన్నప్పటికీ అప్పటి వరకు ఈ బాధ్యతను ఆర్యవైశ్యులు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అన్న క్యాంటీన్ నిర్వహణ బాధ్యతలు తీసుకున్న మారం ప్రసాద్, కజ్జం సైదయ్య, కంభంపాటి అనిల్, సూరె యలమంద, రామకృష్ణ, గుడిపాటి శేషు, వెంకటరమణలను అభినందించారు. పట్టణ ప్రముఖుల సహాయ సహకారాలతో పట్టణాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతతో ఆర్యవైశ్యులు ముందుకొచ్చారన్నారు. గత ప్రభుత్వంలా దోచుకోవడం మా బాధ్యత కాదని, నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుపోవడంలో భాగస్వాములమవుతామని అన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్న క్యాంటీన్ పునఃప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఆర్యవైశ్య నేతలు కొత్తమాసు శ్రీరామ్మూర్తి, కూనిశెట్టి తదితరులు పాల్గొన్నారు.



## యువత క్రీడల్లో నైపుణ్యం సాధించాలి :

యువత క్రీడల్లో నైపుణ్యం సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అన్వర్‌బాషా ఆధ్వర్యాన శుక్రవారం పట్టణంలోని బంగ్లా గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన జూలకంటి నాగిరెడ్డి మెమోరియల్ ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధృడత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి యువతలో ఉత్సాహాన్ని నింపారు. మొదటి బహుమతి రూ. 1,33,318, రెండో బహుమతి రూ. 93,318, మూడో బహుమతి రూ. 63,318, నాలుగో బహుమతి రూ. 33,318లు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, అక్కిరెడ్డి, నాగూర్‌బాషా, ఒర్సు క్రాంతికుమార్, రామాటాకీస్ జానీ, ఖాజాకుమార్, మదీన్, లాలా, వినోద్, శ్రీవత్సవ్, కరీం, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి



వెల్దుర్తి, జూన్ 28 ప్రభాతవార్తః మండలంలోని రచ్చమలపాడుకు చెందిన టీడీపీ నేత సూదుల మల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ మేరకు పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం వైద్యశాలకు చేరుకొని మల్లయ్యను పరామర్శించారు. మల్లయ్య ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## పరిసరాల పరిశుభ్రతను పాటించాలి: డీఎంహెచ్‌వో రవి

వెల్దుర్తి, జూన్ 28 ప్రభాతవార్తః ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రతను పాటించాలని డీఎంహెచ్‌వో రవి సూచించారు. మండలంలోని శిరిగిరిపాడు పీహెచ్‌సీ పరిధిలోని సేవా నాయక్ తండాలో



శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దోమ తెరలను వాడాలన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే హనుమాపురంలో జరుగుతున్న ఫిక్స్‌డే ప్రోగ్రాంను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారిణి థెరిస్సా పాల్గొన్నారు.

## 'సీఆర్టీ పోస్టులను కలపకుండా రెగ్యులైజ్ చేయాలి'



వెల్దుర్తి, జూన్ 28 ప్రభాతవార్తః డీఎస్సీలో సీఆర్టీ పోస్టులను కలపకుండా రెగ్యులైజ్ చేసేలా చూడాలని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ టీచర్స్ రాష్ట్ర యూనియన్ సెక్రటరీ గిరిజారాణి, పుణ్యవతిలు మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డిని కోరారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి నివాసంలో ఆయన్ను కలిసి వినతిపత్రం అందించారు. కాంట్రాక్ట్ టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

## ఏపీహెచ్ఎంఎస్ఏ గురజాల అధ్యక్షునిగా లక్ష్మీనారాయణ

గురజాల, జూన్ 28 ప్రభాతవార్తః ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్ (ఏపీహెచ్ఎంఎస్ఏ) గురజాల తాలూకా యూనిట్ అధ్యక్షునిగా లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు. శుక్రవారం పట్టణంలోని ఎన్జీవోహోంలో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. కార్యదర్శిగా జె శ్రీనివాసరావు, కోశాధికారిగా ఇ శ్రీనివాసరావు, మహిళా కార్యదర్శిగా రాజమ్మ, సభ్యులుగా మణి, ప్రసన్న, సుజాతలు ఎన్నికయ్యారు. ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు నాగార్జున, కోశాధికారి వెంకటప్పయ్య, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సత్యకుమార్‌ను కలిసిన డాక్టర్ శ్రీనివాసరావు



గురజాల, జూన్ 28 ప్రభాతవార్తః రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబసంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను శుక్రవారం గురజాలకు చెందిన టీడీపీ సీనియర్ నేత, ప్రముఖ వైద్యుడు చల్లగుండ్ల శ్రీనివాసరావు కలిశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేబినేట్‌లో స్థానం పొందడంపై మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

## పింఛన్ పెంపుతో లబ్దిదారుల హర్షం

రెంటచింతల, జూన్ 28 ప్రభాతవార్తః తమ పార్టీ అధికారంలోకి వస్తే సామాజిక పింఛను రూ. 4 వేలు, దివ్యాంగ పింఛన్‌ను రూ. 6 వేలకు పెంచడమే కాకుండా పింఛన్ ఏప్రిల్, మే, జూన్ నెలలకు కలిపి జూలై నెలలో అందిస్తామని కూటమి హామీనిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జూలై 1న రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్‌దారులకు పెద్ద మొత్తంలో నగదు అందుకోబోతున్నారు. మండల వ్యాప్తంగా 7129 మంది పింఛన్‌దారులున్నారు. సుమారు రూ. 5 కోట్లపైనే ప్రభుత్వం నిధులు విడుదల చేయనుంది. సచివాలయ సిబ్బంది ఆధ్వర్యాన ఇంటింటికి పింఛన్ అందుతుందని అధికారులు పేర్కొన్నారు. పింఛన్ పెంపుదల నేపథ్యంలో లబ్దిదారుల అభిప్రాయాలను సేకరించడం జరిగింది. ఇందులో భాగంగా పెన్షనర్లు పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అడుగులు వేయడం శుభపరిణామమన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పుస్తకాల పంపిణీ



పెదకూరపాడు, జూన్ 28 ప్రభాతవార్త : జిల్లా పరిషత్ పెదకూరపాడు హైస్కూల్‌లో శుక్రవారం పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆర్‌జెడి లింగేశ్వరరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పని చేయాలన్నారు. పాఠశాల విద్యార్థులకు బూట్లు, పుస్తకాలు, కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయణ, హెచ్ఎం కె.వి.రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిడిపితోనే బిసిల అభివృద్ధి : టిడిపి రాష్ట్ర నాయకులు



పెదకూరపాడు, జూన్ 28 ప్రభాతవార్త : టిడిపితోనే బిసిల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని టిడిపి బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. శుక్రవారం బిసి విభాగం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ బిసిలకు తెలుగుదేశంతో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. టిడిపి ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందుతాయన్నారు. వివిధ సామాజిక వర్గాలకు న్యాయం చేసే దిశగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని మద్దిరాల గంగాధర్ అన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు 'పల్లా'ను అభినందించిన 'వేగేశన'



బాపట్ల,జూన్28,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు యాదవ్‌కు బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ శుక్రవారం పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.మంగళగిరిలో ని తెలుగుదేశం కేంద్ర పార్టీ కార్యాలయం ఎన్టీ ఆర్ భవన్‌లో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు యాదవ్ బాధ్యతు స్వీకరించారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు యాద్‌ను బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం,వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందించి శుభాకాంక్షలు తెలియజేసారు.

## జీవితం ప్రజా సేవకు అంకితం: ఆర్మీ విజయ్

బాపట్ల,జూన్28,ప్రభాతవార్త: నాయుకులను ఎవ్వరూ తయారు చేయ్యరు.నాయకుడు అనేవాడు ప్రజల నుంచే పుట్టుకువస్తాడు,ఆతను చేసే కార్యక్రమాలు,సేవ,సహాయం,నిత్యం ప్రజలతో మమేకమయి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ,తన వంతు గా సేవ కార్యక్రమాలను నిర్వహించిన వాడే నాయకుడవుతాడు,అ కోవకు చెందిన వాడే పట్టణంలో ని కాటి విజయ్ అందరూ అతనిని



ముద్దుగా ఆర్మీ విజయ్ అని పిలుచుకుంటారు. సామన్య కుటుంబంనుంచి వచ్చిన విజయ్ చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ నేడు కొన్ని వ్యాపార సంస్థలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాది కల్పిస్తూ ప్రజలకు ఏ విదమైన కష్టం వచ్చినా నేనున్నానంటూ అపన్న హాస్తం అందిస్తున్న నిరంతర ప్రజా సేవకుడు ఆర్మీ విజయ్.,సమాజంలో ఉన్న అవసరాలను వెలికితీసి పరిష్కార మార్గాలను అన్వేషించి సమాజం పై సానుకూల ప్రభావం చూపే సాధానాలను ప్రజలకు అందుబాటులో కి తీసుకువచ్చి అవసరాలను తీరుస్తూ యువతకు మార్గదర్శకుడై ముందుకు నడుస్తున్న యువ నాయకుడు ఆర్మీ విజయ్.బాపట్ల నియోజకవర్గంలో ఆర్మీ విజయ్ అంటే సుమారుగా తెలియనివారు ఉండరు అంటే అతిశయోక్తికాదనే చెప్పాలి,ఇప్పటి వరకు పరోక్షంగా సేవ,సహాయాన్ని అందిస్తున్న ఆర్మీ విజయ్‌ను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని అభిమానులు,యువత కోరుకుంటున్నారు.అయితే నేను రాజకీయాల్లో కి రావడం కంటే నిరంతరం ప్రజా సేవ చేయడమే నాకు సంతృప్తి అని యువ నాయకుడు చెప్పడం అతని సేవా దృక్పదానికి నిదర్శనమే అని చెప్పాలి.అభిమానుల కోరిక మేరకు రానున్న రోజుల్లో ప్రత్యక్షరాజకీయాల్లో కి వచ్చి మరింత సేవ చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అందులో భాగంగా ఇటివల బాపట్ల నియోజకవ్గంలో అత్యదిక మెజార్టీతో గెలుపొంది.బాపట్ల చరిత్రను తిరగరాసిన టిడిపి శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మను ఆయన మార్కెట్ యార్డులో మార్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి తన అభిమానాన్ని చాటుకున్నారు.

## రహదారులపై ఆవులను విడిచిపెడితే కఠిన చర్యలు



బాపట్ల,జూన్28,ప్రభాతవార్త:బాపట్ల పట్టణంలోని రహదారులపై ఆవులను వదిలితే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్ తెలిపారు.స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రోడ్లపై ఆవులు తిరగటం వలన వాహన దారులకు తీవ్ర ఇబ్బంది కల్గుతుందన్నారు. ముందుగా పారిశుధ్య సిబ్బంది ద్వారా ఆవుల యజమానులకు నోటీసులు అందించడం జరుగుతుందన్నారు. ఆవుల యజమానుల స్పందించి తమ ఆవులను రోడ్లపై తిరగకుండా కట్టడి చేసుకోవాలన్నారు. యజమానులు స్పందించన పక్షంలో ఆవులను గోశాలకు తరలిస్తామన్నారు.

## ఈవిఎం గోదాముకు నిరంతర భద్రత ఉండాలి



బాపట్ల,జూన్28,ప్రభాతవార్త: ఈవీఎం గోదాముకు నిరంతర భద్రత ఉండాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ అధికారులకు సూచించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ని ఈవిఎం గోడౌన్‌లను ఆయన శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ నిభందన మేరకు త్రైమాసిక సాధారణ పరిశీలనలో భాగంగా ఈవిఎం గోదాములను పరిశీలించడం జరగిందన్నారు. గోదాములలోని ఈవిఎం యంత్రాలను,భద్రపర్చినగోదాము,సీసీ కెమెరాల పనితీరును ఆయన పరిశీలించారు. జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,ఈవీఎం గోదాము ఇన్‌చార్జ్ ఎం.విసుధాకర్‌బాబు,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బి సిఐ మల్లిఖార్జునరావుకు ఎస్పీ అభినందన



బాపట్ల,జూన్28,ప్రభాతవార్త: చదువుకునే విద్యార్థినికి మాయ మాటలు చెప్పి అమెను వశపర్చుకుని, అత్యాచారం చేసి వీడియోలు చిత్రీకరించి బెదిరించిన కేసులో నిందితుడికి శిక్ష పడడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఎస్‌బి సిఐ మల్లికార్జునరావును శుక్రవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రత్యేకంగా అభినందించారు.బాపట్ల జిల్లా ప్రధాన పోలీస్ కార్యాలయంలో ఎస్‌బి సిఐగా విదులునిర్వహిస్తున్న మల్లికార్జునరావు 2020లో గుంటూరుజిల్లా తాడేపల్లి పోలీస్‌స్టేషన్ సిఐగావిధులు నిర్వహించారు. అ సమయంలో విజయవాడలో బీఎస్సీ కంప్యూటర్స్ చదువుతూ తాడేపల్లి ముగ్గురోడ్డులో నివాసముండే విద్యార్థినిని వారి ఇంటికి సమీపంలో నివాసముండే తాతపూడిఅనిలన కుమార్ మాయమాటలు చెప్పి అమెను వశపర్చుకున్నాడు. వశపర్చుకుని అత్యాచారానికి పాల్పడి వీడియోలను చిత్రీకరించి అ పై బ్లాక్ మెయిల్‌కు పాల్పడి బెదిరించి అమె పై అత్యాచారం చేశాడు.ఈ మేరకు బాదితురాలు తన తల్లితో కలిసి తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయడం జరిగింది.అక్కడ సిఐగా విదులు నిర్వహిస్తున్న మల్లికార్జునరావు కేసు నమోదు చేసుకుని సమగ్రంగా దర్యాప్తు చేసి సాక్షులు చెప్పిన వాంగ్మూలం అధారంగా నిందితుడు నేరం చేసినట్లు నిరూపించి ఆరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసులో నిందితుడిపై మోపబడిన నేరాన్నిప్రాసిక్యూషన్ తగిన సాక్షాలతో నిరూపించడంతో గుంటూరు ఐదో అదనపు జిల్లా కోర్టు జడ్జీ నీలిమ నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష,రూ.53వేల జరిమానా విదిస్తూ తీర్పునిచ్చింది.ఈ మేరకు కేసును అ న్ని కోణాలలో వేగవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడటంలో క్రీయాశీలికంగా వ్యవహరించిన మల్లికార్జునరావును ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## 'విద్యార్థులు కష్టపడి ఉన్నతశిఖరాలు అధిరోహించాలి'



కర్లపాలెం,జూన్28,ప్రభాతవార్త: విద్యార్థులు కష్టపడి చదువుకునిసమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండల కేంద్రంలోని ఎంవి రాజుపాలెం ఉర్దూ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న నోటుపుస్తకాలు,దుస్తులు,బూట్లును ఎమ్మెల్యే పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలన్నారు. విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను ఎంచుకుని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ ద్వారా ప్రతి శుక్రవారం సేవలు



కర్లపాలెం,జూన్28,ప్రభాతవార్త: అబ్దుల్ కళాం ఫౌండేషన్ ద్వారా ప్రతి శుక్రవారం సేవలు అందించడం జరుగుతుందని ఫౌండేషన్ కర్లపాలెం అధ్యక్షులు గ్రామ ఉప సర్పంచ్ పఠానన అహ్మద్ భాష తెలిపారు. కర్లపాలెం అబ్దుల్ కలాంఫౌండేషనన అద్వర్యంలో ఎంవిరాజుపాలెంలో నిరుపేద మహిళకు10కేజిల బియ్యం పంపిణి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంఅ ఆయన మట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం,నిత్యావసరసరుకులు,దుప్పట్లు,అనారోగ్యంతో ఉన్నవారికి ఆర్థిక చేయూత అందింస్తామన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ హీబీబ్,షేక్ జిలాని,షేక్ బహుదూర్ బాష, షేక్ ఇబ్రహీం,ఉప్పలపాటి వెంకటేశ్వర్లు,తద్ధితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ వీసికి ఎన్‌సీసీ విభాగంలో కల్నల్ ర్యాంక్



పొన్నూరు, జూన్ 28,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్ స యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్‌కు ఎన్‌సీసీ విబాగంలో గౌరవ కల్నల్ ర్యాంక్‌ను అందిస్తున్నట్లు న్యూఢిల్లీలోని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ శుక్రవారం ప్రకటించింది. ఇందుకు సంబంధించిన సర్టిఫికెట్‌ను, గెజిట్ నోటిఫికేషన్‌ను త్వరలోనే ఆయనకు అందజేస్తామని వెల్లడించింది. విజ్ఞాన్స్ యూనివర్సిటీ అకడమిక్ ఫ్రేమ్‌వర్క్‌లో ఎన్‌సీసీని ఏకీకృతం చేయడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచి విద్యార్థుల్లో క్రమశిక్షణ, స్నేహభావం, నిబద్ధత, సమగ్ర అభివృద్ధికై చేస్తున్నటువంటి కృషికి గాను ఎన్‌సీసీ విభాగంలో గౌరవ కల్నల్ ర్యాంక్‌ను అందిస్తున్నామని వెల్లడించింది.ర్యాంక్ సాధించిన వీసి నాగభూషణంను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నదాతకు లబ్ది చేకూర్చడమే టిడిపి ధ్యేయం: బొర్రు



పొన్నూరు, జూన్ 28,ప్రభాతవార్త: అన్నదాతలకు లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తోందని గుంటూరు పార్లమెంట్ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు అన్నారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు వరి విత్తనాలను అందజేశారు. రైతులకు అవసరమైన పురుగుమందులు, ఎరువులు తదితరాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందజేస్తామన్నారు. రైతులు పండించిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో పరిశీలన జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ధ్యేయం: బండ్లమూడి



పొన్నూరు, జూన్ 28,ప్రభాతవార్త: రైతు సంక్షేమమే ధ్యేయంగా ఏపిలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు అన్నారు. మండల పరిధిలోని మన్నవ గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేశారు.బండ్లమూడి మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుంచి రైతుల పక్షాన నిలబడిన ఘనత నాటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు, ఆ తర్వాత ముఖ్యమంత్రిగా చేసిన నారా చంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎపి లాసెట్‌లో పొన్నూరు విద్యార్థినికి 88వ ర్యాంకు



పొన్నూరు, జూన్ 28,ప్రభాతవార్త: కృషి, పట్టుదల, ఇష్టంతో శ్రమిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని కల్లేపల్లి సాయి శ్రీ ప్రణయ నిరూపించిందని ఎన్ఎన్‌టి స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు అన్నారు. తమ పాఠశాలలో పదోతరగతి వరకు విద్యనభ్యసించిన ప్రణయ న్యాయవాద వృత్తిపై మమకారంతో లా కోర్సులో చేరేందుకు రెండు తెలుగు రాష్ట్రాల్లో లాసెట్ పరీక్ష వ్రాసిందన్నారు. తెలంగాణా లాసెట్‌లో 152వ ర్యాంక్ సాధించగా ఆంధ్రప్రదేశ్ లాసెట్‌లో ఏకంగా 88వ ర్యాంకు సాధించి సత్తా చాటిందన్నారు. ప్రణయ తండ్రి కల్లేపల్లి పవన్‌కుమార్ సచివాలయంలో శానిటరీ సెక్రటరీగా పనిచేస్తుండగా, తల్లి ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తూ పిల్లల ఆకాంక్షలకు అనుగుణంగా చదిస్తున్నారన్నారు.

## ప్రతి పాఠశాల ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలి

పొన్నూరు, జూన్ 28,ప్రభాతవార్త: మండల, పట్టణ పరిధిలోని అన్ని మేనేజిమెంట్ పాఠశాలలు ప్రభుత్వ లక్ష్యాలను చేరుకొనే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల విద్యాశాఖాధికారి ఎవిహెచ్ ప్రసాద్(పూర్తి అదనపు బాధ్యతలు) ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి పాఠశాల వార్షిక ప్రణాళికలను సిద్ధం చేసుకొని, తద్వారా లక్ష్యాలను చేరుకునేందుకు ముందుకు సాగాలన్నారు.

## పి.వి.నరసింహారావుకు ఘన నివాళి

తెనాలి, జూన్ 28, ప్రభాతవార్త : దేశ ప్రధానిగా వరించిన పదవులకు వన్నె తెచ్చిన మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు అని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం మాజీ ప్రదాని పి.వి.నరసింహారావు 103వ జయంతిని పురస్కరించుకుని స్థానిక బోసురోడ్డులోని సాయిబాబా గుడి సెంటర్‌లో పి.వి.నరసింహారావు విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ పి.వి.నరసింహారావు భారతదేశానికి అందించిన సేవలకు భారత ప్రభుత్వం భారతరత్న ప్రకటించినా ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకుడేనన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నూరు నాగసూర్యశశిధర్, ఎస్సీ సెల్ నాయకులు దారా రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 30న అంబేద్కర్ మనుమడు కొల్లిపరకు రాక

తెనాలి, జూన్ 28, ప్రభాతవార్త : బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రచన ద్వారా ప్రపంచ దేశాలు ఆయన ఖ్యాతిని గుర్తించాయని ప్రస్తుతం భారతదేశంలోని అనేక గ్రామాల్లో బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు ప్రాధాన్యత పెరుగుతుందని ఎంద్రపాటి అశోక్‌కుమార్ అన్నారు. శుక్రవారం తెనాలి ప్రజా సంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఈనెల 30న



సాయంత్రం 5గంటలకు కొల్లిపర మండలంలోని పాత బొమ్మువానిపాలెం గ్రామంలో బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విగ్రహావిష్కరణకు అంబేద్కర్ మనుమడు భీమ్‌రావు, యశ్వంత్‌రావు, అంబేద్కర్ ముఖ్య అతిధిగ హాజరు కానున్నట్లు తెలిపారు. విగ్రహావిష్కరణ క్రమంలో దావులూరు అడ్డ రోడ్డు నుండి సభా ప్రాంగణం వరకు బారీ ర్యాలీ ఉంటుందన్నారు. నాగార్జున కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ కారుమంచి రవికుమార్ జాలాది మోజేష్, పిల్లి జయపాల్, తూమాటి అంబేద్కర్, దాసరి చినచంటిబాబు, నరసింహారావు, తదితరులు పాల్గొని గోడ పత్రికను ఆవిష్కరించారు.

## గృహనిర్మాణాన్ని అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

తెనాలి,జూన్ 28, ప్రభాతవార్త : మండలంలోని కొలకలూరు గ్రామంలో గత 50 సంవత్సరాలుగా నివాసముంటున్న గాజుల శ్రీనివాస్ తనకున్న ఐదు సెంట్ల స్థలంలో నూతన గృహనిర్మాణం చేపట్టేందుకు ఉన్న పూరిల్లును తొలగించాడు. గత మూడు నెలల క్రితం ఈ ఉదంతం జరిగింది. అప్పటి నుండి అదే ప్రాంతానికి చెందిన అప్పటి అధికార పార్టీకి చెందిన వారు గృహనిర్మాణానికి అడ్డుపడుతూ శ్రీనివాస్ ఇంటికి వెళ్ళే దారిలో గ్రావెల్ పోయించారు. ఈ విషయంపై పంచాయితీ అధికారులకు ఫిర్యాదు చేసిన, మండల అధికారులకు ఫిర్యాదు చేసినా తగు న్యాయం జరగలేదని శ్రీనివాస్ వాపోతున్నాడు. తాజాగా ఇటీవల సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇదే విషయంపై ఫిర్యాదు చేశాడు. అయినప్పటికీ ఇంత వరకు చర్యలు తీసుకోకపోవడంతో శ్రీనివాసులు మీడియాను ఆశ్రయించారు. కాగా కొలకలూరు గ్రామంలో ఉంటూ ప్రతిరోజు తెనాలి వచ్చి ఒక సినిమా ధియేటర్‌లో ఆపరేటర్‌గా పని చేసే శ్రీనివాసు తనకు జరిగిన నష్టాని న మీడియాకు వివరించారు. తక్షణమే తన ఇంటికి వెళ్ళే దారిలో అక్రమంగా గుట్ట పోసిన గ్రావెల్‌ను తొలగించి తన ఇంటి నిర్మాణానికి సహకరించాలని కోరుతున్నారు.

## ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ: ఎమ్డీఒ

కొల్లిపర,జూన్ 28 ప్రభాతవార్త: ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జూలై 1 వ తేదీన పెంచిన పెన్షన్



రూ.4 వేలతో పాటు ఏప్రిల్,మే,జూన్ నెలల వరకు ఉన్న రూ.3 వేలు బకాయిలను కలిపి మొత్తం రూ.7 వేలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీఓ విష్ణుప్రసాద్ స్పష్టం చేసారు. శుక్రవార ం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ,వార్డు, సచివాలయం ఉద్యోగులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.మండలంలోని 15 సచివాలయలకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేయటం జరిగిందని వారి పర్యవేక్షణలో పెన్షన్‌లను ఉదయం 6 గంటల నుండి పంపిణీ చేయటం జరుగుతుందన్నారు.పెన్షన్‌దారులందరూ ఇంటి వద్దనే ఉండాలని ఎవరూ కూడా సచివాలయాలకు,బ్యాంకుల వద్దకు వెళ్ళనవసరం లేదన్నారు.

## తుమ్మకోటలో ఘనంగా ముత్యాలమ్మ వేడుకలు

రెంటచింతల, జూన్ 28 ప్రభాతవార్తః చల్లని తల్లి.. అమ్మలగన్న అమ్మ శ్రీఇంద్రవెల్లి ముత్యాలమ్మకు పూజలు చేసేందుకు ఊరువాడా తరలివచ్చింది. మండలంలోని తుమ్మకోటలో శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో లయబద్ధమైన పదనర్తనలతో బోనాలు సందడిగా మారాయి. గ్రామంలో కొలువైన గ్రామదేవత శ్రీఇంద్రవెల్లి ముత్యాలమ్మ జాతర ఉత్సవం గత ఆరు రోజులుగా నిర్వహిస్తుండడంతో ఊరంతా సందడిగా నెలకొంది. అమ్మవారు ఈ ప్రాంత వాసులకు కోరిన కోర్కెలు తీర్చే ఆరాధ్య దేవతగా భక్తుల పాలిట కొంగు బంగారంగా నిలిచి తరతరాలుగా ఇంటి ఇలవేల్పుగా కొలువైంది. ప్రతి



మూడేళ్లకోసారి నిర్వహించే ఈ తల్లి జాతర మహోత్సవాన్ని పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. అమ్మవారి ఆశీస్సుల కోసం బోనాలతో తరలివచ్చే వారే కన్పిస్తారు. భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు మహిళలు బారులు తీరారు. శక్తి స్వరూపిణిని శక్తి కొద్ది పూజించి నైవేద్యం నివేదన చేశారు. పూలదండల నడుమ దగదగా మెరిసిపోతూ దేదిప్యమానంగా వెలిగిపోతున్న అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.

## 2న మండల పరిషత్ సమావేశం

రెంటచింతల, జూన్ 28 ప్రభాతవార్తః వచ్చే నెల 2న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శంకరరావు తెలిపారు. మండల పరిధిలోని జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

## 'నర్సరీలకు అనుమతులు తప్పనిసరి'

రెంటచింతల, జూన్ 28 ప్రభాతవార్తః మండలంలోని వివిధ గ్రామాల పరిధిలో కొత్తగా మిరపనారు పెంచే షెడ్ నెట్ నర్సరీలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఉద్యానవన శాఖాధికారి మోహన్ తెలిపారు. నర్సరీ యాక్ట్ ప్రకారం ప్రతి షెడ్‌నెట్ నర్సరీ యజమాని తప్పనిసరిగా ఉద్యానవన శాఖ ద్వారా రిజిస్టర్ చేయించుకొని లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నర్సరీ యజమానులు విత్తనాలు ధృవీకరించిన డీలర్ల వద్దే కొనాలని, అలాగే రైతులు తెచ్చిన విత్తనాలు ద్వారా నారు పెంచినట్లయితే రైతుల వద్ద నుంచి రశీదులను సేకరించి భద్రపరుచుకోవాలని, తనిఖీ అధికారి కోరినప్పుడు రశీదు చూపాలని తెలిపారు. నర్సరీకి సంబంధించిన అన్ని రిజిష్టర్లులో నారు పెంపకం వివరాలు పొందుపరచాలన్నారు. నాణ్యమైన నారు పెంపునకు అన్ని సస్యరక్షణ పద్ధతులు పాటించాలని, రసాయనిక పురుగు మందులు మాత్రమే వాడాలని, బయో ఉత్పత్తులను నారు పెంపకంలో వాడరాదని తెలిపారు.

## రుచి, శుచిగా ఆహారపదార్థాలను వడ్డించాలి



పొన్నూరు, జూన్ 28,ప్రభాతవార్త: విద్యార్థులకు ఆహారపదార్థాలను రుచి, శుచిగా తయారుచేసి వడ్డించాలని మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. పట్టణంలోని శ్రీ శెట్టి కోటయ్య మెమోరియల్ పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న మెను ప్రకారం ఆహారపదార్థాలను పిల్లలకు అందించాలన్నారు. ఉపాధ్యాయులు కూడా ఆహార పదార్థాలను రుచి చూసి నాణ్యతను పరిశీలించాలన్నారు. శ్రీనివాసరెడ్డి కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఎంఈఓ వెంట సిఆర్పీ దేవరపల్లి దాసు తదితరులున్నారు.

# ‘దీక్ష’ మూవీ షూటింగ్ పూర్తి..



ఆర్.కె.ఫిలింస్, స్నిగ్ధ క్రియేషన్స్ బ్యానర్స్‌పై ప్రముఖ దర్శక, నిర్మాత, తెలంగాణ ఫిలిమ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం ‘దీక్ష’. పినిశెట్టి అశోక్ కుమార్, మదాడి కృష్ణా రెడ్డి నిర్మాతలు. కిరణ్‌కుమార్, అలేఖ్యరెడ్డి జంటలుగా నటిస్తున్నారు. ఇటీవల తెలంగాణ ఫిలిం ఛాంబర్‌లో చిత్ర ప్రోగ్రెస్‌ను తెలిపే కార్యక్రమంలో ఆర్‌కె గౌడ్, కిరణ్, నటి తులసి, రైటర్ రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌కె.గౌడ్ మాట్లాడుతూ – ‘దీక్ష’ సినిమా షూటింగ్ పూర్తయింది. డబ్బింగ్ జరుగుతోంది. ‘దీక్ష’ ఉంటే ఏదైనా సాధించగలం అనే పాయింట్‌తో మూవీని తెరకెక్కించాం. ఈ మూవీలో హీరో కిరణ్ చేసిన స్టంట్స్, భీముడు, ఆంజనేయుడు వంటి గెటప్స్‌లో ఆకట్టుకునే సీన్స్ హైలైట్ అవుతాయి. ఈ సినిమాలో నలుగురు హీరోయిన్స్‌ను పరిచయం చేస్తున్నాం. ‘దీక్ష’ సినిమా పూర్తిచేసి త్వరలోనే మీ ముందుకు తీసుకొస్తాం. మూవీ పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నాం. అలాగే ‘మహిళా కబడ్డీ’ అనే మరో చిత్రాన్ని 18 భాషల్లో తెరకెక్కించబోతున్నాం. కబడ్డీ ఆడగల యంగ్ హీరోయిన్స్ ఎవరైనా ఇంట్రెస్ట్ వుంటే మమ్మల్ని సంప్రదించండి. మహిళా కబడ్డీలో నటించే హీరోయిన్స్‌కు నేషనల్ కబడ్డీ జట్టు కోచ్‌తో శిక్షణ ఇప్పిస్తాం అన్నారు. యంగ్ డైరెక్టర్ లా చాలా అప్డేటెడ్‌గా, ప్లానింగ్‌తో ‘దీక్ష’ మూవీ రూపొందిస్తున్నారు. గతంలో నేను తెలుగులో పది, తమిళం రెండు సినిమాలు హీరోగా చేశాను. ఈ సినిమాతో నాకు మంచి పేరుతో పాటు అవార్డు వస్తాయిని ఆశిస్తున్నాను. మూవీ షూటింగ్ కంప్లీట్ అయ్యింది. రియలిస్టిక్‌గా ఒక భారీ ఫైట్‌స్వీక్వెన్స్ చేశాం. స్టంట్ మాస్టర్ రవికుమార్ చాలా బాగా అఫైట్ చేయించారు. ఒక నిమిషం పాటు ఉండే డైలాగ్ ఒకటి. ఆ డైలాగ్‌కు మంచి రెస్పాన్స్ వస్తుంది. నా లాంటి యంగ్ హీరోలకు అవకాశాలు ఇస్తున్న ఆర్‌కే గౌడ్‌కి థ్యాంక్స్, అలాగే మా ప్రొడ్యూసర్స్‌కు థ్యాంక్స్. మహిళా కబడ్డీ సినిమాను ఆర్‌కే గౌడ్ 18 భాషల్లో రూపొందిస్తున్నారు. ఆ మూవీ కూడా బాగా రావాలని కోరుకుంటున్నానని అన్నారు.

రైటర్ రాంప్రసాద్ మాట్లాడుతూ, గతంలో ఎన్‌టిఆర్ నటించిన ‘దీక్ష’ టైటిల్ ఈ చిత్రానికి కరెక్టుగా యాప్ట్ అవుతుంది. కృషి ఉంటే మనుషులు.. రుషులవుతారు మహా పురుషులవు తారు. ‘దీక్ష’తో ఏదైనా సాధ్యమే అన్నదే ఈ కథ అన్నారు. నటి తులసి మాట్లాడుతూ–ఈ సినిమాలో హీరో కిరణ్, హీరోయిన్ అలేఖ్య రెడ్డితో పాటు మరో లీడ్ రోల్‌లో నేను నటించాను. నాకు మంచి డైలాగ్స్ ఉంటాయి. కథ కూడా ఆకట్టుకు నేలా ఉంటుంది. అన్నారు.

## బాలయ్య 109వ సినిమా

నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా బాలీవుడ్ స్టార్ నటులు ఊర్వశి రౌటేలా అలాగే బాబీ డియోల్‌లు ముఖ్యపాత్రల్లో దర్శకుడు బాబీ సాలిడ్ యాక్షన్ చిత్రం కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం బాలయ్య కెరీర్‌లో 109వ సినిమాగా తెరకెక్కిస్తుండగా చాలా కాలం గ్యాప్ తర్వాత మళ్లీ షూటింగ్‌ని అయితే ఆరంభించారు. ఇక ఇపుడు షూటింగ్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతుండగా గత కొన్ని రోజుల నుంచి ఈ సినిమా టైటిల్ విషయంలో ఒక బజ్ వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి మొదటగా వీర మాస్ అనే టైటిల్‌ని ఫిక్స్ చేసారంటూ కొన్ని రూమర్స్ వచ్చాయి. అయితే ఇది కాకుండా ఇప్పుడు మరిన్ని వైరల్‌గా మారాయి. టీజర్ గ్లింప్స్‌లో చెప్పినట్టుగా అసురుడు తరహాలో ఒక టైటిల్ పెట్టే ఛాన్స్ ఉందని



లేటెస్ట్ వినికిడి కాగా దీనితో పాటు డెమోన్ అనే టైటిల్ కూడా బాగుంటుందని అభిమానులు అనుకుంటున్నారు. మొత్తానికి అయితే బాబీ ఏ టైటిల్‌ని ఫిక్స్ చేశారు అనేది ఇంకొంత కాలం ఆగి చూడాలి.

## అర్జునుడి పాత్రలో ఆకట్టుకుంటున్న విజయ్ దేవరకొండ

రెబల్ స్టార్ కల్కి సినిమా ప్రేక్షకుల ముందు కొచ్చి రికార్డ్ స్థాయిలో ఓపెనింగ్స్ అందుకుంది. వైజయంతి మూవీస్‌లో దర్శకుడు నాగ్ అశ్విన్



ఫ్యూచరిస్టిక్ ఇండియన్ సినిమాగా కల్కిని రూపొందించాడు. ఈ సినిమాలో అనేక గెస్ట్ రోల్స్ ఉన్నాయి. వాటిలో హైలైట్ అవుతోంది విజయ్ దేవరకొండ నటించిన అర్జునుడి పాత్ర. ఈ క్యారెక్టర్‌లో విజయ్ పర్ఫెక్ట్‌గా సరిపోయారు.
అర్జునుడు కురుక్షేత్ర యుద్ధ సందర్భంలో చూపించే బలమైన ఎమోషన్స్ తన నటనతో పలికించారు. విజయ్ దేవరకొండ. నిడివి తక్కువే అయినా అర్జునుడిగా విజయ్ మేకోవర్, చెప్పిన పవర్‌ఫుల్ డైలాగ్స్ కల్కిలో ఒక హైలైట్‌గా నిలుస్తున్నాయి. విజయ్ క్యారెక్టర్ స్క్రీన్ మీదకు వచ్చినప్పుడు ప్రేక్షకుల నుంచి హ్యూజ్ అప్లాజ్ వస్తోంది. విజయ్‌ను మైథాలజీ పాత్రల్లో చూసే అవకాశం అరుదు కాబట్టి కల్కి సినిమా ఆయన కెరీర్‌లోనూ ఓ స్పెషల్ మూవీ అనుకోవచ్చు.

## ‘డియర్ నాన్న’ ఆహాలో స్ట్రీమింగ్

యంగ్ ట్యాలెంటెడ్ చైతన్యరావు, యష్ణ చౌదరి లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం ‘డియర్ నాన్న’. సూర్యకుమార్ భగవన్ దాస్, సంధ్య జనక్, శశాంక్, మధునందన్, సుప్రజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. అంజి సలాది దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రాకేష్ మహంకాళి నిర్మించారు. ఫాదర్ డే స్పెషల్‌గా ఈ చిత్రం జూన్ 14న నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఇప్పటికే విడుదలైన డియర్ నాన్న ట్రైలర్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. కరోనా బ్యాక్ డ్రాప్, ఫాదర్ ఎమోషన్, చైతన్య రావ్, సూర్య కుమార్ భగవాన్ దాస్ మధ్య వచ్చే ఎమోషనల్ సీన్స్ చాలా క్యూరియాసిటీని పెంచాయి. ప్రొడక్షన్ వాల్యూస్, కంటెంట్ యూనిక్‌గా వున్నాయి. ఫ్యామిలీ ఎమోషన్స్, ముఖ్యంగా ఫాదర్ అండ్ సన్ మధ్య వచ్చే సీన్స్ మనసుని హత్తుకున్నాయి. ఫాదర్స్‌డేకి డియర్ నాన్న పర్ఫెక్ట్ ట్రీట్. ఈ చిత్రంలో సివిఎల్ నరసింహ, ఆదిత్య వరుణ్, వినీల్ ఇతర కీలకపాత్రలు పోషిస్తున్నారు. అనిత్‌కుమార్ మాధాడి డివోపిగా పని చేస్తున్న ఈ చిత్రానికి గిఫ్టన్ ఎలియాస్ మ్యూజిక్ డైరెక్టర్. శ్రవణ్ కటికనేని ఎడిటర్. కృష్ణ చైతన్య లిరిక్స్ అందిస్తుండగా పివిఎన్ఎస్ రోహిత్ సింగర్.



## స్ట్రీమింగ్‌కు ‘సత్యభామ’

స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటించిన ‘సత్యభామ’ సినిమా డిజిటల్ ప్రీమియర్‌కు వచ్చేసింది. నేటి నుంచి ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రంలో నవీన్‌చంద్ర, ప్రకాష్‌రాజ్, నాగినీడు, హర్షవర్ధన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ నెల 7వ తేదీన థియేట్రికల్ రిలీజ్‌కు వచ్చింది సత్యభామ. పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ సత్యభామగా కాజల్ అగర్వాల్ నటన ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది.
ఓ హత్యకేసులో ఎమోషనల్ అయిన సత్యభామ ఆ కేసును ఒక ఛాలెంజ్‌గా తీసుకుని ఎలా సాల్వ్ చేసింది. బాధితురాలికి ఎలా న్యాయం చేసింది అనేది ఈ సినిమాలో హార్ట్ టచింగ్‌గా, ఇంటెలిజెంట్‌గా చూపించారు. సత్యభామలో కాజల్ అగర్వాల్ యాక్షన్ సీక్వెన్సులు హైలైట్ అయ్యాయి. సత్యభామ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాస్ తక్కలపల్లి నిర్మిస్తున్నారు. ‘మేజర్’ చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. థియేటర్ కంటే ప్రైమ్ వీడియోలోనూ మరింత మంచి రెస్పాన్స్ వస్తుందని మూవీ టీమ్ ఆశిస్తున్నారు.



## కోలీవుడ్ నుంచి భారీ సినిమాలు

ప్రస్తుతం కోలీవుడ్ నుంచి కూడా పలు భారీ సినిమాలు రానున్నాయి. వాటిలో ఆల్రెడీ తలైవర్ రజినీకాంత్ హీరోగా అమితాబ్, రానా లాంటి స్టార్స్ కలయికలో దర్శకుడు టిజి జ్ఞానవేల్ తెరకెక్కిస్తున్న అవైటెడ్ సినిమా ‘వెట్టైన్’ కూడా ఒకటి. మరి జైలర్ హిట్ తర్వాత రజిని నుంచి వస్తున్న స్ట్రెయిట్ సినిమా ఇది కాగా దీనిపై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ సినిమాని మేకర్స్ ఆల్రెడీ అక్టోబర్ రిలీజ్‌కి ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా అక్టోబర్ 10న రిలీజ్ అవుతుంది అని స్ట్రాంగ్ బజ్ ఉంది. కానీ ఇదే డేట్‌లో స్టార్ హీరో సూర్య నటించిన భారీ పాన్ ఇండియా చిత్రం ‘కంగువ’ని లేటెస్ట్‌గా అనౌన్స్ చేశారు. కోలీవుడ్‌లో ఎప్పుడు నుంచో ఎదురు చూస్తున్న ప్రాజెక్ట్ ఇది. ఇలా రెండు సినిమాలపై కూడా ఓ రేంజ్ అంచనాలు నెలకొన్నాయి. మరి ఒకే డేట్‌లో ఈ రెండు సినిమాలు పడితే భారీ క్లాష్ తప్పదని చెప్పాలి. ప్రస్తుతం అయితే కోలీవుడ్‌లో ఇదే హాట్ టాపిక్‌గా నడుస్తోంది. ఇక సూర్య సినిమాని దర్శకుడు శివ తెరకెక్కిస్తుండగా స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ వారు సంయుక్తంగా నిర్మాణం వహిస్తున్నారు.





## రకుల్ ప్రీత్ సింగ్ నయా లుక్



## ‘రారాజా’ టెర్రిఫిక్ ట్రైలర్ విడుదల

సుగి విజయ్, మౌనిక మగులూరి హీరో హీరోయిన్స్‌గా నటించిన యూనిక్ హారర్ థ్రిల్లర్ ‘రా రాజా’ శ్రీ పద్మిని సినిమాస్



బ్యానర్‌పై బి. శివప్రసాద్ స్వీయ నిర్మాణ దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదల చేసిన ఈ సినిమా టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ని లాంచ్ చేశారు. యూనిక్‌కాన్సెప్ట్, ఎక్స్ ట్రార్డినరీ టేకింగ్, బ్రిలియంట్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో ట్రైలర్ అదిరిపోయింది. క్యారెక్టర్ ఫేస్‌ని రివిల్ చేయకుండా డిజైన్ చేసిన కాన్సెప్ట్ చాలా ఇంట్రస్టింగ్‌గా వుంది. హారర్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ చాలా క్యురియాసైటీని పెంచాయి. రారాజా కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులు చాలా డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుందని ట్రైలర్ చూస్తేనే అర్థమౌతోంది. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర మ్యూజిక్ అందిస్తుండగా రాహుల్ శ్రీవాస్తవ్ డీవోపీగా పనిచేస్తున్నారు. ఉప్పు మారుతి ఎడిటర్ కాగా, రామంజనేయులు ఆర్ట్ డైరెక్టర్. యాక్షన్ నందు మాస్టర్. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్. బ్యానర్: శ్రీ పద్మిని సినిమాస్ తారాగణం: సుగివిజయ్, మౌనిక మగులూరి అండ్ ఇతరులు, నిర్మాత అండ్ దర్శకుడు: శేఖర్ చంద్ర, ఎడిటర్: ఉప్పు మారుతి, డీవోపీ: రాహుల్ శ్రీవాత్సవ్, ఆర్ట్ డైరెక్టర్: రామాంజనేయులు, యాక్షన్: నందుమాస్టర్, పీఆర్వో : తేజస్వి సజ్జా, డిజిటల్: రెయిన్బో మీడియా తదితరులు.

## ‘భజే వాయువేగం’ స్ట్రీమింగ్

ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన ‘భజే వాయువేగం’ సినిమా గత నెల 31న థియేటర్స్‌లో రిలీజై సూపర్ హిట్ అయ్యింది. ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. నుంచి నెట్ ఫ్లిక్స్‌లో ‘భజేవాయువేగం’ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. ‘భజేవాయువేగం’ సినిమాను నెట్ ఫిక్స్‌లో చూస్తున్న ఆడియెన్స్ మూవీలో తమకు నచ్చిన సన్నివేశాల స్క్రీన్ షాట్స్ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ‘భజేవాయు వేగం’ సినిమాలో ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటించింది. హ్యాపీడేస్ ఫేమ్ రాహుల్‌టైసన్ కీలక పాత్రను పోషించారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందించారు. అజయ్‌కుమార్ రాజు. పి.కో. ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. థియేటర్స్‌లో మంచి సక్సెస్ అందుకున్న ‘భజేవాయువేగం’ నెట్ ఫ్లిక్స్‌లోనూ టాప్‌లో ట్రెండ్ అయ్యేలా కనిపిస్తోంది. నటీనటులు: కార్తికేయ గుమ్మకొండ, ఐశ్వర్యమీనన్, రాహుల్ టైసన్, తనికెళ్ల భరణి, రవిశంకర్, శరత్ లోహితస్వ



తదితరులు. టెక్నికల్ టీమ్ : మాటలు: మధు శ్రీనివాస్, ఆర్ట్: గాంధీ నడికుడికర్, ఎడిటర్: సత్యజి, సినిమాటోగ్రఫీ: ఆర్.డి. రాజశేఖర్, మ్యూజిక్ (పాటలు) – రధన్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ – కపిల్‌కుమార్, పీఆర్ఓ: జీఎస్‌కే మీడియా (సురేష్ – శ్రీనివాస్), కో ప్రొడ్యూసర్ – అజయ్ కుమార్ రాజు. పి, ప్రొడ్యూసర్: యూవీ కాన్సెప్ట్స్, దర్శకుడు: ప్రశాంత్ రెడ్డి చంద్రపు తదితరులు.

## ‘గుడ్ బ్యాడ్ అగ్లీ’ సెకండ్ లుక్ రిలీజ్

స్టార్ హీరో అజిత్ కుమార్‌తో భారతీయ చలన చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకమైన నిర్మాణ సంస్థలలో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న బిగ్గెస్ట్ ఎంటర్ టైనర్ ‘గుడ్ బ్యాడ్ అగ్లీ’. ఈ తెలుగు – తమిళ ద్విభాషా చిత్రానికి ఆదిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఫ్యాన్స్‌కి మరో బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ‘గుడ్ బ్యాడ్ అగ్లీ’ సెకండ్ లుక్ రిలీజ్ చేశారు. అజిత్ బ్లాక్ షెడ్స్ ధరించి ప్రిజనర్ యూనిఫామ్‌లో ఎలక్ట్రిఫైయింగ్ న్యూ అవతార్‌లో కనిపించిన ఈ పవర్ ప్యాక్డ్ లుక్ అదిరిపోయింది. అజిత్ చేతిపై వున్న టాటూ, బ్యాక్ గ్రౌండ్‌లో మ్యాసీవ్ గన్ ఫైరింగ్ స్టన్నింగ్‌గా వున్నాయి. అందరినీ ఆకట్టుకున్న ఈ ఎలక్ట్రిఫైయింగ్ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియా ట్రెండ్ అవుతుంది. ఇండియన్ సినిమా బిగ్గెస్ట్ ప్రాజెక్ట్‌లలో ఒకటిగా రూపొందనున్న ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్నారు. అభినందన్ రామానుజం డీవోపీగా పనిచేస్తుండగా, విజయ్ వేలుకుట్టి ఎడిటర్. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రం 2025 సంక్రాంతికి విడుదల కానుంది.

తారాగణం: అజిత్, సాంకేతిక సిబ్బంది: రచన అండ్ దర్శకత్వం: అధిక్ రవిచంద్రన్, డీవోపీ: అభినందన్ రామానుజం, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, ఎడిటర్: విజయ్ వేలుకుట్టి, ప్రొడక్షన్ డిజైనర్: జి ఎం శేఖర్, స్టంట్స్ : సుప్రీం సుందర్, కలోయన్ వోడెనిచరోవ్, స్టైలిస్ట్: అను వర్ధన్ / రాజేష్ కమర్సు, పీఆర్వో: సురేష్‌చంద్ర, పీఆర్వో (తెలుగు): వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో, మార్కెటింగ్: ఫస్ట్ షో, మార్కెటింగ్ (తమిళం): డి’వన్, సౌండ్ డిజైన్: సురేన్, స్టిల్స్: జి. ఆనంద్‌కుమార్, పబ్లిసిటీ డిజైన్స్: ఎడిఎఫ్ఎక్స్ స్టూడియో, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: దినేష్ నరసింహన్, సీఈవో: చెర్రీ, నిర్మాతలు: నవీన్ యెర్నేని – వై రవిశంకర్ తదితరులు.



29-6pg5.qxd:29-6pg5.qxd 01/01/01 7:09 AM Page 1



# ట్రంప్ దూకుడు.. బైడెన్ తడబాటు..



ఆసక్తి కరంగా అధ్యక్ష అభ్యర్థుల చర్చ



**వాషింగ్టన్, జూన్ 28:** అధ్యక్షుడు జో బైడెన్, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లు ప్రత్యక్ష చర్చ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. 2020 అధ్యక్ష ఎన్నికల గందరగోళం తర్వాత వీరిద్దరూ తొలిసారి ముఖాముఖి తలపడ్డారు. అట్లాంటాలోని సిఎన్ఎన్ ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. చర్చలో బైడెన్, ట్రంప్ ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించుకున్నారు. ఒకానొక దశలో సంయమనం కోల్పోయిన నేతలు వ్యక్తిగత విమర్శలకు దిగారు. మాజీ అధ్యక్షుడు దూకుడు ప్రదర్శించగా బైడెన్ కొన్ని చోట్ల తడబడినట్లు కనిపించారు. బైడెన్‌ను ట్రంప్ ఫెయిల్యూర్‌గా అభివర్ణించారు. ఇందుకు ప్రతిగా ట్రంప్‌ను బైడెన్ దోషి అంటూ ఆరోపణలు గుప్పించారు. చర్చలో నిర్వాహకులు తప్ప మరెవరూ లేకపోవడం గమనార్హం. పైగా ఈసారి ఒకరు మాట్లాడుతుండగా మరొకరి మైక్‌లను కట్ చేశారు. చర్చలో ట్రంప్ పైచేయి సాధించినట్లు సిఎన్ఎన్ పోల్‌లో మెజారిటీ వీక్షకులు అభిప్రాయపడ్డారు. ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ సైతం బైడెన్ చర్చను నెమ్మదిగా ప్రారంభించినట్లు తెలిపారు. కానీ చివరకు హుందాగా, దీటుగా ముగించారని పేర్కొన్నారు. మొత్తం చర్చలో ట్రంప్ 23 నిమిషాల ఆరు సెకన్లు మాట్లాడగా బైడెన్ 18 నిమిషాల 26 సెకన్లు తీసుకున్నారు. ట్రంప్ హయాంలో అనుసరించిన ఆర్థిక విధానాలపై బైడెన్ విమర్శలు గుప్పించారు. సంపన్నులకు అనుకూలంగా ఉన్నారన్నారు. ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. ఉద్యోగ కల్పన పూర్తిగా క్షీణించిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టాల్సిన బాధ్యతను ప్రజలు తనపై ఉంచారన్నారు. అందుకు బదులిస్తూ బైడెన్ హయాంలో అక్రమల వలసదారులకు మాత్రమే ఉద్యోగాలు లభించాయని, ద్రవ్యోల్బణం చుక్కలు చూపిస్తోందన్నారు. అఫ్ఘానిస్తాన్ నుంచి అమెరికా బలగాల ఉపసంహరణ ఘోరంగా సాగినట్లు ట్రంప్ విమర్శించారు. తన హయాంలో చాలా గౌరవప్రదంగా సైనికులు బయటకు వచ్చేలా ఏర్పాట్లు చేశామన్నారు. దీనిపై బైడెన్ స్పందిస్తూ ట్రంప్ హయాంలో తాలిబన్లు అఫ్గాన్ సామాన్య పౌరులను చంపుతూనే ఉన్నారన్నారు. దీనిపై అమెరికా అధ్యక్షుడు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు ఈ సందర్భంగా ఇరాక్‌లో పనిచేసి మరణించిన తన కుమారుడు బ్యూబైడెన్‌ను గుర్తుచేసుకున్నారు. ఇరువురు నేతల మధ్య సాగిన ముఖాముఖి చర్చలో వలస విధానం మరో కీలక అంశంగా మారింది. అమెరికా విధానాలపై ట్రంప్ కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని బైడెన్ తెలిపారు. ట్రంప్ మాట్లాడుతూ దేశ దక్షిణ సరిహద్దులను భద్రంగా ఉంచడంలో బైడెన్ విఫలమయ్యారన్నారు. ఈసారి ఎన్నికల్లో గర్భవిచ్చిత్తి అంశం కీలకంగా మారింది. తాజా డిబెట్‌లోనూ ఈ విషయం ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. గర్భవిచ్ఛిత్తి అనేది మహిళ, వైద్యులు తేల్చాల్సిన అంశమని రాజకీయ నాయకులు కాదని బైడెన్ వ్యాఖ్యా నించారు. ఇజ్రాయెల్‌కు తమ మద్దతు కొనసా గుతుందని బైడెన్ పునరుద్ఘాటించారు. ఇజ్రాయెల్‌తో సత్సంబంధాలు కొనసాగిస్తూనే దీనికి ఒక ముగింపు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ట్రంప్ సైతం ఈ విషయంలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచారు. అయితే బైడెన్ వైఖరిలో మార్పు వచ్చిందని, ఓ పాలస్తీనా వాసిగా వ్యవహరిస్తున్నారని ఆరోపిం చారు. వీటితో పాటు కొవిడ్ 19, సామాజిక భద్రత, మెడికేర్, పన్నులు, ట్రంప్‌పై కేసులు, 2020 క్యాపిటల్ దాడులు, మాజీ సైనికుల భద్రత, నాటో వంటి అంశాలు సైతం చర్చకు వచ్చాయి.



వర్షం కుండపోత కారణంగా శుక్రవారం రాజధాని ఢిల్లీలో భారీగా ట్రాఫిక్ జామ్ దృశ్యం

# 'నీట్'పై దద్దరిల్లిన ఉభయసభలు

### రాజ్యసభ వెల్‌లోకి దూసుకు వెళ్లిన విపక్షనేత ఖర్గే

### ఆయన వెంట నడిచిన విపక్ష సభ్యులు

### పార్లమెంటరీ సంప్రదాయం కాదన్న జగదీప్ ధన్‌ఖడ్





**న్యూఢిల్లీ,జూన్ 28:** నీటిపేపర్ లీకేజిపై రాజ్యసభలో ప్రభుత్వానికి విపక్షానికి మధ్య మాటల యుద్ధమే జరిగింది. రాజ్యసభలో విపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గే సభలో వెల్‌లోనికి దూసుకువెళ్లి మరీ విమర్శలుచేసారు. నీట్‌లీకేజిపై వెంటనే చర్చ జరగాలని విపక్షం పట్టుబట్టడంతో అటు ఛైర్మన్‌జగ్‌దీప్ ధంకర్; ఇటు ఖర్గేమధ్య మాటల యుద్ధమే జరిగింది. రాజ్యసభలో గతంలో ఏ ప్రతిపక్ష నాయకుడు చేయనివిధంగా ఖర్గేచేసారని ధంకడ్ విమర్శిస్తే పదినిమిషాలపాటు పదేపదే కోరినా ఛైర్మన్ పట్టించుకోపోవడంతోనే తాను అలాచేయాల్సి వచ్చిందని, పైగా ప్రతిపక్షాలపై సభా ఛైర్మన్ సవతిప్రేమ చూపిస్తున్నారని అన్నారు. పార్లమెంటు చరిత్రనే మార్చివేస్తున్నారని ఆరోపించారు. నీటి యుజి లీకులవల్ల 24 లక్షలమంది విద్యార్థులపై ప్రభావంచూపించిందని చెపుతూ ఖర్గేవెల్‌లోకి దూసుకుపోయారు. ఆయనవెంటే ఇతర విపక్ష నాయకులు కూడా వెళ్లినిరసన తెలిపారు. ఛైర్మన్‌స్థానంలో ఉన్న ఉపరాష్ట్రపతి ధన్‌కడ్ స్పందిస్తూ పార్లమెంటరీ సాంప్రదాయాలు రోజురోజుకూ క్షీణిస్తున్నాయని, ప్రతిపక్ష నేత వెల్లోకి దూసుకువస్తారని, డిప్యూటీ నాయకుడు కూడా రాజ్యసభ వెల్‌లోకి అకారణంగా దూసుకువస్తారని ధన్‌కడ్ హిందీలో ఎద్దేవా చేస్తూ వ్యాఖ్యలు చేసారు. తదనంతరం రాజ్యసభను రెండు గంటలవరకూ వాయిదావేసారు. ఈ పరిస్థితికి ఛైర్మన్ మాత్రమే బాధ్యులని తనను అవమానించడమే పనిగా పెట్టుకున్నారని ఖర్గే పార్లమెంటు బయట విమర్శించారు. తాను పూర్తిగా పార్లమెంటరీ నిబంధనలు పాటించానని, పది నిమిషాలపాటు తన చేయిని పైకిలేపి మాట్లాడేందుకు అనుమతించాలని కోరినట్లు చెప్పారు. అయితే ఛైర్మన్ కనీసం తనవైపు కూడా చూడలేదని, అందువల్లనే ఆయన చూసేటట్లు తాను వెల్‌లోకి దూసుకువెళ్లానన్నారు. తనవైపు కనీసం చూడకుండా అవమానించడంవల్లనే తాను నిరసనతెలుపుతూ వెల్‌లోకి వెళ్లాల్సి వచ్చిందని ఖర్గే చెప్పారు. అయినా ఛైర్మన్ ప్రతిపక్షం అంటేనే సవతిప్రేమ కనబరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేసారు. సీనియర్ నాయకుడు జైరామ్‌రమేష్ కూడా సోషల్‌మీడియాలో ధన్‌కడ్‌పైవిమర్శలు సంధించారు. మొట్టమొదటిసారి ఒక రాజ్యసభ విపక్షనేత వెల్‌లోకి వెళ్లాల్సి వచ్చిందని అన్నారు. రాజ్యసభతోపాటు లోక్‌సభలోను నీట్ లీకేజిలపై సభ్యులు నిరసనలు ప్రకటించారు. సభ మొత్తం విపక్షాల నినాదాలతో దద్దరిల్లింది. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ కూడా ప్రభుత్వం నీట్‌పై చర్చించేందుకు పరారవుతోందని, దేశంలో నీట్ ఉపద్రవంపై తక్షణమే చర్చించాల్సి ఉంటే ప్రభుత్వం పరారవుతోందన్నారు. నీట్‌ప్రవేశం కోసం విద్యార్థులు లక్షలకొద్దీ వెచ్చించి చదివారని లీకేజితో వారి భవిష్యత్తుమొత్తం నాశనం అయిందని మండిపడ్డారు. ముందురోజు విపక్ష సమావేశంలో కూడా చర్చించామని, ఒకరోజు మొత్తం నీట్‌పై చర్చించాలని డిమాండ్ చేసేందుకు నిర్ణయించామన్నారు. శాంతియుతంగా చర్చలు జరిపేందుకు విపక్షం సిద్ధమేనని, అయితే అందుకు ప్రభుత్వం కలిసి రావడంలేదన్నారు. పార్లమెంటులో మాట్లాడేందుకు ప్రయత్నిస్తే తనను అనుమతించలేదని రాహుల్ అన్నారు. రెండుకోట్లమంది విద్యార్థులు ఈపరీక్షవల్ల నిరాశకు గురయ్యారన్నారు. ఏడు సంవత్సరాల్లో 70సార్లు పేపర్ లీకేజి సంఘటనలున్నాయని ఇందులో భారీ ఎత్తున అవినీతి దాగుందని రాహుల్ ఆగ్రహం వ్యక్తంచేసారు. విద్యార్థులు ఈ సమస్యపై సత్వర పరిష్కారం కోరుతున్నారని అందువల్లనే చర్చకు పట్టుబడుతున్నట్లు రాహుల్ అన్నారు. నీట్‌పై చర్చ జరగడం ప్రధానికి సుతరాము ఇష్టంలేది విపక్షానికి ప్రభుత్వంతో యుద్ధంచేయాలన్నది కోరిక కాదని, తమ అభిప్రాయాలను సభముందుంచుతుందని అన్నారు. విద్యామంత్రిధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ ప్రభుత్వం చర్చకు సిద్ధమేనని అది ఇప్పటికే స్పష్టంచేసామన్నారు. ఎవ్వరిప్రమేయం ఉందని తేలినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రపతి తన ప్రసంగంలో కూడా స్పష్టంగా చెప్పారని, ఈ అంశంపై కఠిన చర్యలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇక ఇందులో సందిగ్ధం ఎక్కడ ఉందని సిబిఐ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించి అరెస్టులు చేస్తోందని, ఎవ్వరినీ ఉపేక్షించబోమని మంత్రి బదులిచ్చారు.



### భారత్ విదేశాంగ కార్యదర్శిగా విక్రమ్ మిస్రీ

### 15న బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, జూన్28:** ప్రస్తుతం భారత జాతీయ డిప్యూటీ భద్రతా సలహాదారుగా ఉన్న విక్రమ్ మిస్త్రిని భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం భారత విదేశాంగ కార్యదర్శిగా పనిచేస్తున్న వినయ్ క్వాట్రా పదవీ కాలం 2024 ఏప్రిల్ 30తో ముగిసింది. ఆయన పదవీ కాలాన్ని ఏప్రిల్ 30 నుంచి జులై 14వరకు పొడిగిస్తూ కేంద్రం2024 మార్చి 12 ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు ఆయన జులై 14 వరకు విదేశాంగ కార్యదర్శిగా కొనసాగనున్నారు. ఆ తర్వాత జులై 15న మిస్రీ ఆయన నుంచి బాధ్యతలు తీసుకోనున్నారు.

### పరీక్షల విధానంలో సంస్కరణలు.. సలహాల కోసం వెబ్‌సైట్ ప్రారంభం!

**న్యూఢిల్లీ, జూన్ 28:** నీట్ యూజీ, యూజీసీ నెట్ పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీలపై దేశవ్యాప్తంగా తీవ్ర సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయికమిటీ కమిటీ కసరత్తు ప్రారంభించింది. ఇందుకోసం విద్యార్థులు, తల్లిదండ్రుల



సూచనలను కోరింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "ఇన్నోవేట్ఇండియా డాట్ మైజీ వోవి డాట్ ఇన్/ఎగ్జామినేషన్ రిఫామ్స్ఎన్టీయే" వెబ్‌సైట్ ద్వారా తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేయవచ్చని తెలిపింది. 7జులై 2024 వరకు ఇది అందుబాటులో ఉంటుందని కేంద్రప్రభుత్వం ప్రకటించింది. పరీక్షల నిర్వహణలో సంస్కరణకోసం జూన్ 22న కేంద్ర ప్రభుత్వం ఓ ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుచేసింది. దీనికి ఇస్రోమాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్ నేతృత్వం వహిస్తుండగా ఢిల్లీ ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ డా.రణ్‌దీప్ గులేరియా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.జె.రావు, ఐఐటీ మద్రాస్ కె. రామమూర్తి, కర్మయోగి భారత్ సహ వ్యవస్థాపకుడు పంకజ్ బన్సాల్, ఐఐటీ ఢిల్లీ డీన్ ప్రొఫెసర్ ఆదిత్య మిత్తల్, కేంద్ర విద్యాశాఖ జాయింట్ సెక్రటరీ గోవింద్ జైస్వాల్ సభ్యులుగా ఉన్నారు.

## దక్షిణ కొరియా నుంచి దిగుమతి..ఉత్తర కొరియాకు బహుమతి!



**న్యూఢిల్లీ, జూన్ 28:** ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తర కొరియా అధినేత కిమ్‌జోంగ్ ఉన్ చిరునవ్వులు చిందిస్తూ ఒకే కారులో హుషారుగా షికారు చేసిన సంగతి తెలిసిందే. ఆ కారును కిమ్‌కు పుతిన్ గిఫ్ట్‌గా ఇచ్చిన విషయం తెలిసిందే. దానిపేరు ఆరుస్ లిమోసిన్. పుతిన్ కాన్వాయ్‌లో అది కీలకం. దీనిలో ఉపయోగించే విడిభాగాల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి, దక్షిణ కొరియా నుంచి దిగుమతి చేసుకోవడం గమనార్హం. కస్టమ్ రికార్డులను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా ఓ కథనాన్ని వెల్లడించింది. ఆరుస్ కార్లు, మోటార్ సైకిళ్ల విడిభాగాల కోసం 2018 నుంచి 2023 మధ్య రష్యా 34 మిలియన్ డాలర్లను వెచ్చించింది. కారు బాడీ పార్ట్స్, సెన్సార్లు, కంట్రోలర్లు, స్విచ్‌లు, వెల్డింగ్ పరికరాలతో సహా ఇతర భాగాలను దక్షిణ కొరియా నుంచి దిగుమతి చేసుకున్నందుకు 15.5 మిలియన్ డాలర్లను కేటాయించింది. మిగిలిన వాటిని చైనా, భారత్, తుర్కియే, ఇటలీ, ఐరోపా యూనియన్ నుంచి తెప్పించుకుంది. ఉక్రెయిన్‌పై రష్యా పూర్తిస్థాయి సైనిక చర్య చేపట్టిన తర్వాత కూడా ఈ దిగుమతులు కొనసాగాయి. అయితే కిమ్‌కు బహుమతిగా ఇచ్చిన కారులో ఏ విడిభాగాలను వాడారో స్పష్టత లేదు. ఈ ఆరుస్ కార్లు రష్యా ప్రభుత్వ ఆధ్వర్యంలోని పరిశోధక సంస్థ ఎన్ఎమ్ఐ, కార్ల తయారీ సంస్థ సోలర్స్ భాగస్వామ్యంలో తయారవుతున్నాయి. ఆరుస్ కారు రెట్రోస్టైల్‌లో తయారుచేసిన సోవియట్ కాలం నాటి జిల్ లిమోసిన్. మరోవైపు కిమ్‌కు కార్లపై విపరీతమైన వ్యామోహం ఉన్న విషయం తెలిసిందే. ఆయనకు పుతిన్ రెండు ఆరుస్ లియోసిన్‌కార్లను బహూకరించిన సంగతి తెలసిందే. ఒకటి రష్యాలో కిమ్ పర్యటించిన సమయంలో ఇవ్వగా, తాజాగా పుతిన్ ఉత్తర కొరియాలో పర్యటించిన సమయంలో మరొకటి గిఫ్ట్‌గా ఇచ్చారు. ఇదిలా ఉంటే ఉభయ కొరియా దేశాల మధ్య నిత్యం పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంత ఉద్రిక్తతలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా కథనం ఆసక్తిగా మారింది.

## పనితీరు లేకుంటే ఇంటికే... కేంద్ర డిఒపిటి మంత్రిత్వశాఖ సర్క్యులర్లు



**న్యూఢిల్లీ, జూన్ 28:** మంత్రిత్వశాఖల్లో సిబ్బంది, అధికారుల పనితీరును తరచూ సమీక్ష చేసుకోవాలని, పనితీరు సక్రమంగా లేని ఉద్యోగులు అధికారులను సర్వీసునుంచి ముందుగానే రిటైర్‌మెంట్ ఇచ్చేయడం శ్రేయస్కరమనికేంద్ర వ్యక్తిత్వశిక్షణాశాఖ అన్ని శాఖలకు సర్క్యులర్లు జారీచేసింది. డిఒపిటి జారీచేసిన సర్క్యులర్‌లో అనిన ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, స్వయంప్రతిపత్తిఉన్న సంస్థలు, చట్టబద్ధమైన ప్రభుత్వపరమైన సంస్థలు అన్నింటిలోనూ పాలనాపరంగా క్రమశిక్షణ మెరుగుపడాలని సూచించింది. అంతేకాకుండా క్రమానుగతంగా ఉద్యోగులు పనితీరును సమీక్షించాలని కోరారు. అలాగే వారి పనితీరుపై ప్రగతినివేదికలు కూడా అందచేయాలని కోరారు. వారిని సర్వీసుల్లో కొనసాగించాలా లేక సర్వీసునుంచి ముందస్తుగానే రిటైర్‌మెంట్ తీసుకోవాలని కోరాలా అన్నది నిర్ణయించాలని, ప్రజాప్రయోజనాల పరంగానే ఈ చర్యలు తీసుకోవడం తప్పనిసరి అని గమనించాలని డిఒపిటి కోరింది. ఇందుకు సంబంధించి పాలనాపరమైన మంత్రిత్వశాఖలు, విభాగాలు మార్గదర్శకాలను కట్టుబడి పనిచేయాలని ఇందుకు సంబంధించి సమీక్షల అనంతరం డిఒపిటికి ఒక నివేదిక అందచేయాలని కోరారు. కొన్ని మంత్రిత్వశాఖలు, విభాగాలుప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలను పట్టించుకోవడంలేదని, దీనివల్ల వారి పనితీరును అంచనావేసేందుకు కొంత సమస్యలు ఎదురవుతున్నట్లు డిఒపిటి చెపప్పది. ప్రాథమిక నిబంధనలు ఎఫ్ఆర్-56(కె)(ఊ) నిబంధన 48కేంద్ర పౌరసేవలు లేదా సిసిఎస్ పింఛన్ నిబంధనలు ప్రస్తుతం సవరించిన 42 సిసిఎస్ పింఛన్ నిబంధనలు 2021 ప్రకారం వీరి విధినిర్వహణను సమీక్షించాల్సి ఉంటుందన్నారు. వీటి ఆధారంగానే ఒక ఉద్యోగి పనివిధానానిన సమీక్షించి కొనసాగించడమా లేక రిటైర్‌మెంట్‌కు సిఫారసుచేయడమా అన్నది నిర్ధారణ చేయాల్సి ఉంటుందని డిఒపిటి వివరించింది. ఇందుకు సంబంధించి అన్ని మంత్రిత్వశాఖలు, విభాగాలు కూడా తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రాథమిక నిబంధనలు, పింఛన్‌న ఇబంధన లప్రకారమే వారి పనితీరును అంచనావేసి నివేదికలివ్వాలని వాటిని రివ్యూకమిటీ సమీక్షించి తగిన చర్యలు సిఫారసుచేస్తుందని డిఒపిటి ఈనెల 27వ తేదీ అన్ని శాఖలకు సర్క్యులర్లు పంపించింది. డిఒపిటి ఉత్తర్వుల్లో నిర్దేశించిన కాలమానం కూడా విధిగా పాటించాలని ప్రభుత్వ ఉద్యోగులు పనితీరు పరిశీలించేందుకు డిఒపిటి గడువును కూడా పరిగణనలోనికి తీసుకోవాలని సూచించింది. సిసిఎస్ నిబంధనలు కేవలం పాలనా యంత్రాంగాన్ని మరింత కట్టుదిట్టం చేయడానికేనని, బాధ్యతాయుతమైని సమర్థవంతమైన పాలనా యంత్రాంగాన్ని అన్నిస్థాయిల్లో ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమని సామర్థ్యం, పొదుపు పనుల్లో వేగవతం, ప్రభుత్వ ఫైళ్లను సత్వరమే డిస్పోజ్‌చేయడంవంటివికీలకంగా భావిస్తామని డిఒపిటి స్పష్టంచేసింది.

## మాల్దీవులు అధ్యక్షుడిపై చేతబడి!



**మాలె; జూన్ 28:** మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుపై చేతబడి (బ్లాక్ మ్యాజిక్) చేశారన్న ఆరోపణలతో ఇద్దరు మంత్రులను పోలీసులు అరెస్టు చేసినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. పర్యావరణ శాఖలో సహాయమంత్రిగా విధులు నిర్వహిస్తున్న షమ్నాజ్ సలీం, ఈమె మాజీ భర్త అయిన అధ్యక్షుడి కార్యాలయం మంత్రి ఆదం రమీజ్‌లతో పాటు మరో ఇద్దరిని ఈ ఆరోపణ కింద అరెస్టు చేసినట్లుగా పోలీసులు వెల్లడించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. అయితే, పోలీసులు ఈ అరెస్టులపై బహిరంగంగా పెదవి విప్పడం లేదు. 'షమ్నాజ్ పాటు ఇద్దరిని అరెస్టు చేయగా, ఈ ముగ్గురికీ ఏడు రోజుల కస్టడీ రిమాండ్ విధించారు. పర్యావరణ శాఖ మంత్రి పదవి నుంచి తొలగించారు. అలాగే రమీజ్‌ను మంత్రి పదవి నుంచి తప్పించార్ను అని ఓ న్యూస్ పోర్టల్ వివరించింది. గతంలో ముయిజ్జు మాలె సిటీ మేయర్‌గా విధులు నిర్వహించినపుడు సైతం షమ్మాజ్, రమీజ్ కౌన్సిలర్లుగా ఆయనతో కలిసి పని చేశారు. తాజా పరిణామాలపై మాల్దీవులు ప్రభుత్వం కానీ అధ్యక్షుడి కార్యాలయం కానీ అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు.

## డిఆర్‌డిఒ మరో ఘనత.. అభ్యాస్ ట్రయల్స్ విజయవంతం



**న్యూఢిల్లీ, జూన్ 28:** డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ మెరుగైన బూస్టర్ కాన్ఫిగరేషన్‌తో హై-స్పీడ్స్ ఎక్స్‌పెండబుల్ ఏరియల్ టార్గెట్ (హెచ్ఇఎటి) 'అభ్యాస్' డెవలమెంటల్ ట్రయల్స్‌ను శుక్రవారం విజయ వంతంగా పూర్తి చేసింది. ఒడిశా రాష్ట్రం చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటిఆర్)లో ఈ ట్రయల్స్ జరిగాయి. తాజా ట్రయల్స్‌తో అభ్యాస్ మొత్తంగా 10 డెవలప్ మెంటల్ ట్రయల్స్‌ను విజయవంతంగా నిర్వ హించినట్టయింది. పరీక్షలో, ఈ విమానం సర్వైలెన్స్ టెలిమెట్రీ, రాడార్, ఎలక్ట్రో-ఆప్టికల్ ట్రాకింగ్ సిస్టమ్‌తో సహా వివిధ ట్రాకింగ్ సెన్సార్లను పరిశీలించారు. ఇది అందుబాటులోకి వస్తే భారత సాయుధ దళాల అవసరాలను తీరుస్తుంది.

**అభ్యాస్ ప్రత్యేకతలు..** ఎయిర్ వెహికల్‌ను ట్విన్ అండర్-స్లంగ్ బూస్టర్‌ల నుంచి ప్రారంభించారు. వాటి బూస్టర్‌లు సబ్‌సోనిక్ వేగంతో ప్రయాణించడంలో సహాయపడ్డాయి. ఈ ప్రక్రియ సెకనుకు 180 మీటర్ల వేగంతో జరుగుతుంది. అంటే ఒక సెకనులో అంత దూరాన్ని కవర్ చేస్తుందన్నమాట. దీన్ని ల్యాప్‌టాప్‌తో నియంత్రిస్తారు. ఇది గరిష్టంగా 5 కిలోమీటర్ల ఎత్తు వరకు ఎగరగలదు. కాబట్టి క్షిపణులను పరీక్షించవచ్చు. ఇది యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ వార్‌ఫేర్ ప్రాక్టీస్, సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణులు, జామర్ ప్లాట్‌ఫారమ్, డికాయ్, పోస్ట్ లాంచ్ రికవరీ మోడ్ వంటి మిషన్‌లలో ఉపయోగపడుతుంది. అభ్యాస్‌ను బెంగళూరుకు చెందిన ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్ మెంట్, ప్రొడక్షన్ ఏజెన్సీలు, హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, లార్సెన్ అండ్ టర్బోసంస్థలు అభివృద్ధి చేశాయి. ఎగురుతున్న సమయంలో డేటాను కూడా రికార్డ్ చేసే ఫీచర్ అందులో ఉంది. బూస్టర్‌ను అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లాబొరేటరీ, నావిగేషన్ సిస్టమ్‌ను రీసెర్చ్ సెంటర్ ఇమారత్ రూపొందించారు. గుర్తింపు పొందిన ఏజెన్సీ లతో, అభ్యాస్ ఉత్పత్తికి సిద్ధంగా ఉంది. 'అభ్యాస్' ట్రయల్స్ విజయ వంతం కావడంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్.. డిఆర్‌డిఒ, సాయుధ దళాలను అభినందించారు.

## 'నీట్'పై లోక్‌సభలో గందరగోళం.. తమిళనాడు కీలక తీర్మానం



**చెన్నై, జూన్ 28:** దేశవ్యాప్తంగా వైద్య సీట్ల భర్తీ కోసం నిర్వహించే నీట్‌యుజీ 2024 పరీక్ష నిర్వహణపై దేశవ్యాప్తంగా గందరగోళం నెలకొంది. పరీక్షకు ముందే పేపర్ లీకేజీ జరిగినట్లు ఆరోపణలున్న నేపథ్యంలో ఈ అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. ఈ తరుణంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ పరీక్షను రద్దు చేయాలని ఆ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానించింది. వైద్య సీట్లను భరీ చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించాలని, మునుపటిలా 12వ తరగతి మార్కుల ఆధారంగా సీట్లు కేటాయింపులు జర పాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ముఖ్య మంత్రి ఎంకె స్టాలిన్ సభలో తీర్మానాన్ని ప్రవే శపెట్టగా అధికారపక్షంతో పాటు విపక్ష నేతలు కూడా ఆమోదం తెలిపారు. ఇదే అంశంపై డిఎంకె ఎంపి కనిమొళి మాట్లాడారు. నీట్‌పరీక్ష నుంచి తమిళనాడుకు మినహాయింపు ఇవ్వాలని పునరుద్ఘాటించారు. నీట్ పరీక్ష వద్దని తమిళ నాడు పదే పదే చెబుతోందని గుర్తు చేసిన ఆమె నీట్ నిర్వహణ డొల్ల అని ఇప్పుడు రుజువైం దన్నారు. ఈ పరీక్ష వల్ల విద్యార్థులు ఎంతో కోల్పోతున్నారన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మే 5న నీట్‌యుజిసి 2024 పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా 4,579 కేంద్రాల్లో దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. అయితే 67 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం అనుమానాలకు దారితీ సింది. ఓ వైపు దీనిపై సిబిఐ దర్యాప్తు జరుగు తుండగా నీట్‌పిజి 2024 పరీక్షను ఎన్‌టిఎ వాయిదా వేసింది.



## 72 గంటల్లో 70 అడుగుల బెయిలీబ్రిడ్జి నిర్మాణం

### ఆర్మీ త్రిశక్తికాప్స్ ఇంజినీర్ల అద్భుతం

### ఉత్తర సిక్కింలో ట్రాఫిక్ పునరుద్ధరించేందుకు సైనిక సాయం

**గ్యాంగ్‌టక్,జూన్ 28:** సరిహద్దు రోడ్ల నిర్మాణ సంస్థ స్థానిక యంత్రాంగం ఉత్తర సిక్కింలో 70 అడుగుల బెయిలీబ్రిడ్జిని కేవలం 72 గంటల్లో నిర్మించి రోడ్డు కనెక్టివిటీని ఏర్పాటుచేసారు. ఉత్తర సిక్కింలోని డిక్చు సక్లాంగ్ రోడ్డుఇటీవలి భారీ వర్షాలకు విపరీతంగా దెబ్బతిన్నది. రాకపోకలు స్తంభించిపోయాయి. ఇటీవలి భారీ వర్షాలు వరదలకు రాష్ట్రనంలోని అనేకప్రాంతాల్లో కూడా ఇలాగే నష్టం జరిగింది. దీనిపై స్పందించినత్రిశక్తి కార్ప్స్ ఆర్మీ ఇంజనీర్లు ఈనెల 23వ తేదీ నిర్మాణ పనులుప్రారంభించారు. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్‌తోపాటు స్థానిక యంత్రాంగం కూడా ఈ నిర్మాణంలో భాగస్వాములు కావడంతోయుద్ధప్రాతిపదికన బెయిలీబ్రిడ్జిని నిర్మించి రాకపోకలు పునరుద్ధరించాయి. డిక్చుసక్లాంగ్ రోడ్డులోని డెట్‌ఖోలా వద్దఈ నిర్మాణంచేసారు. డిక్చునుంచి సకలాంగ్ మీదుగా ఛుంగ్‌తాంగ్‌వరకూ వెళ్లేందుకు ఈబ్రిడ్జి ఇపుడు ఉపయోగంలోకి వచ్చింది. తీస్తానది సమీపంలోని మంగాన్‌వద్ద 12 మంది యాత్రికులు ఈనెల 16వ తేదీ చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ఇలాంటిపరిస్థితుల్లోనే ఇలాంటి వంతెనలు ఉపయోకరంగా మారతాయని ఆర్మీ పిఆర్ఒ వెల్లడించారు. ఈ వంతెన ద్వారా తక్షణ వైద్య సాయం కూడా అందుతుందని, మంగాన్ జిల్లాలో మరిన్ని సేవలు మెరుగవుతాయని డిఫెన్స్ పిఆర్ఒ వెల్లడించారు. సిక్కిం అటవీ, పర్యావరణశాఖల మంత్రి పింట్సో నాంగ్యాల్ లేప్చా ఈనెల 27వ తేదీ వంతెన ప్రాంతాన్ని పరిశీలించి భారత సైన్యం కృషిని ప్రశంసించారు. కుంభవృష్టిగా కురుస్తున్న సిక్కింలో వర్షాలకు అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. డిక్చు, సంక్లాంగ్, తూంగ్, మంగన్ సంక్లాంగ్, సింగ్‌థమ్, రాంగ్రాంగ్, తూంగ్‌ప్రాంతాల్లో రోడ్లపైకి కొండచరియలు విరిగిపడ్డాయి. మరికొన్ని చోట్ల రోడ్లపైనే గుంతలుపడి ట్రాఫిక్ నిలిచిపోయింది. త్రిశక్తికాప్స్ 150 అడుగల వంతెనను అంతకుముందు 23వ తేదీ నిర్మించింది. ఉత్తర సిక్కింలోని గ్రామాలను కలిపేవిధంగా ఈ వంతెన నిర్మించింది.

ఇపుడు తాజాగా 72 మీటర్లవంతెనను రికార్డుకాలంలో నిర్మించింది.

29-6p6exHMNWJQE.qxd:29-6p6exHMNWJQE.qxd 01/01/01 6:59 AM Page 1



# అదాని కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టర్మినల్ పునరుద్ధరణే మా లక్ష్యం

## సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సోమిరెడ్డి

**ముత్తుకూరు,(నెల్లూరు) జూన్28,ప్రభాతవార్త** కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణే మా లక్ష్యంమని,పోర్టులో ఉద్యోగాలు కొల్పోయి 10వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని,వారి కోసం అవసరమైతే ఆదాని కాళ్ళుపట్టుకుంటాం,లేదంటే పోరటానికైనా సిద్ధమని,పోరాటం చేసి అయినా సరే కంటైనర్ టర్మినల్ సాధించడమే మా లక్ష్యమని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి అన్నారు.శుక్రవారం అఖిలపక్ష నాయకులతో కలిసి ఆదాని కృష్ణపట్నం పోర్టు అధికారులతో సమీక్షించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లడుతూ కార్యకలాపాలు లేక బోసిపోతున్న కంటైనర్ టర్మినల్ యార్డును పరిశీలించారు.రైతులకు సంబంధించి రొయ్యలు, చేపలు, మిర్చి, పొగాకుతో పాటు గ్రానైట్ తదితర ఉత్పత్తుల ఎగుమతికి, దిగుమతులు నిలిచిపోయాయి. తమిళనాయులోని పోర్టులకు ఈ ఉత్పత్తులను తరలించేందుకు రవాణా ఖర్చు పెరగడంతో ధరలు తగ్గి ఆ నష్టప్రభావం కూడా రైతులపైనే పడుతోంది. రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాలకు సంబంధించిన రైతుల ఉత్పత్తుల ఎగుమతులు, దిగుమతులను కిల్‌చేశారు.2019కి ముందు సీవీరావు పెత్తనంలో 10లక్షల కంటైనర్ల ఎగుమతులు,దిగుమతులు జరిగాయి.రాష్ట్ర ప్రభుత్వానికి ఏడాదికి 900కోట్ల నుండి 1000కోట్ల వరకు ఆదాయం వచ్చింది. సుమారు 12వేల మంది పోర్టులోనికి కంటైనర్ టర్మినల్‌పై ఆధారపడి జీవనం సాగించారు. సీవీరావు హయాంలో 10లక్షల కంటైనర్ల ట్రాన్స్‌పోర్టు జరిగితే,ఇక ఆదాని చెతికొచ్చింది కాబట్టి 20లక్షల కంటైనర్లకు పోతుందని భావించారు.కానీ పోర్టు ఇలా మునిగిపోతుందని కలలో కూడా ఊహించలేదన్నారు.వేలాది రూపాయల జీతాలతో ఉపాధి పొందిన ఈ ప్రాంత యువత ఈ రోజు కూలీకిపోయే పరిస్థితి రావడం భరించలేకపోతున్నామన్నారు.కంటైనర్ టర్మినల్ పునరుద్ధరించకపోతే ఏ పోరాటానికైనా సిద్ధం అన్నారు.పోర్టులో సుమారు 1000మంది మహిళలు రోజుకు 9గంటలు పాటు కూలీపని చేసుకుంటున్నారని,వారికి సుమారు 250కూలీ వస్తుందని.అందులో 50రూ చార్జీలకు పోతే వారికి మిగులుతోంది 200మాత్రమేనన్నారు. కూలీలకు వెట్టి చాకిరీ నుండి విముక్తి కల్పించి కనీసం 350కూలీ చెల్లించాలని కూడా పోర్టు సీఈవోకి విన్నవించారు.ట్రక్కులకు పట్టకప్పే వారికి రూ.150ఇవ్వాలని,డైనింగ్ హాల్‌తో పాటు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారికి జీతాలు కనీస వేతన చట్టం ప్రకారం పెంచాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీ ధర్‌రెడ్డి, జనసేన నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు,సిపిఐ నేత శంకర్,టిడిపి అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి,ఈదూరు రామ్మోహన రెడ్డి, బొనిగి ఆనందయ్యలు పాల్గొన్నారు.

# దుర్గమ్మను కొలిస్తే అన్నీ జయాలే: ఆర్కియాలజీ కమీషనర్ వాణీమోహన్, మాజీ మంత్రి కిమ్స్ కృష్ణయ్య

## - నైవేద్య విరామంలో విఐపి, వృద్ధులు, వికలాంగులకు దర్శనం మార్పు



తెలంగాణ గవర్నర్, ఝార్ఖండ్ లెఫ్టినెంట్ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ కు దుర్గమ్మవారి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 28, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మను కొలిచే వారికి అన్నీ విజయాలే తప్ప భయాలుండవని సీనియర్ ఐఏఎస్ అధికారిణి ఆర్కియాలజి కమీషనర్ వాణీ మోహన్, మాజీ మంత్రి కిమ్స్ కృష్ణయ్య అన్నారు. శుక్రవారం వారు దుర్గమ్మ ఆలయంలో జరిగే శ్రీ ఖడ్గమాలార్చనలో పాల్గొన్నారు. అనంతరం వారు దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఓ కెఎస్ రామారావు అందించారు. వేదాశీర్వచనాలను వేదపండితులు పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ దుర్గమ్మ వైపు స్థిరంగా మనస్సు నిలపకుంటే ఎన్ని యాగాలు, జపతపాలు చేసినా నిష్ప్రయోజనమేనన్నారు. ఇంద్రకీలాద్రిపై ప్రముఖ రచయిత శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారులు పురాణపండ శ్రీనివాస్ అత్యద్భుతంగా రచించి సంకలనం చేసిన శ్రీ మాలిక ఇరవై ఐదవ ప్రచురణను వాణీ మోహన్ ఆవిష్కరించగా, మంగళగిరి నృసింహ భగవానుని రపత్యే గ్రంథం నారసింహో... ఉగ్రసింహో... తృతీయ ప్రచురణను బొల్లినేని కృష్ణయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు పాల్గొని మాట్లాడుతూ దుర్గమ్మను కొలిస్తే జయాలే కానీ భయాలుండవని పేర్కొంటూ దేవస్థానానికి పరమాద్భుతమైన సౌభాగ్య లక్ష గ్రంథాలను భక్తుల సౌకర్యార్థం బహుకరించిన బొల్లినేని కృష్ణయ్యకు, పరమ శోభాయమానంగా రూపొందించిన ప్రముఖ రచయిత పురాణపండ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

**- నైవేద్య విరామంలో విఐపి, వృద్ధులు, వికలాంగులకు దర్శనం మార్పు:** ఉదయం 11.45 గంటలకు శ్రీ అమ్మవారి నైవేద్య విరామం సందర్భంగా పలు సూచనలు ఇఓ కెఎస్ రామారావు చేశారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చే విఐపిలు, వృద్ధులు, వికలాంగులు ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 మధ్య సమయంలో రాకుండా ఇతర సమయాల్లో దుర్గమ్మ దర్శనానికి రావాలని ఇఓ తెలిపారు. ఆ సమయంలో విశేషమైన భక్తులరద్దీ ఆలయంలో నెలకొంటుందన్నారు. శుక్ర, శని, ఆదివారాలు, ఇతర ప్రత్యేక రోజుల్లో అధిక రద్దీ దృష్ట్యా ఘాట్‌రోడ్డు ద్వారా కొండపైకి వాహనాలు నిలుపుదల చేశామని, అందువల్ల వాహనదారులు పున్నమిఘాట్, సీతమ్మ వారి పాదాలు వద్ద పార్కింగ్ చేసు కోవాలన్నారు.

**- దుర్గమ్మ సేవలో విఐపిలు:** దుర్గమ్మను శుక్రవారం పలువురు విఐపిలు దర్శించుకున్నారు. తెలంగాణ గవర్నర్, ఝార్ఖండ్ లెఫ్టినెంట్ గవర్నర్ అయిన సిపి రాధాకృష్ణన్, రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్ లు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- నిత్యాన్నదానానికి లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్య అన్నదాన పథకానికి శుక్రవారం విజయవాడకుచెందిన తిమ్మన రమేష్‌బాబు రు.1లక్ష విరాళాన్ని అందించారు. దాతకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు తదుపరి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు.

# గ్రామీణ ప్రాంతాల్లో వ్యవస్థలు సరిగ్గాలేవు అభివృద్ధి చేద్దాం : డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,జూన్28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో అన్ని వ్యవస్థలు సరిగ్గాలేవని ఏపీ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.పల్లెలకు మన ప్రభుత్వ హయంలో అన్ని మౌలిక వసతులను కల్పించాలన్నారు.పట్టణాలకు దీటుగా గ్రామీణ ప్రాంతాలుయ అభివృద్ధి చెందాలన్నారు. గ్రామీణ రహదారి వ్యవస్థ,.విద్యుత్తు సదుపాయాలు సరిగ్గా లేవన్నారు.వీటన్నింటిని మనం సరిచేసుకుంటూ ముందుకు వెళ్ళాలన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ పరిధిలో నిధుల వినియోగంపై అధికారులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు.శుక్రవారం ఆయన తన కార్యాలయంలో పంచాయతీరాజ్ ,గ్రామీణ మంచి పథకాల సాంకేతిక అధికారులతో సమీక్షను నిర్వహించారు.సీఎంగా బాధ్యతలను స్వీకరించిన దగ్గర నుంచి డి.సిఎం పవన్ కల్యాణ్ తన మంత్రిత్వశాఖలకు సంబంధించి వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు.ఆయన ఈ సమావేశాల్లో కీలకంగా గ్రామీణ మంచినీటి సదుపాయం,రహదారులు తదితరంశాలపై దృష్టిని కేంద్రీకరించి అధికారులను ఆరా తీస్తున్నారు.ఈ సందర్భంలోనే గత ప్రభుత్వంలో దేనికి ఎంత నిధులు వ్యయం చేసారో సమగ్ర సమాచారం లేకపోవడం దారుణమన్నారు.రోడ్లు సరిగ్గా లేనందున గ్రామాల్లోకి వాహనాలు పరిస్థితులు ఉన్నాయనే అంశాన్నితాను గమనించానన్నారు.గ్రామాల్లో రహదారుల నడుమ వాగులు,వంకలపై నిర్మించిన వంతెనలన్ని కూలే స్థితిలో ఉన్నాయన్నారు.మండల కేంద్రాలు.జిల్లా కేంద్రాలకు తగిన రహదారి సౌకర్యం లేకుండా పోవడం దారుణమన్నారు.వీటన్నింటిని గుర్తించాలన్నారు.కచ్చితంగా తాను పంచాయతీరాజ్ పరిధిలోని అన్ని స్థానిక సంస్థల పరిధిలో జరిగిన అభివృద్ధిపై పర్యవేక్షణ చేస్తానన్నారు.గ్రామాలకు ఎందుకు విద్యుత్తు సరఫరా సరిగ్గా ఉండటం లేదు.ఎందుకు సరిగ్గా వీధి లైటు వ్యవస్థ సరిగ్గా లేదనే దిశలోను తాను ఫోకస్ చేస్తానన్నారు.నేను ఇప్పటికే ప్రజారోగ్యం గురించి మీ దగ్గర పదే,పదే ప్రస్తావిస్తున్నాను. గ్రామాల్లో డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా వైద్య,ఆరోగ్యశాఖ అధికారులతో సమన్వయం కలిగి ఉండాలన్నారు. ప్రతి అంశాన్ని నేను అధ్యయనం చేస్తున్నాను,నాకు ఆ దిశలో సమాచారం కావాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.

ప్రతి సంక్షేమాభివృద్ధి కార్యక్రమం అమలు కావాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యంగా గుర్తించాలన్నారు.ప్రభుత్వం అంటే ప్రజా ప్రాతినిధ్య వ్యవస్థే కాదని,అధికార యంత్రాంగం అన్నారు.క్షేత్రస్థాయి నుంచి మీరు రూపొందించే కార్యచరణ,ఆయా కార్యక్రమాల అమలుతోనే ప్రజలకు మంచి జరుగుతుందన్నారు.



# రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు 'పల్లా'కు చంద్రబాబు అభినందన

అమరావతి, జూన్ 28, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర టిడిపి అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును పార్టీ జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబు నాయుడు గురువారం అభినందించారు. ఆయన సమర్థ నాయకత్వంలో పార్టీ మరెన్నె విజయాలనుసాధిస్తుందని చంద్రబాబు అన్నార. పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నానని పేర్కొన్నారు.

## ప్రత్యక్ష రాజకీయాలకు దూరం - సినీ నటుడు ఆలీ

**సచివాలయం,జూన్ 28,ప్రభాతవార్త :** రాజకీయాల నుండి పూర్తిగా దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు ఒక సమావేశంలో సినీనటుడు ఆలీ తెలిపారు.భవిష్యత్తులో ఒక సగటు మనుషిగా ఓటు మాత్రమే వేస్తానని ఏ రాజకీయ పక్షాన ప్రచారం చేయబోనని తెలిపారు.ప్రజలందరూ నన్ను ఒక పార్టీ వ్యక్తిగా చూడకుండా ఉండాలని కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.నాకు వ్యక్తిగతంగా ఏ రాజకీయ నాయకులతో కానీ సినీ హీరోలతో గాని వివాదాలు లేవని తెలిపారు.గతంలో రాజకీయ పార్టీ సహకారంతో సినిమా రంగానికి సేవ చేయాలనే ఉద్దేశ్యంతోనే కొనసాగానని తెలిపారు

# మహిళ గోదావరిలో దూకి ఆత్మహత్యాయత్నం

## - పడవపై వేగంగా వెళ్లి కాపాడిన జాలర్లు - సకాలంలో స్పందించిన పోలీసులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 28, ప్రభాతవార్త :** కుటుంబ కలహాల నేపథ్యంలో దూడల నాగలక్ష్మి (40) రోడ్ కమ్ రైల్ బ్రిడ్జి నుండి ఆత్మహత్య చేసుకునేందుకు గోదావరిలోకి దూకింది. మహిళ గోదావరిలోకి దూకుతుండగా అక్కడ చూసిన వ్యక్తులు కూడా పోలీసులకు ఫోన్ కాల్ చేసిన వెంటనే స్పందించి మహిళను జాలర్లు సహాయంతో కాపాడి స్టేషన్‌కి తరలించి కౌన్సి లింగ్ ఇచ్చి బంధువులకు అప్పగించారు. పడవపై వేగంగా జాలర్లు వచ్చిన తీరు .. రక్షించిన తీరును పోలీసులు స్పందించిన తీరుకు స్థానికులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాజమండ్రి టూటౌన్ పోలీస్‌స్టేషనఎస్సై రత్తయ్య, కాని స్టేబు ల్ లీల కుమార్ ఫోన్ కాల్‌కి స్పందించారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు రూ.50 కోట్లతో ప్రత్యేక డ్రైవ్

## పైపుల లీకేజీని 24 గంటల్లో అరికట్టాలని ఆదేశం, వంద రోజుల్లో 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకు చర్యలు: రాష్ట్ర పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ

**సచివాలయం. జూన్ 28. ప్రభాతవార్త.** వర్షకాలంలో పట్టణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రభల కుండా ఉండేందుకై దాదాపు రూ.50 కోట్ల అంచనా వ్యయంతో త్రాగునీటి సరఫరా పైపుల లీకేజీల నియంత్రణకు, కాలువల్లో చెత్తా చెదారాన్ని తొలగించి పారిశుద్య పరిస్థితులను మెరుగుపరిచేందుకు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాయంలో రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్ల కమీషనర్లుతో మంత్రి నారాయణ సమావేశమై కార్పొరేషన్ల వారీగా ఆర్ధిక స్దితిగతులను పారిశుద్ద పరిస్దితుల మెరుగుకు, సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. సమావేశ అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 123 మున్సిపాలిటీలు ఉన్నాయని, వాటిలో 17 కార్పొరేషన్లు, 27 నగర పంచాయితీలు మరియు 72 మున్సిపాలిటీలు ఉన్నట్లు తెలిపారు. శుక్రవారం 17 మున్సిపల్ కార్పొరేషనర్లతో సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. సోమవారం నగర పంచాయితీల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. కమీషనర్లతో జరిగిన సమీక్షా సమావేశంలో మున్సిపల్ ప్రాంతాల్లో త్రాగునీరు కలుషీతం కాకుండా ఉండేందుకు పైపుల లీకేజీని 24 గంటల్లో అరికట్టాలని, కాలువల్లోని చెత్తాచెదరాన్ని జూలై మాసాంతాని కల్లా తొలగించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. గతంలో తమ ప్రభుత్వ హయంలో ప్రతి ఇంటికి 24 గంటల పాటు త్రాగు నీరు అందిచటంతో పాటు మురుగునీటి పారుదల పైపులు, మురుగు నీటి శుద్ధి ప్లాంట్లు, వరద నీరు పారుదల కాలువలు ఏర్పాటు పనులను చేపట్టం జరిగిందన్నారు. దీని కోసం ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు ద్వారా రూ.5350 కోట్లు కేటాయించామన్నారు. అయితే ఈ నిధుల్లో గత ప్రభుత్వం కేవలం రూ.429 కోట్లను మాత్రమే వెచ్చించి మిగిలిన నిధుల వినియోగానికి రాష్ట్ర వాటాను కేటాయించ కుండా నిరుపయోగంగా వదిలేసిందన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయి ఉంటే కనీసం 50 శాతం మున్సిపాలిటీల్లో త్రాగు నీటి సమస్య ఉండేది కాదన్నారు. ఈ నెలాఖరు కల్లా ఈ ప్రాజక్ట్ అమలు గడువు కూడా ముగియనుందన్నారు. ఈ ప్రాజక్టు క్రింద మిగిలిన నిధులను ఉపయోగించుకునేందుకు ప్రాజక్టు కాలపరిధిని పెంచాలని కోరుతూ ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకుకు లేఖ కూడా రాయడం జరిగిందన్నారు. లక్ష లోపు జనాభా ఉన్న నగర పంచాయితీల్లో మౌలిక వసతుల మెరుగుకు అమృత ప్రాజక్టులను తమ ప్రభుత్వ హయంలో చేపట్టగా, గత ప్రభుత్వం ఆ ప్రాజక్టులను కూడా నీరుగార్చిందన్నారు. అమృత పథకం కింద కేటాయించిన నిధులు రూ.3362 కోట్లలో కేవలం రూ.2213 కోట్లను మరియు అమృత 2 పథకం కింద కేటాయించిన నిధులు రూ.8078 కోట్లలో కేవలం రూ.360 కోట్లను మాత్రమే గత ప్రభుత్వం వెచ్చించి మిగిలిన నిధుల వినియోగానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇవ్వకుండా మున్సిపాలిటీలకు వచ్చే నిదులను ఇతర పథకాలకు మళ్లించడం జరిగిందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి ఈ పథకాల పునరుద్దరణకు రాష్ట్ర వాటాని విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో వచ్చే వంద రోజుల్లో 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామన్నారు. విజయనగరం, సాలూరు ప్రాంతాల్లో స్దలాల సమస్యను కూడా పరిష్కరించడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వ హయంలో దేశంలోనే ఆదర్శంగా ఉండే విధంగా టిట్కో గృహాలను నిర్మించడం జరిగిందని, అయితే గత ప్రభుత్వం ఈ వ్యవస్దను కూడా నిర్వీర్యం చేసిందని, ఈ ప్రాజక్టు పూర్తి స్దాయిలో స్టడీ చేసి ప్రాజక్టు స్దితి గతులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరగుతుందని మంత్రి నారాయణ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ది శాఖ ప్రత్యేక కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, ఏపి అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలఫ్ మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డి.హరిత తదితరలు పాల్గొన్నారు.

# ఆపన్నులకు అండగా 'ప్రజాదర్బార్'

## - ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి లోకేష్



**అమరావతి, జూన్28, ప్రభాతవార్త ప్రతినిధి:** కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచేందుకు మంత్రి లోకేష్ ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి ప్రజలనుంచి వినతులు వెల్లువెత్తుతున్నాయి. తమ సమస్యలు చెప్పుకునేందుకు మంగళగిరి నియోజకవర్గంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి ప్రజలు ఉండవల్లిలోని మంత్రి లోకేష్ నివాసానికి వస్తున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉదయం నుంచే లోకేష్‌ను నేరుగా కలిసి సమస్యలు విన్నవించేందుకు బారులు తీరారు. ప్రతి ఒక్కరి సమస్యను విన్న మంత్రి లోకేష్ ఆయా సమస్యల పరిష్కారానికి తగినచర్యలు తీసుకుంటామని వారికి భరోసా నిచ్చారు. సమస్యలను సంబంధిత శాఖలకు పంపి సత్వర పరిష్కారానికి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.విశాఖజిల్లా గాజువాక మండలం దువ్వాలో రూ.4కోట్ల విలువైన తమ 84 సెంట్ల భూమిని గత వైకాపా ప్రభుత్వ అండతో దేవెళ్ల వెంకటరమణ, రావి సత్యనారాయణ కబ్జా చేశారని, తమకు న్యాయం చేయాలని గాజువాక మండలం డ్రైవర్ కాలనీకి చందిన చూచుకొండ శ్రీనివాసరావు, జాగరపు తాతారావు మంత్రి లోకేష్‌ను కలిసి విజ్ఞపినత చేశారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాధ్ , సిఐ బి శ్రీనివాసరావు అండతో ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి సదరు భూమిని ఆక్రమించారని వాపోయారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ షాక్‌తో రెండు చేతులు కోల్పోయిన తనకు వికలాంగ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం యర్రబాలెంకుచెందిన తాటిబోయిన రవీంద్ర నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు.

# జగన్ కాపాడకుండా ఉంటే... 'పిన్నెల్లి' పాపాల పుట్ట ఎప్పుడో పగిలేది:ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జూన్28,ప్రభాతవార్త:** పల్నాడులో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పెంచి పోషించింది, ఇంతకాలం కాపాడింది మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డేననిమాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లడుతూప్రభుత్వం మారటంతో రాష్ట్రంలో రౌడీ మూకలకు కాలం చెల్లిందనటానికి పిన్నెల్లి అరెస్ట్‌తో సరైన సంకేతం పంపించినట్లయిందని ప్రత్తిపాటి అన్నారు. ప్రజలందరిని భయం గుప్పిట్లోకి నెట్టి, ఆ భయమే పెట్టబడిగా వేలకోట్లు సంపాదించుకొని, ఎంతోమంది తెలుగుదేశం పార్టీ వారి రక్తం కళ్లచూసిన రాక్షసుడు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. మూడున్నర దశాబ్దాలుగా ఉమ్మడి గుంటూరుజిల్లా రాజకీయాలను చూస్తున్న తనకే గత ఐదేండ్లుగా మాచర్ల నియోజకవర్గంలో నెలకొన్న దారుణ పరిస్దితులు భీతి కలిగించాయన్నారు.

# పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్ చేస్తున్న వారిపై ఉక్కుపాదం

## - బియ్యం అక్రమ నిల్వల గోడౌన్లపై మంత్రి తనిఖీలు - అక్రమ రవాణా చేస్తున్న వారిని కఠినంగా శిక్షిస్తాం : రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 28, ప్రభాతవార్త :** పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని క్షేత్రస్థాయిలో రీసైకిలింగ్ చేసి విదేశాలకు తరలించే వారిపై సమగ్ర విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రా ష్ట్ర పౌర సరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లాలో పర్యటలో భాగంగా శుక్రవారం ఆయన రాష్ట్ర పౌర సరఫరాల విసి, ఎండీ వీర పాండ్యన్, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్‌రెడ్డి, జిల్లా పౌర సరఫరాలు, రెవెన్యూ, లీగల్ మెట్రాలజీ తదితర శాఖల అధికారులతో కలిసి కాకినాడ పట్టణం పరిధిలోని పోర్ట్ ఏరియా, కాకినాడ రూరల్, ముమ్మిడివరం నియోజకవర్గాల్లోని బియ్యం గోదాములు, ఆగ్రో ఇండస్ట్రీలను తనిఖీ చేసి, నమూనాలను సేకరించారు. తొలుత పోర్ట్ ఏరియాలో ఉన్న విశ్వప్రియ బియ్యం గోదాము, బీచ్ రోడ్డులోని సాటక్స్ ఇండియా రవీంద్ర బియ్యం గోదాము, మానస ఎక్స్ పోర్ట్, డిఎస్ఎన్ బియ్యం గోదాము, కరప మండలం నడకుదురులోని లావన్ ఇంటర్నేషనల్ బియ్యం గోదాము, చల్లంగిలోని సరళ ఫుడ్స్, తాళ్ళరేవు మండలం యానం రోడ్డు చల్ల ంగిలోని విష్ణు పట్టాభిరామ ఫుడ్స్, ఆగ్రో ఇండస్ట్రీ, చోల్లంగి విశ్వగోదాము, తురంగిలోని వివిఎస్ రాజు సన్స్ తదితర బియ్యం గోదాములను అధికారులతో కలిసి బియ్యం నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రెండు రోజుల కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా ఉదయం నుంచి 10 బృందాలు కాకినాడ పట్టణం, కాకినాడ గ్రామీణం, ముమ్మిడివరం నియోజకవర్గాల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో బియ్యం నిల్వల కేంద్రాలను తనిఖీలు చేయడం జరిగిందన్నారు. పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని క్షేత్రస్థాయిలో రీసైకిలింగ్ చేసి అక్రమంగా విదేశాలకు తరలించే వారిపై సమగ్ర విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. క్షేత్రస్థాయిలో వినియోగదారులకు ప్రభుత్వం ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని నూటికీ నూరు శాతం నిజాయితీగా చేరేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి నష్టం కలిగించేలా పనిచేస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తనిఖీలు నిర్వహించిన పది ప్రాంతాల్లో ఏడు చోట్ల పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్ చేసు న్నట్లు స్పష్టమైన ఆధారాలు దొరికాయన్నారు. వీరందరి మీద సెక్షన్ 6ఏ, లీగల్ మెట్రాలజీ శాఖ ద్వారా కేసులు బుక్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కాకినాడ ప్రాంతాన్ని మాఫియాకు అడ్డాగా తయారు చేశారని, 2019-24 మధ్య చాలా మార్పు చోటు చేసుకుందన్నారు. పిడిఎస్ బియ్యానికి సంబంధించి క్షేత్రస్థాయిలో జరుగుతున్న అక్రమాలను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసే దిశగా అడుగులు వేయడం ప్రారంభించామని మంత్రి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు నిజాయితీగా పనిచేసి, ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. నమోనాలు సేకరించి, ఆధారాలు దొరికిన చోట స్టాక్ సీజ్ చేయాలని అధికారులను ఆదేశించామన్నారు.

# జ్ఞానప్రసూనాంబకు ప్రత్యేకాలంకారాలు

**శ్రీకాళహస్తి,జూన్ 28 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు, అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వ హించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు. ఇటీవల ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. శుక్రవారం అమ్మవారిని దర్శించు కొనుటకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు.శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది.ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణా మూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించ బడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు.

# వర్షప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి : హోంమంత్రి అనిత

**విజయవాడ, జూన్ 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గత రెండురోజులుగా ద్రోణి ప్రభావంతో భారీవర్షాలు కురుస్తున్నాయని, వర్షప్రభావిత ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి విపత్కర పరిస్తితులు సంభవించినా ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాలని రాష్ట్రహోం, విపత్తుల నిర్వహణాశాఖామంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రవిపత్తుల నిర్వహణసంస్థ కార్యాలయం నుండి శుక్రవారం ఉదయం వర్షప్రభావిత జిల్లాల కలెక్టర్లు, డిఆర్వోలతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎడతెరిపిలేకు ండా కురుస్తున్న వర్షాలకు ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవైనా సమస్యలు ఉంటే తక్షణం తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. వాతావరణశాఖ అధికారుల సూచనల మేరకు రుతుపవన ప్రభావంతో భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని ఇలా జరిగితే పలు చోట్ల వరదలు వచ్చే ప్రమాదం ఉందని, ఇటువంటి పరిస్తితులు వస్తే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, సహాయక బృందాలను సిద్దంగా ఉంచుకోవాలన్నారు. కృష్ణా, గోదావరినదుల పరివాహక ప్రాంతాల్లో అధికారులు ఎప్పటికప్పుడు నదిలో నీటిప్రవా హాన్ని గమనిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విపత్కర పరిస్తితులు ఎదురైతే వాటిని ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాలని అధికారులకు హోంమంత్రి సూచించారు. విపత్తుల నిర్వహణ శాఖ డైరెక్టర్ శ్రీరోణంకి మాట్లాడారు.

29-6P7exHMNWJQE.qxd:29-6P7exHMNWJQE.qxd 01/01/01 7:16 AM Page 1



# యేడాదిలోగా ఉన్నత విద్యావ్యవస్థ సమూల ప్రక్షాళన

### -యూనివర్సిటీల ర్యాంకింగ్ మెరుగుదలకు ప్రణాళిక
### -'విద్యాదీవెన', 'వసతి దీవెన' బకాయిలపై మంత్రి లోకేష్ ఆరా



శుక్రవారం రాత్రి సమీక్షా సమావేశంలో మంత్రి లోకేష్

**అమరావతి, జూన్28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడాదిలోగా ఉన్నత విద్యావ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. కాలేజీలు, యూనివర్సిటీల్లో చేపట్టాల్సిన మార్పులు, ప్రమాణాల మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై ఉన్న విద్య అధికారులతో మంత్రి లోకేష్ శుక్రవారం సుదీర్ఘంగా సమీక్ష చేపట్టారు. యూనివర్సిటీలు, డిగ్రీ కళాశాలల్లో అధ్యాపక పోస్టుల భర్తీకి చేపట్టాల్సిన చర్యలు, ఉనత్న నైపుణ్యత పెంచటానికి పాఠ్యాంశాల్లో మార్పులు, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజులు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్‌కళాశాలల మౌలిక వసతుల కల్పన, అడ్మిషన్ల పెంపుదలకు తీసుకోవాల్సిన చర్యలు , రూపా నిధుల వినియోగం తదితర అంశాలపై సమావేశంలోమంత్రి లోకేష్ చర్చించారు. ఉన్నత విద్యలోసమూల మార్పులు తెచ్చి, యూనివర్సిటీల ర్యాంకింగ్స్ పెంచాలన్నది సిఎం చంద్రబాబు లక్ష్యమని, ఈసందర్భంగా మంత్రి తెలిపారు. పరిశ్రమల అవసరాలకు ఉపయోగపడే విధంగా కరిక్యులమ్ ఆఫ్ గ్రేడేషన్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇంజనీరింగ్ నాలుగేళ్లు చదివిన విద్యార్థికి ఉద్యోగం రాని స్కిల్స్, అమీర్‌పేటలో నాలుగు నెలల శిక్షణ పొంది వస్తున్నాయన్నారు. అలాంటి అవసరం లేకుండా కళాశాలల్లోనే శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. మెరుగైన ప్రమాణాల కోసం దృఢ సంకల్పం ఉండాలన్నారు. ఈజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఉండాలన్నారు. క్రమశిక్షణ, నిజాయితీతో పనిచేసి ప్రమాణాల పెంపుదలకు కృషిచేద్దామని అధికారులను కోరారు. ఉన్న విద్యకు సంబందించిన ఆస్తుల విభజనపై నోట్ తయారు చేయాలని అన్నారు.

**యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు:** యూనివర్సిటీల ర్యాంకింగ్‌లు పడిపోవటానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూనివర్సిటీల రేటింగ్‌ను పెంచేందుకు ప్రణాళికాబద్ధంఆ చర్యలు చేపట్టాలన్నారు. న్యాయమైన వివాదాలను పరిష్కరించి రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. డిగ్రీకళాశాలల్లో అధ్యాపక బదలీలు పారదర్శకంగా జరగాలన్నారు. ఎపిపిఎస్సీలో నిర్వహించాల్సిన రీక్షల వివరాలపైనా సమావేశంలోచర్చించారు. గత పదేళ్లలో డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్ల వివరాలపై నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు. విద్యా ప్రమాణాల పెంపుదలకు ఏం చర్యలు తీసుకోవాలో అధ్యయనం చేసి వివరాలను సమర్పించాలని కోరారు.

**'విద్యాదీవెన', 'వసతి దీవెన' బకాయిలపై ఆరా** డైరెక్టు ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం తొలగించి, గత ప్రభుత్వం విదాదీవెన, వసతి దీవెన పథకాలను ప్రవేశపెట్టి, విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని మంత్రి తెలిపారు. ఈ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 6లక్షలమంది విద్యార్థుల సర్టిఫికెట్లు కళాశాలల్లో నిలిచిపోయాయని, విద్యాదీవెన, వసతి దీవెన కింద వైకాపా ప్రభుత్వం రూ.3,480 కోట్ల బకాయిలు పెట్టిందన్నారు. ఆయా విద్యాసంస్థలతో మాట్లాడి ముందు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించటానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యదర్శి సౌరభ్‌గౌర్, ఇంటర్మీడియెట్ విద్యకమిషనర్ పోలా భాస్కర్, ఉన్నత విద్య మండలి ఛైర్మన్ కె.రామ్మోహనరావు,

ఎపి హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ సెక్రటరీ సూర్యచంద్రారావు తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలి : సిపిఎం రాష్ట్ర, జిల్లా బృందం డిమాండ్

**జగ్గయ్యపేట, జూన్ 28, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో డయేరియా కారణంగా మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల వంతున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, కృష్ణా జలాలను నియోజకవర్గ గ్రామాలకు పంపిణీచేసేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలని సిపిఎం రాష్ట్ర, జిల్లా బృందం ప్రతినిధులు డిమాండ్‌చేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో డయేరియా విస్తరించిన గ్రామాల్లో సిపిఎం రాష్ట్ర, జిల్లా బృందం ప్రతినిధులు శుక్రవారం పర్యటించి మృతుల కుటుంబాలను పరామర్శించారు. వైద్య చికిత్స పొందుతున్న బాధితులను కలుసుకుని అందుతున్న వైద్యసేవలను పరిశీలించారు. ఈసందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, సుబ్బరావమ్మ, ఎన్‌టిఆర్ జిల్లా సిపిఎం కార్యదర్శి డివి కృష్ణ మాట్లాడుతూ మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ లోపాల కారణంగా అనారోగ్యాలు పెరిగిపోతున్నాయని, నియోజకవర్గంలోని పలు గ్రామాలు సురక్షిత మంచినీటిని పొందలేకపోతున్నాయని విచారం వ్యక్తంచేశారు. షేర్‌మహ్మద్‌పేట గ్రామ పంచాయితీలో ఎనిమిది మంది కార్మికులు పనులకు రావాల్సివుండగా వారికి సరిగా వేతనాలు చెల్లించకపోవటం వలన ఐదుగురు పనులకు రావటంలేదని ముగ్గురు కూడా పనిచేసేందుకు అవసరమైన వస్తువులు కూడా లేవని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రాకపోవటం వలన పంచాయితీల్లో ఏవిధమైన పనులు చేయలేని దుస్థితి నెలకొందన్నారు. జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల్లో దాదాపు మూడు వందల మంది డయేరియా బారినపడ్డారని, వీరిలో 150 మంది పలు వైద్యశాలల్లో చికిత్స పొందారని, కొందరు ఇండ్ల వద్ద చికిత్స పొందుతున్నారని, డయేరియా కారణంగా ఆరుగురు మృతి చెందారని వివరించారు.



డయేరియా మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న సిపిఎం రాష్ట్ర, జిల్లా బృందం ప్రతినిధులు

జగ్గయ్యపేట వత్సవాయి మండలాల్లోని 17 గ్రామాలు, జగ్గయ్యపేట పట్టణంలోని 16 వార్డుల్లో డయేరియా ప్రబలిందన్నారు. కాగా నేతల పర్యటనలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు చిరుమామిళ్ళ హనుమంతరావు, జగ్గయ్యపేట పట్టణ, మండల కార్యదర్శి సోమోజు నాగమణి, పట్టణశాఖ కార్యదర్శి దాసరి నాగేశ్వరరావు, నేతలు కోట కృష్ణ, కాకనబోయిన లింగారావు, షేక్ గౌస్‌మియా, కోట రవికుమార్, రావెళ శేషు, ఎస్ రామనాథం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పాలనలో పెరుగుతున్న ఆర్థిక అంతరాలు

### మతనోన్మాదులను హెచ్చరించిన ఎన్నికల ఫలితాలు
### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జాతీయ కార్యదర్శి నారాయణ




శుక్రవారం ఖమ్మం గిరిప్రసాద్‌భవన్‌లో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 28, ప్రభాతవార్త:** బిజేపి పాలనలో దేశంలో ఆర్ధిక అంతరాలు పెరిగిపోతున్నాయని అతి కొద్ది మంది చేతుల్లో దేశ సంపద పోగుబడుతుందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ఆరోపించారు. భవిష్యత్తులో భారత ఆర్థిక వ్యవస్థ కొందరి గుప్పెట్లో చేరడం ద్వారా ఆర్థి కంగా దేశం ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం ఖమ్మం గిరిప్రసాద్‌భవన్‌లో పోటు ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నారాయణ మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులు, మోడీ అనుకూల సంస్థలు కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొడుతుంటే మరో పక్క పేదలు మరింత పేదలు అవుతు న్నారని ఆయన ఆరోపించారు. ఈ ఎన్నికలు మతోన్మాద శక్తులకు హెచ్చరిక లాంటివని నారాయణ తెలిపారు. బలమైె ప్రతిపక్షం లోక్‌సభలో ఉండడాన్ని సిపిఐ స్వాగతిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రధాన సమస్యల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించాలి వారు సూచించారు. భారత కమ్యూనిస్టు పార్టీ విస్తరణ బలోపేతంపై దృష్టి సారించనున్నామని నారాయణ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ క్యాడర్‌ను సంసిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టగా ఈసమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో బాలుడు మృతి

**పటాన్‌చెరు, జూన్ 28, ప్రభాతవార్త:** గ్రామ సంహాలైన కుకలు న్నపిల్లలపై దాడులు చేస్తూ ప్రాణాలను తీస్తున్నాయి. శక్రవారం ఒకేరోజు వేర్వేరు ప్రాంతాలలో ఇద్దరు చిన్నారులపై కుక్కలు దాడిచేయడంతో ఒక బాలుడు మృతి చెందగా, మరోపసికందు తీవ్రగాయాలపాలైంది. సంగారెడ్డి ల్లా పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇస్నా పూర్‌లో విశాల్(8)పై కుక్కలు దాడిచేయగా మృతి చెందాడు. ఇస్నాపూర్‌లోని మహీధర వెంచర్‌లో బీహార్‌కు చెందిన విశాల్ తల్లితండ్రులు లేబర్ క్యాంపులో ఉంటున్నారు.

# చల్లపల్లి ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌ను సందర్శించిన నారా భువనేశ్వరి

### - అనాథలు, పేదపిల్లలకు విద్యాబోధన చేస్తున్న ఎన్టీఆర్ ట్రస్టు
### - పిల్లలతో భోజనం చేసి, యోగక్షేమాలు తెలుసుకున్న భువనేశ్వరి

**అమరావతి, జూన్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** చల్లపల్లిలోని ఎన్టీఆర్‌మోడల్ స్కూల్‌ను గురువారం సిఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్‌ట్రస్టీ భువనేశ్వరి సందర్శించారు. ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో అనాథలు, పేద పిల్లలకు ఉచితంగా విద్య, వసతి కల్పిస్తోంది. సుమారు 400 మందికి పైగా విద్యార్థులకు అమ్మానాన్న అన్నీ అయి ఈ విద్యాలయం చదివిస్తోంది. చాలా రోజుల తర్వాత పిల్లల మధ్య భువనేశ్వరి ఆనందంగా గడిపారు. ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీగా సేవాస్ఫూర్తిని చాటుకుంటున్నారు. విద్య, వైద్య రంగాల్లో పేదపిల్లలకు సాయం అందంచటంలో భువనేశ్వరి మేటిగా రాణించారు. ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులను ఆదుకోవటంలో ముందుండేలా ఎన్టీఆర్ ట్రస్టును నిలిపారు. బ్లడ్ బ్యాంక్, ఎన్టీఆర్ స్కూల్స్ ద్వారా సేవా ప్రస్థానం కొనసాగిస్తున్నారు. కాగా విద్యార్థులను చూడాని శుక్రవారం చల్లపల్లి ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌ను భువనేశ్వరి సందర్శించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిబ్బందితో ఆత్మీయంగా మాట్లాడి ఫొటోలుదిగారు. పిల్లలందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ హత్తుకున్నారు.



చల్లపల్లిలోని ఎన్టీఆర్ మోడల్ స్కూల్ నిర్వాహకులతో నారా భువనేశ్వరి

సౌకర్యాలు ఎలా ఉన్నాయని అని ఆరా తీశారు. అమ్మఒడిని చేరిన పిల్లల తీరుగా అందరూ భువనేశ్వరిని చుట్టుముట ్టారు. వారితోనే భువనేశ్వరి కలిసి భోజనం చేశారు. చక్కగా చదువుకుని ఎన్టీఆర్ స్కూల్ విద్యార్థులమని గర్వంగా చాటిచెప్పాలని ఉద్బోధించారు. చాలా రోజుల తర్వాత హాయిగా, నవ్వుతూ, పిల్లలతో కాలక్షేపం చేసి, అపరమితమైన ఆనందంతో పిల్లలకు వీడ్కోలు పలికారు. ఈ పర్యటనలో ఎన్టీఆర్ ట్రస్టు సిఒఓ గోపి అడుసుమల్లి, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ హయాంలో అప్రకటిత ఎమెర్జెన్సీ పాలన

### నల్ల చట్టాలతో రైతులపై అణిచివేత ధోరణి
### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** దేశంలో పేదరికనిర్మూలనకు జాతీయకరణ చేసిన ఇందిరకు వ్యతిరేకంగా అరచకశక్తులు పెట్రేగిపోతుంటే యాభై సంవత్సరాల క్రితం భారతదేశంలో సామాజిక న్యాయం వర్ధిల్లడానికి తప్పని సరి పరిస్థితిలో ఇందిరాగాంధీ అత్యవసరపరిస్థి విధిం చారని 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ప్రయోజనం కోసం అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తూ అంతకంటే వందరెట్లు పేదలపై పీడనను కొసాగి స్తున్నదని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బంగ్లాదేశ్ విముక్తి, బ్యాంకుల జాతీయకరణ, భూసంసర్కరణలు చేసి ఇందిరాగాంధీ గరీబీ హఠావో అనే నినాదంతో దేశంలో సుస్థిర ప్రగతి సాధించడానికి పంచవర్ష ప్రణాళికలను ఆమె సమర్థంగా ఆచరించిందని గుర్తుచేశారు. చైనా మీద యుద్ధం చేసి చైనా ఆదీనంలో ఉన్న భూమిని తిరిగి ఇందిర కైవసం చేసుకుంది ఇందిరగాంధీని మీ వాజ్‌పాయి అపర దుర్గా అని అభివర్ణించారని చరిత్రను గుర్తుచేశారు. మోడీ నల్లచట్టాలు చేసి రైతులను ఇబ్బంది పెట్టారు. నోట్ల రద్దుచేసి ప్రజలను వీధులో నిలిపి ఆయన అనుయాయులకు మాత్రం కొత్తనోట్లు కంటైనర్లు పంపించాడు అని ఆరోపించారు. దేశభక్తులం అంటూ చెప్పుకొనే మీరు పుల్వామా దాడివెనుక కారణం ఆనాటి మీగవర్నర్ చేసిన ఆరోపణలపై పార్లమెంట్‌లో చర్చబెడుదాం మోడీసిద్ధమా అని అని జగ్గారెడ్డి సవాల్ విసిరారు. ఘోర్రాఘటన పై పార్లమెంట్‌లో సమాధానం ఇస్తారా అని జయప్రకాశ్ నిలదీశారు. మోడీ సిఎం గా ఉన్నప్పుడు రెండువేల మంది చనిపోయారు. కానీ ఇందిరాగాంధీ దేశ హితం కోసం ఎమర్జెన్సీ పెట్టారు ఆమె తరువాత కూడా మళ్ళీ 353 ఓట్లతో గెలుపొందారు అని చరిత్రను వివరించారు. దేశంలో రెండు జాతీయ పార్టీలు ఉన్నాయి అయితే కాంగ్రెస్‌కు అధికారం ఉన్నా లేకపోయినా ఇందిరవారసుల నాయకత్వం శాశ్వతంగా ఉంటుందని కానీ మోడీ ప్రధానమంత్రి దిగిపోగానే ఆయన నాయకత్వం పోతుందని ఎకసెక్కాలు చేశారు. బిజెపి ఒక ఎమర్జెనీపై మాట్లాడితే మేం నరేంద్రమోడీ అప్రకటిత ఎమర్జెన్సీతో చేసిన దురాగతాలను వందను ఉదహరిస్తామని హెచ్చరించారు. పిసిసి అధ్యక్షుడు ఎవరు అనే అంశంపై నాతో ఎవరు సంప్రదించలేదని అన్నారు, రాహుల్ గాంధీభవన్‌లో అటెండర్‌గా ఉండాలని నన్నుకోరితే అలాగే కొనసాగుతానని ఆయన తెలిపారు. నేను భవిష్యత్ పదేళ్ళలలో టిపిసిసి అధ్యక్షుడిని అవుతాను ముఖ్యమంత్రిగా కూడా అవుతానని ఆయన అన్నారు.



# వేగవంతంగా 'ప్రజావాణి' సమస్యల పరిష్కారం

### రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట), జూన్ 28, ప్రభాతవార్త :** ప్రజావాణికి వచ్చిన సమ స్యలను వీలైనంత వేగంగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి అన్నారు.శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలు ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజా వాణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జి.చిన్నారెడ్డి పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు వారి సమస్యలపై ప్రజావాణీలో దరఖాస్తు చేసుకుంటున్నారని,ఎప్పటి కప్పుడు సమస్యలు పరిష్కారం అయ్యేల చర్యలు తీసుకుంటున్నామన్నారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలు చిన్నారెడ్డిని, ప్రజాభవన్ అధికారులను కల్సి వినతి పత్రాలు అందజేసారు.శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 494 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో రెవెన్యూ వం ైమైన సమస్యలకు సంబంధించి 125,హౌసింగ్ 43, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 71, హోంశాఖకు సంబంధించి 45,పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖకు సంబంధించి 47, ఇతర శాఖలకు సంబంధించి 48 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్యాదేవరాజన్ ఇతర అధికారులు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతోపాటు వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను జెన్‌కో ద్వారానే నిర్మించాలి

### ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండికి, రోనాల్డ్‌రోస్‌కు పవర్ ఎంప్లాయీస్ జెఏసి వినతి

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను జెన్కోచేతనే నిర్మించాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు శుక్రవారం విద్యుత్ జేఏసీ ఛైర్మన్ సాయిబాబు, వైస్ ఛైర్మన్లు వజీర్, అనీల్‌కుమార్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ట్రాన్స్‌కో,జెన్‌కో సిండీ రోనాల్డ్‌రోస్‌ను కలిసి వినతిపత్రం అందజేసింది.ఈసందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఇటీవల టిజీజెన్‌కోకి చెందిన రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌ను మూసేసి సుమారుగా 580 ఎకరాల స్థలాన్ని సింగరేణికి అప్పగించి సింగరేణిచేత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మించాలని ఆలోచిస్తున్నారని దీంతో విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు. కావున ప్రభుత్వం చేపట్టే నూతన ప్రాజెక్టలన్నింటిని వందశాతం ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి జెన్‌కో ద్వారానే నిర్మించాలన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రైవేట్ పరం అవుతాయనుకున్న విద్యుత్ సంస్థలైన ట్రాన్స్‌కో, డిస్ట్రిబ్యూషన్ కంపెనీలను గత కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రభుత్వ రంగంలో కొనసాగించి ప్రజలకు మేలు చేసిందన్నారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంస్కరణలో భాగంగా ట్రాన్స్‌కో,జెన్‌కో డిస్ట్రిబ్యూషన్ కంపెనీలుగా ఏర్పాటు చేసిందని అందులో భాగంగా తెలంగాణ జెన్కో ఆధ్వర్యంలో జల ,థర్మల్ విద్యుత్ కేంద్రాలు నడుపుతున్నారు.

# నాలుగు రోజుల్లో రుణమాఫీ మార్గదర్శకాలు విడుదల

### పాస్‌బుక్ ఆధారంగా రూ.2 లక్షల రుణమాఫీ: సిఎం రేవంత్ వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 28:** రైతులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభవార్త చెప్పారు. రైతురుణమాఫీపై నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల చేయనున్నామని వెల్లడించారు. పంట రుణాల మాఫీకి రేషన్‌కార్డు ప్రమాణికం కాదని స్పష్టం చేశారు. రేషన్‌కార్డు కేవలం కుటుంబాన్ని గుర్తించడం కోసం మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలోని రైతులకు రూ.2లక్షల వరకు మాత్రమే రుణమాఫీ ఉంటుందని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో సిఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. కేంద్ర బడ్జెట్ పెట్టిన రెండు రోజుల తర్వాత రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై దృష్టి పెడతామని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల రెవెన్యూ పెరిగిందన్నారు. ఆర్టీసికి ప్రతి నెలా రూ.350 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. మరోవైపు రైతుబంధు దుర్వినియోగంపై కేబినెట్‌కు వ్యవసాయ శాఖ ఒక నోట్‌ను అందజేసింది. గత ప్రభుత్వ హయాంలో...12 విడతల్లో కలిపి రూ.26వేల 500 కోట్ల ప్రజాధనం దుబారా అయినట్లు గుర్తిం చింది. హైవేలు, వెంచర్లు, బీడు భూములకు కూడా గత ఆరేండ్లలో రూ.18వేల కోట్లు చెల్లించారని తెలిపింది. గత బిఆర్ఎస్ హయాంలో ప్రతి విడత లో.. రూ.2వేల కోట్లకుపైగా దుర్వినియో గం అయినట్లు కాంగ్రెస్ సర్కార్ గుర్తించింది. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా లో ఎలాంటి తప్పిదాలు లేకుండా చర్చలు చేపట్టింది.

# సైబర్ నేరగాళ్లు రూ.18 లక్షలు కాజేస్తే.. సైబర్ క్రైం పోలీసులు 11 నిమిషాల్లో జప్తు చేశారు

### హైదరాబాద్ పోలీసుల మరో ఘనత

**హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** మీరు బుక్ చేసిన కొరియర్‌లో డ్రగ్స్ వుంది, దీనికి సంబంధిం చిన పత్రాలు పంపుతున్నాము, వెంటనే చూడండి, మీపై ముం బాయిలో కేసు నమోదయ్యింది, దీనిపై పోలీసులు లైన్‌లో వున్నారు, స్కైప్ ద్వారా మాట్లాడండి, అంటూ హైదరాబాద్‌కు చెందిన ఓ సాఫ్టవేర్ ఉద్యోగిని బెదిరించి నిమిషాల వ్యవధిలో 18 లక్షల రూపాయలను కాజేశారు. అయితే బాధితుడు వెంటనే తేరుకుని ఏమాత్రం ఆలస్యం చేయకుండా నేరుగా సైబర్ క్రైం పోలీసుల వద్దకు వెళ్లగా అక్కడ వున్న ఓ కానిస్టేబుల్ దీనిపై ఆరాతీసి సదరు బ్యాంకు ఉద్యోగి నుంచి 18 లక్షల నగదును కాజేసిన సైబర్ నేరగాళ్ల బ్యాంకు ఖాతాలో వున్న డబ్బును కేవ లం 11 నిమిషాలలో జప్తు చేశారు. సైబర్ నేరగాళ్ల ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ వారి మోసాలకు చెక్ పెడుతున్న హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు సాధించిన ఈ విజయం గురువారం జరిగింది. సైబర్ క్రైం డిసిపి ధార కవిత దీనికి సంబంధించిన వివరాలను శుక్రవారం మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి (31)కి గురువారం సాయంత్రం 6.30 గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఫెడ్ ఎక్స్ కొరియర్ ఏజెన్సీ నుంచి మాట్లాడుతున్నట్లు తెలిపారు. మీరు ముంబాయి నుంచి ఇరాన్‌కు పంపిన కొరియర్‌లో మాదకద్ర వ్యాలు భారీగా వున్నాయి, ఇలా చేయడం అక్రమం, నేరం అని బెదిరించారు. దీనిపై ముంబాయి సైబర్ క్రైం పోలీసులతో స్కైప్ ద్వారా వెంటనే మాట్లాడండి అంటూ బెదిరించారు. అనంతరం ఈ కేసు నుంచి బయట పడాలంటే 18 లక్షల రూపాయలు చెల్లించండి అంటు హెచ్చరించారు. దీంతో బెదిరిపోయిన సదరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని అంబర్‌పేట్‌లోని ఐసిఐసిఐ బ్యాంకు నుంచి తనకు తెలిసిన మేనేజర్ ద్వారా అత్యవసరంగా 18 లక్షల రూపాయల రుణం తీసుకుని తనను బెదిరించిన వ్యక్తులకు ఫోన్‌ద్వారా వారు చెప్పిన ఖాతాలకు పంపాడు. దీని తరువాత బాధితుడికి ఎందుకో అనుమానం కలిగి దీనిపై వెంటనే సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు.

ఆ సమయంలో అక్కడ డ్యూటీలో వున్న కానిస్టేబుల్ శ్రీకాంత్ నాయక్ బాధితు డి ఫిర్యాదు స్వీకరించి పై అధికారులకు సమాచారం అందించి కేసు నమోదు చేశాడు.

ఎన్‌సిఆర్‌పి పోర్టల్ ద్వారా బాధితుడి రూ. 18 లక్షలపై ఆరా తీయగా ఉత్తరాది రాష్ట్రాలకు వెళ్లినట్లు తేలింది.

# అసెంబ్లీ, పరిపాలనలో భాగస్వామ్యం కోసం నూతనంగా ఎన్‌పిజెఎఫ్ ఆవిర్భావం

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్ని కులాలకు అసెంబ్లీలో, పరిపాలనలో భాగస్వామ్యం లభించాలనే అశయంతో 'నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్' (ఎన్‌పిజెఎఫ్) ఆవిర్భవించింది. ఈ మేరకు ఈ ఫ్రంట్‌ను ఈ నెల 26న ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి రోజున ఏర్పా టు చేసినట్లు ఫ్రంట్ ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస ్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫ్రంట్ ఛైర్మన్ వి.జి.ఆర్.నారగోని మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఏక ్దాటిగా రెడ్లు, వెలమ కులస్తులు మాత్రమే పరిపాలన కొనసాగిస్తూ ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో రాజకీయంగా మార్పు జరగాలని, కొత్త విప్లవం రావాలని, అన్ని కులాలకు అసెంబ్లీలో, పరి పాలనలో ప్రాతినిధ్యం రావాలని, సీట్లు ఇవ్వని పార్టీలకు ఓట్లు నిరాకరించాలని సూచించారు. ఓట్లు నిరాకరణ ఉద్యమాన్ని జులై 15వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున సభలు, సమావేశాల ద్వారా నిర్వహిస్తామన్నారు.

# కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం తీర్మానాలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 28, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం గోల్కొండ క్రాస్‌రోడ్స్‌లో సంఘం రాష్ట్ర కార్యాలయంలో కార్యవర్గసమావవేశం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంవి.రమణ మాట్లా డుతూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు చేయాలని, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఇప్పటికే వినతిపత్రాలు ఇచ్చినా ఇంతవరకు ఎలాంటి పురోగతి లేదని, వృత్తిలో ప్రమాదం వల్ల వందలాది మంది గీత కార్మికులు చెట్టుపై నుంచి పడి 520 మంది ప్రమాదానికి గురి కాగా ఇందులో 76 మంది చనిపోవడం, మరికొంత మంది దివ్యాంగుల య్యారని, ప్రమాదాలు జరుగుతున్నా నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా నెలరోజుల్లోపు ఇస్తామన్నారు, ఆరునెలలు కావస్తున్నా ఇవ్వలేదన్నారు.

50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి రూ.4వేలు పెన్షన్ ఇవ్వాలని, ఏజెన్సీ ఏరియాలలో సొసైటీలను పునరుద్ధరించి సంక్షేమ పథకాలు వారికి వర్తింపచేయాలని సమావేశం తీర్మానించింది.

29-6pg10.qxd:29-6pg10.qxd 01/01/01 7:18 AM Page 1



# నేడే విశ్వ సమరం




## టి-20 ప్రపంచ విజేత ఎవరు?

### భారత్, దక్షిణాఫ్రికా మధ్య భీకర పోరు

### తుది అంకానికి వరల్డ్ కప్ 9వ ఎడిషన్

**న్యూఢిల్లీ:** క్రికెట్ సామ్రాజ్యంలో విశ్వ విజేతకై భీకర పోరు జరగనుంది. నేడు భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య వరల్డ్ కప్ ఫైనల్ పోరుకు సిద్ధమైంది. దీంతో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9 టోర్నీ తుది అంకానికి చేరుకోనుంది. బార్బడోస్ వేదికగా 29వ తేదీ రాత్రి 8 గంటలకు ఫైనల్లో మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇందులో అమీతుమీ తేల్చుకునేందుకు టీమిండియా, దక్షిణాఫ్రికా సంసిద్ధులయ్యాయి. వీరిలో ఎవరు ప్రపంచ ఛాంపియన్ ఎవరనేది ఉత్కంఠత నెలకొంది. కాగా ఐసిసి టి-20 వరల్డ్ కప్ టోర్నీలు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకూ 8 ఎడిషన్లు పూర్తయ్యాయి. ప్రస్తుతం 9వ ఎడిషన్ కొనసాగుతోంది. పూర్తయిన 8 ఎడిషన్లలో భారత్ ఒక్కసారి మాత్రమే ఛాంపియన్‌గా నిలిచింది. రెండోసారి వరల్డ్ కప్‌ను మళ్లీ సాధించుకోలేకపోయింది. టి-20 వరల్డ్ కప్ టోర్నీలు ప్రారంభమైనప్పటి నుండీ 8 ఎడిషన్లలో టీమిండియా తన మొదటి మ్యాచ్‌ల్లో ఓటమి కంటే అత్యధిక పర్యాయాలు విజయాలతోనే ప్రారంభమయ్యాయి. టీమిండియా ప్రపంచ కప్ గెలిచి 13 ఏళ్లు అవుతుంది. 2011లో భారత్ చివరిసారిగా ప్రపంచ కప్ సాధించింది. గత ఏడాది వన్డే వరల్డ్ కప్‌లో ఫైనల్స్‌కు చేరినా ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలై రన్నరప్‌గా నిలిచింది. టి 20 వరల్డ్ కప్ విషయానికి వస్తే పొట్టి ప్రపంచ కప్‌ను టీమిండియా 2007 ఆరంగేట్రం ఎడిషనల్‌లో సాధించింది. ఆ తర్వాత 2014 సంవత్సరంలో జరిగిన ప్రపంచ కప్ టోర్నీలో ఫైనల్‌కు చేరినా శ్రీలంక చేతిలో ఓటమిపాలై అప్పుడు కూడా రన్నరప్‌తో సరిపెట్టుకుంది. మళ్లీ ఇన్నాళ్లకు భారత్‌కు విశ్వ కప్‌ను గెలిచే అవకాశం వచ్చింది. ప్రస్తుత టి 20లో భారత్‌ను విశ్వ విజేతగా నిలపాలని రోహిత్ నాయకత్వంలోని భారత్ టీమ్ గట్టి పట్టుదలతో ఉంది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను చిత్తు చేసి 13 ఏళ్ల విశ్వ విజేతగా నిలవాలని టీమిండియా గట్టి పట్టుదలతో ఉంది. భారత్ జట్టు ఈ టోర్నీలో ఇప్పటి వరకూ అజేయ జట్టుగా కొనసాగుతోంది. అయితే సూపర్-8లో భారత్ కెనడాతో ఆడాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. తదుపరి రెండో సెమీస్‌లో ఇంగ్లండ్‌ను 68 పరుగుల తేడాతో చిత్తు చేసి టీమిండియా ఫైనల్‌కు చేరింది. ఇక దక్షిణాఫ్రికా విషయానికి వస్తే ఈ జట్టు వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరడం ఇదే మొదటిసారి. 1992లో తొలి వన్డే కప్ ఆడిన సఫారీలు ఆ తర్వాత 8 వన్డే ప్రపంచకప్‌లు, 9 టీ 2 ప్రపంచ కప్‌లు ఆడితే తొలిసారి 2024, 9వ ఎడిషన్‌లో ఫైనల్‌కు అర్హత సాధించింది. 33 ఏళ్ల తమ పరిమిత ఓవర్ల క్రికెట్ చరిత్రలో లభించిన తొలి అవకాశాన్ని సఫారీలు అందిపుచ్చు కోవాలని తహతహలాడుతున్నారు. వరల్డ్ గెలవడం దక్షిణాఫ్రికన్ల చిరకాల కోరికగా మిగిలిపోయింది. ఇదిలా ఉంటే మార్క్రమ్ నేతృత్వంలోని దక్షిణాఫ్రికా తొలి సెమీ ఫైనల్లో పలు సంచలనా లకు కారణమైన ఆఫ్గనిస్థాన్‌పై ఘన విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. ఈ టోర్నీలో ఇప్పటి వకూ ఆడిన 8 మ్యాచ్‌లోల్లోన వరుస విజయాలు సాధించిన దక్షిణాఫ్రికా అజేయ జట్టుగా కొనసాగుతోంది.




## ఒక్క రోజే 525 పరుగులతో

# వరల్డ్ రికార్డ్ బ్రేక్

### డాషింగ్ స్టార్ షఫాలీ వర్మ 205తో విధ్వంసం

### చరిత్రను తిరగరాసిన భారత్ అమ్మాయిలు

**న్యూఢిల్లీ:** టీమిండియా మహిళల జట్టు యంగ్ బ్యాటర్ షఫాలీ వర్మ విధ్వంసంతో వరల్డ్ రికార్డ్ క్రియేట్ చేసింది. మహిళల టెస్ట్ మ్యాచ్‌లో ఒక్క రోజులో 4 వికెట్ల నష్టానికి అత్యధికంగా 525 పరుగులతో భారత్ అమ్మాయిలు చరిత్రను తిరగరాశారు. 2002లో బాంగ్లాదేశ్‌పై శ్రీలంక 9 వికెట్ల నష్టానికి 509 పరుగులు స్కోర్ చేయడంతో రికార్డు బద్దలైంది. దీన్ని అధిగమించి భారత్ తొలి రోజే 525 పరుగులు చేసింది. చెన్నై వేదికగా చెపాక్ స్టేడియంలో దక్షిణాఫ్రికాతో శుక్రవారం ప్రారంభమైన ఏకైక టెస్టు మ్యాచ్‌లో మహిళల క్రికెట్‌లోనే డాషింగ్ ఓపెనర్ షఫాలీ అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ సాధించింది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా బౌలర్లను ఉతికి ఆరేస్తూ ఆమె 197 బంతుల్లో 205 పరుగులు, 23 ఫోర్లు, 8 సిక్స్‌లతో చెలరేగిపోయింది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా బ్యాటర్ అనటెల్ 248 బంతుల రికార్డ్‌ను షఫాలీ బ్రేక్ చేసింది. కాగా టీమిండియా నుండి టెస్టుల్లో డబుల్ సెంచరీ సాధించిన రెండో బ్యాటర్‌గా నిలిచింది. 2002లో అప్పటి భారత్ కెప్టెన్ మిథాలీ రాజ్ ఈ మార్క్ అందుకుంది. అంటే దాదాపు 22 ఏళ్ల తర్వాత మహిళల క్రికెట్‌లో టీమ్ ఇండియా బ్యాటర్ డబుల్ సెంచరీ కొట్టింది. ఇక షఫాలీ ఓవరాల్‌గా మహిళా క్రికెట్‌లో టెస్టు డబుల్ సెంచరీ సాధించిన 10వ బ్యాటర్‌గా నిలిచింది. ఇక వన్డే సిరీస్‌లో రెండు సెంచరీలతో మెరిసిన మరో ఓపెనర్ స్మృతి మంధాన శతక గర్జన చేసి రఫ్ఫాడించింది. షఫాలీతో కలిసి స్కోర్ బోర్డును ముందుకు నడిపించింది. ఈ మ్యాచ్‌లో మంధాన 161 బంతుల్లో 149 పరుగులు, 26 ఫోర్లు, 1 సిక్స్‌తో అదరగొట్టింది. అయితే ఒక్క పరుగు తేడాతో కెరీర్‌లో తొలి 150 పరుగులు మిస్ చేసుకుంది. వీరిద్దరూ తొలి వికెట్‌కు 292 పరుగుల భారీ భాగస్వామ్యం నిర్మించారు. ఇది మహిళల టెస్టు క్రికెట్‌లో అత్యధిక తొలి వికెట్ పార్టనర్‌షిప్ కావడం విశేషం. ఇక క్రీజులో హర్మన్ ప్రీత్ సింగ్ 42 పరుగులు, రీచా ఘోష్ 43 పరుగులు, జెమీమా రోడ్రిగ్స్ 55 పరుగులు చేసి జట్టు స్కోరును పెంచడంలో కీలకంగా వ్యవహరించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో దిల్మి టక్కర్ 2 వికెట్లు, క్లర్క్ 1 వికెట్‌ను పడగొట్టారు.

## పోర్చుగల్‌పై జార్జియా విజయం

### ముగిసిన యూరోకప్ లీగ్ దశ మ్యాచ్‌లు



**న్యూఢిల్లీ:** యూరో కప్ ఫుట్‌బాల్ టోర్నీలో పాల్గొంటున్న తొలి సారే జార్జియాజట్టు నాకౌట్ దశకు అర్హత సాధించింది. దీంతో యూరో టోర్నీ లీగ్ దశ మ్యాచ్‌లన్నీ పూర్తయ్యాయి. గ్రూప్ ఎఫ్‌లోభాగంగా జర్మనీలోని గెల్‌సెస్ కిర్చెస్‌లో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో జార్జియా 2-0 గోల్స్ తేడాతో 2016 ఛాంపియ్ పోర్చుగల్ జట్టుపై సంచలన విజయం నమోదు చేసింది. రెండో నిముషంలోనే క్వరాత్‌స్కెలియా గోల్‌తో జార్జియా 1-0తో ఆధిక్యతను సంపాదించింది. ఆ తర్వాత 57వ నిముషంలో లభించిన పెనాల్టీ కిక్‌ను మికడ్జె లక్ష్యాన్ని చేర్చడంతో జార్జియా ఆధిక్యం 2-0కు పెరిగింది. ఆ తర్వాత ఈ ఆధిక్యాన్ని కాపాడుకున్న జార్జియా విజయాన్ని ఖాయం చేసుకుంది. పోర్చుగల్ దిగ్గజ ప్లేయర్, కెవేటన్ క్రిస్టియానో రొనాల్డో 66 నిముషాల పాటు ఆడి ఆ తర్వాత మైదానం వీడాడు. రోనాల్డోను పక్కా ప్రణాళికతో కట్టడి చేయడంలో జార్జియా డిఫెండర్లు సఫలమయ్యారు. జార్జియా చేతిలో ఓడినపపటికీ ఇదే గ్రూప్‌లో ఆడిన తొలి రెండు మ్యాచ్‌ల్లో నెగ్గిన పోర్చుగల్ కూడా ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గ్రూప్ ఎఫ్‌లోని మరో మ్యాచ్‌లో టర్కీ 2-1తో చెక్ రిపబ్లిక్‌ను ఓడించి నాకౌట్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. కాగా యూరో కప్ ఫుట్‌బాల్ టోర్నీ లీగ్‌దశ మ్యాచ్‌లన్నీ పూర్తికావడతో ఈ నెల 29నుండి ప్రిక్వార్టర్ ఫైనల్స్ జరుగనున్నాయి.

## ప్రపంచకప్‌లో రోహిత్ సూపర్ రికార్డ్

**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రపంచ కప్‌లో సూపర్ రికార్డు సాధించాడు. ఐసిసి టి20 వరల్డ్ కప్ చరిత్రలోనే నాకౌట్ మ్యాచ్‌లో అర్ధ శతకం బాదిన తొలి భారత కెప్టెన్‌గా అరుదైన ఘనతను అందుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ కప్, 9వ ఎడిషన్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన రెండో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో 68 పరుగుల తేడాతో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ పోరులో రోహిత్ శర్మ 39 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌ల సాయంతో 57 పరుగులతో హాఫ్ సెంచరీ బాదాడు. దీంతో టి20 వరల్డ్ కప్ నాకౌట్ మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ నమోదు చేసిన మొట్ట మొదటి టీమిండియా సారధిగా నిలిచాడు. 2007 టి20 ప్రపంచకప్ సెమీ ఫైనల్‌లో అప్పటి టీమిండియా కెప్టెన్ ధోనీ 21 బంతుల్లో 36 పరుగులు చేశాడు. ఇప్పటి వరకూ నాకౌట్ మ్యాచ్‌ల్లో భారత్ కెప్టెన్ చేసిన అత్యధిక స్కోర్ ఇదే. ఇప్పుడు రోహిత్ శర్మ ఆ రికార్డును బ్రేక్‌చేశాడు. అలాగే అంతర్జాతీయ టి 20ల్లో అత్యధిక విజయాలు మోదు చేసిన కెప్టెన్‌గాను రోహిత్ శర్మ రికార్డు సృష్టించి తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలోనే అతడు బాబర్ అజామ్ రికార్డును అధిగమించాడు. ఇప్పటి వరకూ 61 మ్యాచ్‌లకు కెప్టెన్సీ వహించిన రోహిత్ శర్మ 49 మ్యాచ్‌ల్లో జట్టును గెలిపించాడు. బాబర్ అజామ్ 85 మ్యాచ్‌ల్లో 48 విజయాలు అందుకున్నాడు. ఇక టి20 వరల్డ్ కప్ చరిత్రలో అత్యధిక సిక్స్‌లు కొట్టిన తొలి టీమిండియా బ్యాటర్‌గా కూడా రోహిత్ శర్మ నిలిచాడు. టి 20 ప్రపంచ కప్‌లో ఇప్పటి వరకూ ఈ హిట్ మ్యాన్ 50 సిక్స్‌లు బాదాడు. కాగా టీమిండియా కెప్టెన్‌గా రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌లో 5 వేలపరుగుల మార్క్‌ను టచ్‌చేశాడు. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ 12,883 పరుగులతో అగ్రస్థానంలో నిలిచాడు. ధోనీ 11,307 పరుగులు, మహ్మద్ అజారుద్దీన్ 8,095 పరుగులు, గంగూలీ 7,643 పరుగులతో రోహిత కన్నా ముందున్నారు.

## పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ యువ అథ్లెట్ కిరణ్




**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ యువ అథ్లెట్ కిరణ్ పహల్ అర్హత సాధించింది. జాతీయ ఇంటర్ స్టేట్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా పంచకులలో జరిగిన మహిళల 400 మీటర్ల రేసును 50.92 సెకన్లలో ముగించడం ద్వారా విశ్వ క్రీడల బెర్తు దక్కించుకుంది. ఇదే పోటీలో పాల్గొన్న దేవి అనిబ 53.44 సెకన్లలోను, స్నేహ 53.51 సెకన్లలోను వరుసగా తర్వాతి స్థానాల్లో నిలిచారు. 400 మీటర్ల విభాగంలో అర్హత మార్క్‌ను 50.95 సెకన్లగా నిర్ణయించగా, కిరన్ తన వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన కనపరిచింది.

## అత్యంత విలువైన బ్రాండ్‌గా టాటా..

**ముంబై, జూన్ 28:** దేశంలోనే అత్యంత విలువైన బ్రాండ్‌గా టాటా అగ్రస్థానంలో నిలిచింది. బ్రాండ్ ఫైనాన్స్ ఇండియా నుంచి వెలువడిన 2024 నివేదిక ప్రకారం గతేడాదితో పోలిస్తే 9శాతం వృద్ధితో 28.6 బిలియన్ డాలర్ల బ్రాండ్ విలువతో టాటా గ్రూప్ మొదటి స్థానం దక్కించుకుంది. ఐపిఎల్ స్పాన్సర్‌షిప్ ద్వారా టాటా గ్రూప్ చాలా లాభపడింది. ఐపిఎల్‌లో టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించడం ద్వారా టాటా బ్రాండ్ విలువ గతంతో పోలిస్తే పెరిగిందని అంచనా వేస్తున్నారు. వివిధ బ్రాండ్‌ల విలువపై పరిశోధన, సలహా సేవలను అందించే బ్రాండ్ ఫైనాన్స్ కంపెనీ నివేదిక విడుదల చేసింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ని స్పాన్సర్ చేయడం ద్వారా టాటా బ్రాండ్ విలువ 9 శాతం పెరిగిందని అంచనా వేసింది. ఒక భారతీయ బ్రాండ్ విలువ దాదాపు 30 బిలియన్ డాలర్లకు చేరుకోవడం ఇదే తొలిసారి. ఇండియన్ మార్కెట్లో టాటా తర్వాత అత్యంత విలువైన బ్రాండ్ ఇన్ఫోసిస్ నిలిచింది. గత యేడాది ఐటి రంగం మందగించినప్పటికీ, ఇన్ఫోసిస్ బ్రాండ్ విలువ 9శాతం పెరిగి 14.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. బలమైన భారత ఆర్థిక వ్యవస్థ ఇందుకు కారణంగా భావిస్తున్నారు. రెండవ అత్యంత విలువైన బ్రాండ్ ఇన్ఫోసిస్ యొక్క 14.2 బిలియన్ డాలర్ల విలువతో పోలిస్తే, నంబర్ వన్ టాటా బ్రాండ్ విలువ 28.6 బిలియన్ డాలర్ల వద్ద 101.41 శాతం ఎక్కువ. అంటే రెట్టింపు కంటే ఎక్కువ. హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ విలీనం తర్వాత, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఇప్పుడు మూడవ అతిపెద్ద బ్రాండ్‌గా మారింది. దీని బ్రాండ్ విలువ 10.4 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. ఐటి రంగలో బ్రాండ్ విలువ పరంగా టిసిఎస్ బ్రాండ్ 19.2 బిలియన్ డాలర్లతో అగ్రస్థానంలో ఉంది. గత యేడాది హెచ్‌సిఎల్ టెక్ బ్రాండ్ విలువ 16శాతం పెరిగి 7.6 బిలియన్ డాలర్లకు చేరుకుంది. విప్రో విలువ 8 శాతం తగ్గి 5.8 బిలియన్ డాలర్లకు చేరుకోగా, టెక్ మహీంద్రా అండ్ విలువ 10శాతం తగ్గి 3.1 బిలియన్ డాలర్లకు చేరుకుంది. బ్యాంకింగ్ బ్రాండ్లలో ఇండియన్ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంకు, యూనియన్ బ్యాంకులు రెండంకెల వృద్ధిని నమోదు చేశాయి. టెలికం రంగం బ్రాండ్ విలువలో 61శాతం వృద్ధి కనిపించింది. జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి దిగ్గజాలు రాణించడం ఇందుకు దోహదం చేసింది. ఆతర్వాత రంగాలవారీ వృద్ధివిషయంలో బ్యాంకింగ్, గనులు, ఇనుము, ఉక్కు రంగాలు నిలిచాయి.




## టారిఫ్‌లు పెంచిన ఎయిర్‌టెల్..

**ముంబై, జూన్ 28:** టెలికం కంపెనీలు వినియోగదారులకు షాక్ ఇస్తున్నాయి. ఇప్పటికే జియో టారిఫ్‌లను భారీగా పెంచగా, తాజాగా ఎయిర్‌టెల్ కూడా టారిఫ్లను పెంచింది. భారతీ ఎయిర్‌టెల్ శుక్రవారం మొబైల్ టారిఫ్‌లను జులై 3 నుంచి 11శాతం-21శాతం పెంచనుంది. రిలయన్స్ జియో మొబైల్ టారిఫ్‌లలో 12-27శాతం పెంచిన విషయం విదితమే. దీంతో దేశంలోని ప్రధాన టెలికం సంస్థలు టారిఫ్‌లు పెంచడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. అపరిమిత వాయిస్ ప్లాన్‌లలో ఎయిర్‌టెల్ టారిఫ్‌ను రూ.179 నుంచి రూ.199కి, రూ.455 నుంచి రూ.599కి, రూ.1,799 నుంచి రూ.1,999కి పెంచినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. ఎయిర్‌టెల్ తన మొబైల్ టారిఫ్‌లను కూడా సవరిస్తుంది. సవరించిన టారిఫ్‌లు జులై 3, 2024 నుంచి అమల్లోకి వస్తాయి. ఎంట్రీ లెవల్ ప్లాన్‌లపై చాలా తక్కువ ధర పెరుగుదల ఉండేలా మేము నిర్ధారించాము అని భారతీ ఎయిర్‌టెల్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. భారతీ ఎయిర్‌టెల్ భారతదేశంలోని టెల్కోలకు ఆర్థికంగా ఆరోగ్యకరమైన వ్యాపార నమూనాను ప్రారంభించడానికి మొబైల్ సగటు ఆదాయం ప్రతి వినియోగదారు రూ.300 కంటే ఎక్కువగా ఉండాలని పేర్కొంది. ప్రారంభ ట్రేడింగ్‌లో, భారతీఎయిర్‌టెల్ షేర్లు రూ.18.25 పెరిగి రూ.1,490.05వద్ద ట్రేడయ్యాయి. వొడాఫోన్ ఐడియా కూడా టారిఫ్‌లు పెంచే అవకాశం ఉంది. ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, అక్షయ మూంద్రా కూడా మే 17న ఎర్నింగ్స్ కాల్ సందర్భంగా టారిఫ్ పెంపునకు పిలుపునిచ్చారు. వొడాఫోన్ ఐడియా యొక్క టర్న్ అరౌండ్ వ్యూహం టారిఫ్ పెంపుపై ఆధారపడి ఉంటుందన్నారు. నెట్‌వర్క్ విస్తరణలో పెట్టుబడి లేకపోవడం వల్ల కంపెనీ నష్టాలను నివేదిస్తోందని పేర్కొన్న విషయం విదితమే.




## రిలయన్స్ టర్నోవర్ రూ.21 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, జూన్ 28:** ముఖేష్‌అంబానీ నేతృత్వంలోని ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరోసారి అరుదైన ఘనత సాధించింది. మార్కెట్ విలువపరంగా రూ.21 లక్షల కోట్లతో సరికొత్త మైలురాయిని చేరుకుంది. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ కంపెనీగా రిలయన్స్ నిలిచింది. శుక్రవారం మార్కెట్ ప్రారంభంలోనే కంపెనీ షేరు సరికొత్త గరిష్టానికి చేరింది. ఒకానొక సమ యంలో కంపెనీ షేరు విలువ 1.69 శాతం పెరిగి రూ.3,129కి చేరుకోవడంతో మార్కెట్ విలువ పెరిగింది. దీంతో రిలయన్స్ ఈ ఘనత సొంతం చేసుకుంది. ఈ యేడాది ప్రారంభం నుంచి స్టాక్ విలువ ఇప్పటివరకు 20 శాతానికి పైగా పెరిగింది. తన టారిఫ్‌లను పెంచనున్నట్లు టెలికం సంస్థ రిలయన్స్ జియో ప్రకటించింది. ఒక్కో ప్లాన్ మీద కనిష్టంగా 12.5 శాతం నుంచి గరిష్టంగా 25శాతం వరకు పెంచింది. కొత్త రీఛార్జి ప్లాన్లనూ తీసుకొచ్చింది. కొత్త టారిఫ్ అమలు నాటి నుంచి రోజుకు 2జిబి కంటే ఎక్కువ డేటా ఇచ్చే ప్లాన్లలో మాత్రమే అపరిమిత 5జి డేటా సౌకర్యం ఉంటుందని వెల్లడించింది. ఈ కొత్త ధరలు జులై 3 నుంచి అమల్లోకి వస్తాయి. ఈ ప్రకటనతో షేర్లు పుంజుకున్నాయి. అదే సమయంలో బ్రోకరేజ్ సంస్థలు కూడా సానుకూల రేటింగ్‌లు ఇవ్వడం రిలయన్స్‌కు కలిసొచ్చింది.




# వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 210 పాయింట్లు నష్టపోయి 79,032 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 33పాయింట్లు నష్టపోయి 24,010 పాయింట్ల వద్ద స్థిరపడింది. బిఎస్ఇ 30 ఇండెక్స్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, టైటాన్ కంపెనీ, ఎస్‌పిఐఎన్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్‌టిపిసి, సన్‌ఫార్మా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటిసి, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, ఎల్‌అండ్‌టి, అల్ట్రాటెక్ సిమెంట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీలో ఒఎన్‌జిసి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, టాటా మోటార్స్ అత్యధికంగా లాభపడగా, ఇండస్ ఇండ్ బ్యాంకున భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెక్టోరల్‌లో హెల్త్‌కేర్, మెటల్, పిఎస్‌యు బ్యాంకు, ఆయిల్ అండ్ గ్యాస్, రియాల్టీ 0.5-1శాతం పెరగ్గా, బ్యాంకు ఇండెక్స్ ఒకశాతం, కేపిటల్ గూడ్స్ ఇండెక్స్ 0.4శాతం క్షీణించాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.5శాతం చొప్పున పెరిగాయి. సానుకూల దేశీయ మార్కెట్లు, ఎఫ్‌ఐఐ ఇన్‌ఫ్లోల కారణంగా భారత్ రూపాయి స్వల్పంగా 0.02శాతం లాభపడింది. జెపి మోర్గాన్ ఎమర్జింగ్ మార్కెట్స్ బాండ్ ఇండెక్స్‌లో భారతీయ బాండ్లను చేర్చడం వల్ల రూపాయి ముందు రోజు 83.3750కి పెరిగింది. అయితే సానుకూల యుఎస్ డాలర్, ముడి చమురు ధరల పెరుగుదల భారీ లాభాలను పరిమితం చేసింది.



## బ్రెజిల్‌లో 'బజాజ్ ఆటో' కొత్త యూనిట్

**బ్రసిలియా, జూన్ 28:** ప్రముఖ టూ వీలర్ తయారీ సంస్థ 'బజాజ్ ఆటో' బ్రెజిల్‌లో కొత్తప్లాంట్ ప్రారంభించింది. ఈ కొత్త సదుపాయంతో కంపెనీ సంవత్సరానికి 20వేల యూనిట్ల వాహనాలను ఉత్పత్తిచేస్తుంది. ఇప్పటికే వంద దేశాల్లో కంపెనీ తన వాహనాలను విక్రయిస్తోంది. ఈ కొత్త ప్లాంట్‌లో ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. కాబట్టి మరిన్ని దేశాలకు బజాజ్ వాహనాలు ఎగుమతి అయ్యే అవకాశం ఉంది. కంపెనీ ఈ కొత్త ప్లాంట్‌లో తన ఉత్పత్తి సామర్థ్యాన్ని 50వేల యూనిట్లకు విస్తరించనున్నట్లు తెలిసిందే. ఇందులో కేవలం వాహనాలు మాత్రమే కాకఉండా వాహనాలకు కావలసిన విడి భాగాలను కూడా ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. ప్రారంభంలో కంపెనీ బజాజ్ డామినర్ బైకులను మాత్రమే ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. బ్రెజిల్ దేశంలో ఉత్పత్తి చేసిన డామినార్ బైకులు లాటిన్ అమెరికన్ మార్కెట్‌లో విక్రయించనున్నారు. కంపెనీ సొంత ప్లాంట్ ఏర్పాటు చేయడంతో ఉత్పిత్తి పెరుగుతుంది. తద్వారా కస్టమర్లకు త్వరితగతిన వాహనాలను డెలివరీ చేయవచ్చని బజాజ్ ఆటో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాకేష్ శర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ యేడాది మొదటి ఐదు నెలల్లో బ్రెజిల్‌లో మోటార్ సైకిల్ అమ్మకాలు 20శాతం కంటే ఎక్కువ పెరిగాయి. డేటా ప్రకారం 2024లో దక్షిణ అమెరికా మోటార్ సైకిల్ మార్కెట్ భారీగా పుంజుకుంది. భారతదేశంలో కూడా బజాజ్ ఆటో అమ్మకాలు ఆశాజనకంగానే ఉన్నట్లు సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ వెల్లడించింది.



## హెచ్‌సిఎల్ టెక్‌లో బ్లాక్ డీల్..

**ముంబై, జూన్ 28:** హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌కు చెందిన 1.24 కోట్ల ఈక్విటీ షేర్లు జూన్ 28, శుక్రవారం విక్రయించారు. మొత్తం రూ.1,788.3 కోట్ల విలువైన బ్లాక్ డీల్ జరిగింది. విక్రయదారులు లేదా కొనుగోలుదారుల వివరాలు వెంటనే తెలియరాలేదు. బ్లాక్ డీల్‌లో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌లో 0.45శాతం ఈక్విటీ వాటా ఒక్కో షేరుకు రూ.1,440.5గామారినట్లు తెలిసింది. ఇదిక్రితం ముగింపుతో పోలిస్తే దాదాపు ఒకశాతం తగ్గింపుతో ఉంది. యుఎస్‌లో బలహీనమైన క్లయింట్ వ్యయంతో ఐటి సంస్థలు కష్టపడుతున్నందున, హెచ్‌సిఎల్ టెక్ స్టాక్ ఈ సంవత్సరం ఇప్పటి వరకు దాదాపు 2 శాతం క్షీణించింది. ఇదే కాలంలో బెంచ్‌మార్క్ నిఫ్టీ50 పది శాతానికి పైగా లాభపడింది. అయితే గత నెలలో ఈ స్టాక్ నిఫ్టీ50ని అధిగమించింది. ఈ వారం మాక్వేరీ హెచ్‌సిఎల్ టెక్ స్టాక్‌పై తన రేటింగ్‌ను 'అవుట్ పెర్ఫార్మ్'కి అప్‌గ్రేడ్‌చేసింది. అయితే టార్గెట్‌ధరను రూ.1,800కి పెంచింది. ఇది చివరి ముగింపు ధర కంటే దాదాపు 24 శాతం పెరుగుదలను సూచిస్తుంది. హెచ్‌సిఎల్ టెక్, లాభాల మార్జిన్‌లు గత కొన్ని సంవత్సరాలుగా వేగవంతమైన నియామకాలు, వ్యాపార వృద్ధికి మద్దతుగా వర్క్‌ఫోర్స్ విస్తరణ కారణంగా ఒత్తిడిలో ఉన్నాయి. ఇది తాత్కాలికంగా ఖర్చులను పెంచింది. సంస్థ ఇటీవల తక్కువ వేతన స్కేల్స్‌లో ఫ్రెషర్‌లను ఆన్‌బోర్డింగ్ చేయడం ద్వారా నియామక వ్యూహాన్ని మార్చిందని, వర్క్‌ఫోర్స్ ఖర్చులను తక్కువగా ఉంచిందని మాక్వేరీ పేర్కొంది. 2025లో హెచ్‌సిఎల్‌టెక్నాలజీస్ మార్జిన్‌లుఇప్పటికీ మ్యూట్‌గా ఉండవచ్చని భావిస్తున్న ప్పటికీ, కంపెనీ కొత్త వర్క్‌ఫోర్స్, పెరిగిన వినియోగం 2026, 2027లో మార్జిన్ విస్తరణకు సహాయపడుతుందని పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14